స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

సంపుటం: 77; సంచిక: 337 *** విజయవాడ శుక్రవారం 8-3-91 పుటలు: 8, వెల: రు. 1-30పైసలు

కలువపూలు నవ వనితా పక్షపత్రిక
స్త్రీల సమస్యలను ప్రతిబింబించే వ్యాసాలు, కాలక్షేపానికి కథలు, నవలలు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు యింకా అనేక ఆకర్షణలతో వెలువడే 'కలువపూల'ను చదవండి.

ఆంధ్ర చిత్రవీక్షణ పత్రిక
"చదివినవారికి" నీరియత
డాక్టర్లు స్టున్నారు జాగ్రత్త!!
త్వరలో ప్రారంభం!

సోమవారం వరకు పార్లమెంట్ వాయిదా



రాజ్యాంగ సంక్షోభ నివారణకు మంతనాలు

పార్లమెంటులో అంతులేని ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, మార్చి 7 : పార్లమెంటు ఉభయ సభలు నేడు 11 గంటలకు సమావేశమైన వెంటనే సోమవారం వరకు వాయిదాపడ్డాయి.

ప్రధాని చంద్రశేఖర్ తన పదవికి రాజీనామాచేస్తూ రాష్ట్రపతికి వ్రాసిన లేఖ, ఆ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదిస్తూ పంపిన లేఖ కాపీలను రాజ్యసభలో సభ ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టిన తర్వాత సభను సోమవారం వరకు వాయిదావేస్తూ సభాధ్యక్షుడు శ్రీ శంకరదయాళశర్మ ప్రకటించారు.

లోక్‌సభ సభాపతి శ్రీ రబిరే సభను సోమవారం వరకు వాయిదా వేసినట్టు ప్రకటించారు.

నిఘా సమస్యపై గత మూడు రోజులుగా పార్లమెంటును బహిష్కరిస్తున్న కాంగ్రెస్ (ఐ) సభ్యులు నేడు ఉభయ సభలకు హాజరయ్యారు

నవరించిన లోక్‌సభ కార్యకలాపాల జాబితాలో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం కేంద్ర పాలనలోగల నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంకు వోట్ ఆన్ అక్కౌంట్ ఆమోదం వంటి కీలక అంశాలు ఉన్నాయి.

ఆదాయం పన్ను, సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాల ప్రస్తుత రేట్లను 1991-92లో కొనసాగించగోరే ఫైనాన్స్ బిల్లు కూడా అజెండాలో వుంది. అనుబంధ పద్దులు కూడా అజెండాలో వున్నాయి.

రాజ్యసభలో ఈ ఆర్థిక అంశాలకు సంబంధించిన ప్రకటనలను ఆర్థిక మంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా ప్రవేశపెట్టాల్సి వుంది.

లోక్‌సభ నేటి ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు కాంగ్రెస్ (ఐ)తో సహా అధిక సంఖ్యలో సభ్యులు సభకు హాజరయ్యారు. వెంటనే సభ సోమవారానికి వాయిదా పడినట్టు సభాపతి ప్రకటించారు. ఇందుకు కారణాలు ఏవీ ఆయన తెలుపలేదు.

సభాపతి గాలరీ, ప్రముఖుల గాలరీ పూర్తిగా నిండిపోయాయి. అయితే ప్రేక్షకుల గాలరీ మాత్రం ఖాళీగా ఉంది.

రాజ్యసభలో సభాధ్యక్షుడు డాక్టర్ శంకరదయాళశర్మ సభలోకి ప్రవేశించడానికి ముందు ఆర్థిక మంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా నాయకత్వాన వెలువురు అధికార, ప్రతిపక్ష సభ్యులు సభాధ్యక్షుని గదినుంచి బయటకు రావడం కనిపించింది.

మార్చి 31లోగా బడ్జెట్ ఆమోదింపబడకపోతే, ప్రభుత్వానికి తన ఖర్చులకు సంఘటిత నిధి నుంచి డబ్బు తీసుకొనే అధికారం లేక ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించి పోతాయి దీని వల్ల రాజ్యాంగపరమైన సంక్షోభం ఏర్పడుతుంది. చంద్రశేఖర్ మంత్రివర్గం రాజీనామావల్ల ఏర్పడిన రాజ్యాంగసంక్షోభ పరిష్కారానికి సంప్రదింపులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ముఖ్యమైన సభా కార్యక్రమాలను సాఫీగా సాగించేవిషయాన్ని ప్రధాన రాజకీయపక్షాల నాయకులతో లోక్‌సభ సభాపతి శ్రీ రబిరే రెండువిడతలు చర్చలు జరిపారు.

నేటి మధ్యాహ్నం మరొకసారి ఆయన వారిని కలుసుకొననున్నారు.

1991-92 సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్, రాష్ట్రపతి పాలనకింద గల రాష్ట్రాల్లో బడ్జెట్‌లు ఆమోదించడం, పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన పొడిగించే రాజ్యాంగ సవరణ ఆమోదించడం సభ నిర్వహించాల్సిన ముఖ్య కార్యక్రమాలు, లోక్‌సభను రద్దుచేసి మధ్యంతర ఎన్నికలకు ఉత్తర్వుచేసే అవకాశంద్వారా కార్యక్రమాలు వెంటనే జరగవలసివుంది.

అన్ని రాజకీయ పక్షాల నాయకులు నేడు లోక్‌సభ సభాపతి శ్రీ రబిరేను కలుసుకొని, నేటి ఉదయం లోక్‌సభ సమావేశమైనవుడు, సోమవారం వరకు సభను వాయిదా వేయవలసిందిగా ఏకగ్రీవంగా కోరారు

వోట్ ఆన్ అక్కౌంట్, పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు, రాష్ట్రపతి పాలన కింద గల రాష్ట్రాల బడ్జెట్‌ల ఆమోదం, ప్రస్తుత రాజకీయ సంక్షోభం నుండి రాజ్యాంగ సమస్యలను అవర్దర్మ ప్రభుత్వం పరిష్కరించగలదా అన్న విషయమై చర్చించేందుకు వీలుగా సభను సోమవారం వరకు వాయిదా వేయాలని వీరు కోరినట్టు తెలుస్తున్నది.

అరగంట సేపు సభాపతితో జరిపిన సమావేశంలో పాల్గొన్న వారిలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్.పి. మాలవ్య (జనతాదళ్-ఎస్), ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వానీ (బి.జె.పి.), శ్రీ మధుదండావతే (జనతాదళ్), శ్రీ సోమనాథ్ చటర్జీ (మార్క్సిస్ట్), శ్రీ ఇంద్రజిత్ గుప్తా (సి.పి.ఐ.), శ్రీ పి శివశంకర్, పి జె. ఉరిన్ (ఇం. కాం), ఉపసభాపతి శ్రీ శివరాజ్‌పాటిల్ పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 7: రాజీనామాచేసిన ప్రధాని శ్రీ చంద్రశేఖర్ సలహాపై లోక్‌సభ రద్దుచేయాలా? వద్దా? అన్న విషయం రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు నిర్ణయించవచ్చు.

అన్ని ప్రతిపక్షాల నాయకులు శ్రీ వెంకట్రామన్‌ను కలుసుకొని లోక్‌సభ రద్దుచేసి సత్వరంగా ఎన్నికలు జరిపించాలని తాము కోరుతున్నామని చెప్పారు.

తనకు ప్రధానంగా మద్దతుయిస్తున్న కాంగ్రెస్(ఐ) పార్లమెంటును బహిష్కరించడంతో 117 రోజుల శ్రీ చంద్రశేఖర్ మైనారిటీ ప్రభుత్వం నిన్న రాజీనామాచేసింది.

బడ్జెట్ కార్యక్రమం పూర్తికాక ముందే ప్రభుత్వం రాజీనామాచేయడంతో రాజకీయసంక్షోభానికి తావు ఏర్పడింది. ఒక చిన్న సమస్యపై పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలన్న పెద్ద నిర్ణయం కాంగ్రెస్(ఐ) ఎందుకు తీసుకుందో తనకు అర్థంకావడంలేదని శ్రీ చంద్రశేఖర్ అంటూ తమ మంత్రివర్గ పతనానికి కాంగ్రెస్(ఐ)దే బాధ్యత అని ఆరోపించారు.

శ్రీ రాజీవ్‌గాంధీ ఇంటిముందు పోలీస్ నిఘాకు బాధ్యులయినవారిపై గట్టి చర్య తీసుకోవాలని కోరుతూ పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలన్న పెద్ద నిర్ణయం కాంగ్రెస్(ఐ) ఎందుకు తీసుకుందో తనకు అర్థంకావడంలేదని శ్రీ చంద్రశేఖర్ అంటూ తమ మంత్రివర్గ పతనానికి కాంగ్రెస్(ఐ)దే బాధ్యత అని ఆరోపించారు.

శ్రీ రాజీవ్‌గాంధీ ఇంటిముందు పోలీస్ నిఘాకు బాధ్యులయినవారిపై గట్టి చర్య తీసుకోవాలని కోరుతూ పార్లమెంటును బహిష్కరించాలని కాంగ్రెస్(ఐ) నిర్ణయించింది.

తాను లోక్‌సభ రద్దు చేయగలనని, అవర్దర్మ ప్రభుత్వంగా చంద్రశేఖర్ ప్రభుత్వం కొనసాగడానికి అనుమతించగలనని రాష్ట్రపతి వోమీ ఇస్తే ఈ రాజ్యాంగ సంక్షోభ పరిష్కారంలో సహకరించడానికి తాము సిద్ధంగా వున్నామని ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతికి తెలియజేసినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

దొడ్డిదారిన మరొక ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ప్రయత్నాలు జరగరాదని ప్రతిపక్ష నాయకులు కోరారు. శ్రీ ఎన్.పి. మాలవీయ విలేఖరులతో మాట్లాడుతూ మైనారిటీ అయినా మెజారిటీ అయినా అవర్దర్మమైనా ప్రభుత్వం ప్రభుత్వమేనని అందువల్ల లోక్‌సభ రద్దు చేసి తాజాగా ఎన్నికలు జరిపించవలసిందిగా ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చేసిన సిఫారసును రాష్ట్రపతి ఆమోదించవలసి వున్నదని అన్నారు.

1979 లో అప్పటి రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి అప్పటి ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ సలహా ఆమోదించి లోక్‌సభ రద్దు చేసి ఎన్నికలు జరిపించిన విషయం శ్రీ మాలవీయ గుర్తుచేశారు.

రాష్ట్రపతితో ప్రతిపక్షం చర్చలు

రాష్ట్రపతితో రబీరే

న్యూఢిల్లీ, మార్చి 7 : లోక్‌సభ సభాపతి శ్రీ రబిరే నేడు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకొని వోట్ ఆన్ అక్కౌంట్ సమస్యపై తాను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిపిన సమావేశం ఫలితాన్ని గురించి వివరించారు.

పార్లమెంటు సభ్యులలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిపిన సమావేశం తర్వాత వెంటనే శ్రీ రబిరే రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు.

ప్రతిపక్షం జబర్దస్తీ: రాజీవ్

న్యూఢిల్లీ, మార్చి 7 : లోక్‌సభలో ఓట్ ఆన్ అకౌంట్ విషయంపై ప్రతిక్షాలు రాష్ట్రపతికి పారాలు చెబుతున్నాయని కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఆరోపించారు.

'ఈ దేశంలో రాష్ట్రపతికి ఈ విధంగా ప్రతిక్షాలు హుకుంలు యివ్వడం చాల దురదృష్టకరం' అని ఆయన అన్నారు.

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌తో 30 నిముషాలు మాట్లాడిన అనంతరం శ్రీ రాజీవ్ నేడిక్కడ రాష్ట్రపతి భవన్‌వద్ద పాత్రికేయులతో ముచ్చటించారు.

రాష్ట్రపతికి నియమ నిబంధనలను విధిస్తూ ఈ రోజు ఉదయం ప్రతిక్షాలు లోక్‌సభ స్పీకర్ శ్రీ రబిరేతో జరిపిన సమావేశంలో అవలంబించిన వైఖరి దృష్ట్యా తాను రాష్ట్రపతిని కలుసుకున్నానని ఆయన చెప్పారు.

ఓట్ ఆన్ అకౌంట్ తదితర ముఖ్యమైన బిల్లులకు తాము యిచ్చే మద్దతుకు ప్రతిఫలంగా లోక్‌సభను రద్దు చేయడానికి, ఎన్నికలు జరిగేవరకు అవర్దర్మ ప్రధానిగా శ్రీ చంద్రశేఖర్‌ను కొనసాగనివ్వడానికి రాష్ట్రపతి నుండి హామీ కావాలని ప్రతిక్షాలు కోరాయి.

ఓట్ ఆన్ అకౌంట్, తదితర ముఖ్యమైన బిల్లులను లోక్‌సభ ఆమోదించడానికి రాష్ట్రపతి సూచించే ఏ సూత్రాన్నయినా ఆమోదించడానికి తాము సిద్ధంగా వున్నామని శ్రీ రాజీవ్‌గాంధీ పేర్కొన్నారు.

రాష్ట్రపతి మనసులో ఏ సూత్రం మెదలుతోందని ప్రశ్నించగా, 'రాష్ట్రపతినే అడగండి' అని ఆయన జవాబి

(మిగతా 6వ పేజీలో)

కాంగ్రెస్ ప్రభుత్వంచంద్ర విముఖత

న్యూఢిల్లీ, మార్చి 7 : కాంగ్రెస్ (ఐ) ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తాను పూర్తిగా వ్యతిరేకినని ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్ నేడు పేర్కొన్నారు.

అయితే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ (ఐ) ప్రయత్నిస్తున్న విషయం ఏది తనకు తెలియదని అలాంటి ప్రయత్నం ఏదైనా వుంటే తాను పూర్తిగా వ్యతిరేకిస్తానని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

రాజకీయ పరిణామాలను గురించి ప్రశ్నించగా, అటువంటి వాటికి తాను దూరంగా వుంటున్నానని, మామూలు బాధ్యతలు మాత్రం నిర్వర్తిస్తున్నానని అన్నారు. ఏ పార్టీల నాయకులతోను తాను సమాలోచనలు జరపడంలేదని ఆయన అన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావలసిందిగా జనతాదళ్ (ఎస్)ను తాను కోరానని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

పార్లమెంటు ఉభయ సభలు సోమవారం వరకు ఎందుకు వాయిదా వడ్డాయని అడగ్గా అది సభాధ్యక్షులు తీసుకొన్న నిర్ణయమని ఆయన అన్నారు.

ఎన్నికలు వినవలసి గత్యంతరం లేదు

న్యూఢిల్లీ, మార్చి 7 : రాష్ట్రపతికి మరి ఏ ఇతర అవకాశం లేనందున మధ్యంతర ఎన్నికలు తప్పనిసరి అని భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ గురువారం పేర్కొన్నారు.

పార్లమెంట్ భవనం ప్రధాన ముఖ్య ద్వారం వెలువల ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మే నెలలోగాని లేదా జూన్ ఆరంభంలోగాని ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రపతి కాంగ్రెస్ (ఐ) పార్టీని అభ్యర్థించరాదనే అభిప్రాయంతో శ్రీ వాజ్‌పాయ్ వున్నారు. ఇతర పార్టీలను వీల్చి బలాన్ని కూడగట్టుకునే కాంగ్రెస్ యత్నాలు ఫలించబోవన్నారు.

ఏది ఏమైనా గతరాత్రి కాంగ్రెస్ (ఐ) పార్టీ ఎన్నికలపైపే మొగ్గుచూపినప్పటికీ, మిగిలిన పార్టీలన్ని మధ్యంతర ఎన్నికలకు సమాయత్తమయ్యాయని ఆయన స్పష్టం చేశారు. "తమ కిష్టమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ప్రజలకివ్వాలి" అని ఆయన అన్నారు. మధ్యంతర ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందనీ, గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏ ఇతర పార్టీతో తాము సీట్ల సర్దుబాటు చేసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. మొత్తం అన్ని 544 లోక్‌సభ స్థానాలకు తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. ప్రధాని పదవి కోసం మీరు కూడా పోటీపడతారా అని విలేఖరులు ప్రశ్నించగా "నేను రేసులో లేను" అని ఆయన బదులిచ్చారు. తాను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, రాజ్యసభ సభ్యుడనే మిగిలిపోతానని శ్రీ వాజ్‌పాయ్ స్పష్టం చేశారు. "రాజ్యసభ ఎన్నికలకే రద్దుకాకు కదా!" అని ఆయన ఎలోక్తిగా అన్నారు. శ్రీ మురళీమనోహర్ జోషి తమ పార్టీ అధ్యక్షుడనీ, ఆయన నాయకత్వంలోనే మధ్యంతర ఎన్నికలను ఎదుర్కొంటామని శ్రీ వాజ్‌పాయ్ స్పష్టం చేశారు.

13లోగా మంత్రివర్గవిస్తరణ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలను ప్రకటించే అవకాశం వున్న దృష్ట్యా రాష్ట్ర మంత్రి వర్గాన్ని ముఖ్యమంత్రి త్వరలో విస్తరించే అవకాశం వున్నట్లు తెల్సింది. రెండవ దఫా మంత్రివర్గ విస్తరణ శాసనసభ సమావేశాలకు ముందుగానే జరుగవచ్చుననే ఊహాగానాలు బాగా వినవస్తున్నాయి.

ప్రధాని చంద్రశేఖర్ తన పదవికి బుధవారం రాజీనామా చేయటంతో ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అనుసరించే వ్యూహాన్ని చర్చించటానికి జరుగుతున్న సమావేశాలకు హాజరవటానికి నిన్న రాత్రి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి మంత్రి వర్గ విస్తరణ అవశ్యకతను మరోమారు అధిష్ఠాన వర్గానికి గుర్తుచేసి, మంత్రివర్గ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ తీసుకు రావచ్చునని అంటున్నారు. మంత్రివర్గ విస్తరణ త్వరితగతిన జరుగకపోతే లోక్‌సభ మధ్యంతర ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఆశాజనకంగా వుండదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో మంత్రుల హోదాతో పర్యటనకు వెళ్ళనట్లయితే తమకు అధికార యంత్రాంగం పట్టు వుండదని ఈ నాయకులంటున్నారు. తమకు మంత్రి పదవులు ప్రధానం కాదనీ, పార్టీ శ్రేయస్సు, ప్రయోజనాలు ముఖ్యమనీ, లోక్‌సభ ఎన్నికల్లో వర్గాలకు, మురాలకు అతీతంగా పనిచేస్తామని పార్టీలోని సీనియర్ నాయకులు అంటున్నారు.

మంత్రుల హోదాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లే ఆయా ప్రాంతాలలో ప్రజల సమస్యలను పరిష్కరించటంతో పాటు వివిధ వర్గాల్ని కూడగట్టి పార్టీ ప్రయోజనాలను మెరుగుపరచ వచ్చునని వీరంతా అంటున్నారు.

ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి రేపు సాయంత్రంగానీ, ఎల్లుండిగాని నగరానికి తిరిగి రావచ్చునని అంటున్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠాన వర్గం అనుమతిస్తే శనివారం మంత్రివర్గ విస్తరణ వుండవచ్చునంటున్నారు. రెండవదఫా మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులను ఆశిస్తున్న పలువురు సీనియర్ మాజీమంత్రులు, ఎమ్మెల్యేలలో కొద్ది రోజుల్లో తమకు మంత్రి పదవులు రావచ్చుననే ఆశలు చిగురిస్తున్నాయి. సీనియర్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు గ్రూపులు గ్రూపులుగా మంత్రివర్గ విస్తరణలోను లోక్‌సభ ఎన్నికల అంశాలను గురించి చర్చించుకుంటున్నారు.

ప్రస్తుతం కేంద్రంలో నెలకొన్న పరిణామాల దృష్ట్యా మంత్రివర్గ విస్తరణ జరుగవచ్చుననే ఆశతో పలువురు ఎమ్మెల్యేలు నగరానికి చేరుకుంటున్నారు.

కొందరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు, మరి కొందరికి కార్పొరేషన్ తదితర పదవులు అందే అవకాశం ఉన్న దృష్ట్యా " ఎందుకైనా మంచిది నగరంలో వుంటే ఏదో ఒక పదవి లభిస్తుంది. అందుకే తాము అప్రమత్తంగా వున్నాం" అని నల్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అన్నారు.

వారం-వర్జ్యం

శుక్రవారం

శ్రీ ప్రమోదనామ సం. ఫాల్గుణమాసం బ. అష్టమి: తె. 5-20, జ్యేష్ఠ: తె. 5-0, వర్జ్యం: ప. 8-17 మొదలు 10-05 వరకు

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 7 : ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై పార్టీ వైఖరిని ఖరారు చేసిన కాంగ్రెస్ కార్యవర్గం నేడు జరపవలసిన సమావేశం వాయిదా పడింది. ఈ వాయిదాకు కారణం తెలియలేదు.

కాంగ్రెస్ (ఐ) ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటుకు సమ్మతి వ్యక్తం చేయడం కన్నా ఎన్నికల్లో పోటీ చేసి అధికారంలోకి రావడానికే ఇష్టపడుతున్నట్లు కాంగ్రెస్ కార్యవర్గం నిన్న పేర్కొన్నది.

కాంగ్రెస్ (ఐ) రాజకీయ వ్యవహారాల కమిటీ నేడు సమావేశం కానున్నది.

వచ్చేది తాత్కాలిక బడ్జెట్?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభంకానున్న శాసన సభ సమావేశాలలో పూర్తి బడ్జెట్ స్థానే ఓట్-ఆన్-ఎక్కౌంట్‌ను ప్రతిపాదించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలను ప్రకటించినట్లయితే, ఈ ఎన్నికలు మే నెల్లో జరుగనున్న దృష్ట్యా పూర్తి వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించటానికి సమయం లేనందున ఓట్-ఆన్-ఎక్కౌంట్ బడ్జెట్‌తోనే సరిపెట్టబోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు ప్రకటించినట్లయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయవలసి వున్న దృష్ట్యాను, ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు, కాంగ్రెస్ (ఐ)తో సహా వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఆయా పార్టీల ఎన్నికల వ్యవహారాలకు తమకు చెప్పబడిన దృష్ట్యా తాము ఈ సమావేశాల్లో ఓట్- ఆన్-ఎక్కౌంట్‌ను ప్రతిపాదించి సరిపోలేపోతాం. ఈ సమావేశాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు తెలిసింది.

ఈ నెల 13వ ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఓట్-ఆన్-ఎక్కౌంట్‌ను ప్రతిపాదించిన అనంతరం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఈ సమావేశాలను వచ్చే నెల 26 వరకు కొనసాగించాలని తొలుత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కేంద్రంలో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి బడ్జెట్‌ను ప్రతిపాదించటానికి తగిన వ్యవధి లేనందున ఓట్-ఆన్-ఎక్కౌంట్‌తోనే ఈ సమావేశాలు ముగుస్తాయని అంటున్నారు. ఈ తాత్కాలిక బడ్జెట్‌లో ఏ విధమైన పన్నుల విధింపు లేకుండా ప్రస్తుతం కొనసాగుతున్న సబ్సిడీ దియ్యం తదితర సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగిస్తూ తన విధానాలను పునరుద్ఘాటించటం తప్ప ఏ విధమైన కొత్త విధానాలను, రాయితీలను ప్రకటించటానికి వీలులేదు.

మాన్ నిర్బంధం

చండీఘర్, మార్చి 7 : శిరోమణి అకాలిదళ్ అధ్యక్షులు శ్రీ సిమరంజిత్ సింగ్‌మాన్‌ను తన ఇద్దరు అనుచరులతో సహా పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అమృతసర్ జిల్లాలోని ఉస్మాన్ గ్రామసమీపంలో వీరిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఇటీవల బద్రతాదళాలు అమాయక రైతులను కాల్చి చంపాయంటూ ఇందుకు నిరసనగా కెతూరా-బద్రైగ్రామంలో తమ పార్టీ ఏర్పాటు చేసిన వ్యక్తిలో పాల్గొనేందుకు వీరు వెళుతుండగా ఈ నిర్బంధాలు జరిగాయి. శ్రీ మాన్‌తోపాటు, పార్టీ కార్యదర్శి శ్రీ సుఖాసింగ్ పార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ మణీందర్‌సింగ్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తొమ్మిదిమంది హతం

చండీఘర్, మార్చి 7: పంజాబ్‌లో గత ఇరవైనాలుగు గంటల్లో జరిగిన వివిధ సంఘటనల్లో ముగ్గురు ఉగ్రవాదులు, ఒక హెడ్‌కానిస్టేబుల్‌తో సహా తొమ్మిదిమంది మృతిచెందారు. కాగా సి.ఆర్.పి.ఎఫ్. కమాండెంట్ ఇద్దరు కూతుళ్ళను ఉగ్రవాదులు కిడ్నాప్‌చేశారు. ఉగ్రవాదులు పదిహేను లక్షల్లంచం నిప్పు పెట్టారు.

పురుగుమందు త్రాగి మరో శ్రీమతి ఆత్మహత్య

నిడదవోలు, మార్చి 7 (నవవార్త) : కాటకూటేశ్వరం గ్రామానికి చెందిన గుడెల్లి లక్ష్మి (20) పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకొని వరకట్ను మరణాల జాబితాలో చేరింది.

రాజమండ్రి వద్ద గ్రామం పుణ్యక్షేత్రంలో నివశించు శ్రీ రేలంగి మానరయ్య కుమార్తె లక్ష్మి (20)ని కాటకూటేశ్వర గ్రామానికి చెందిన గుడెల్లి సత్తెయ్య కుమారుడు వెంకటేశ్వర్లు(25)కు ఇచ్చి 19-1-91 తేదిన 40 రోజుల క్రితం రాజమండ్రి ఆర్యాపురం గుడిలో వివాహం చేశారు. వివాహ షరతుల ప్రకారం 11 వేలు ఇవ్వవలసి, 7 వేలు ఇచ్చి, 4 వేలు తర్వాత ఇవ్వగలనని వామితో వివాహం పూర్తి చేశారు.

వరుని చెల్లెలికి కూడా అనంతరం వివాహం జరిగింది. వరుని తండ్రి తమ వియ్యాలవారికి కట్నం సొమ్ము బాకీపడి, దానిని తీర్చుటకు కోడలిని హింసించుచున్నట్లు తెలిసినది.

లక్ష్మి ఈ విషయం తండ్రికి తెలియజేయగా తండ్రి కొంత సొమ్ము తీసుకువచ్చి కాటకూటేశ్వరంలోని ఉభయుల మధ్యవర్తికిచ్చి కుమార్తెను చూచి వెళ్లిపోయాడు. కాని సొమ్ము మధ్యవర్తికిచ్చినట్లు తెలవలేదు. ఆ పొరపాటు ప్రాణహానికి దారితీసింది. విద్యుం కుడు వచ్చి డబ్బు ఇవ్వలేదన్న కోపంతో ఆరోజు లక్ష్మిపై హింస ఎక్కువైనదని, దానిని భరించలేని కుమార్తె పురుగుమందు త్రాగిందని పోలీసుల కథనం. శవపంచాయితీ పరీక్షలు జరిగాయి. కొవ్వూరు పోలీసు అధికారి శ్రీ పి. వీరభద్రరావు నేతృత్వంలో సమిశ్రగూడెం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రభాకరరావు దర్యాప్తు చేస్తున్నారు.

నిర్ణీత గంటల్లో విద్యుత్ కోతవిధించాలి

నిడదవోలు, మార్చి 7:(నవవార్త)

: విద్యుత్ కోత ప్రారంభమైనదా అని స్థానిక పారిశ్రామికవేత్త శ్రీ దిక్కిన ఆదినారాయణ (అబ్బు) ప్రశ్నించారు. అధికారికంగా చాలినంత కరెంటు వుందని, గృహోపయోగములకు కోత లేదని ఒక ప్రక్క ప్రభుత్వం, మంత్రి ప్రకటిస్తున్నారని; కాని అనధికారికంగా కోత విధిస్తున్నారని, ఫలితం తరచూ సరఫరా నిలిచిపోతోందని వివరించారు.

కోత విధించవలసిన పరిస్థితి వుంటే నిర్ణీత గంటలలోనని ప్రకటిస్తే ప్రజలు ఆ గంటలలో కరెంటు కొరకు ఎదురు చూడరని, అసంతృప్తి ఉండదని, కనుక ఆ ప్రకారం ప్రకటించాలని కోరారు.

సాయంత్రం 6 నుండి ఉదయం 6 వరకు కోత విధిస్తే విద్యార్థులకు చదువు కాటంక మేర్పడుతుందని, పరీక్ష చదువుల దృష్ట్యా ఆ కాలంలో కోత విధించవద్దని కోరారు.

మరో డ్రగ్స్ కేసు కొట్టివేత

న్యూఢిల్లీ, మార్చి 7: ఢిల్లీ పోలీసులు పట్టుకున్న మాదకద్రవ్యాల మరో కేసును కొట్టివేశారు. సరైన సాక్ష్యాధారాలుచూపలేక పోవడంతో నిందితుడిని విడుదలచేస్తూ, అధికారులను పరస్పర విరుద్ధమైన రీతిలో కేసును మూపారని జడ్జి మందలించారు. 48 గ్రాముల నల్లమందును కలిగి వున్నాడనే ఆరోపణలతో 1988 ఫిబ్రవరి 13న పోలీసులు పాల్‌దర్‌సింగ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈకేసులో క్షుణ్ణంగా దర్యాప్తు జరపలేదని, అవకతవలుగా విచారణ జరిపారని అదనపు సెషన్స్ జడ్జి ఎస్. ఎల్. ఖన్నా నిందితుడిని నిర్దోషిగా విడుదల చేశారు. ఇలా డ్రగ్స్ కేసులలో నిందితులు విడుదలవడం, అధికారులను మందలించడం ఇది మూడవసారి. పోలీసు అధికారులు డ్రగ్స్ చూసిన వారి సాక్ష్యాలను నమోదు చేయలేదని, చిన కేసుమాదిరిగా ఈ వ్యవహారంలో దర్యాప్తు జరిపారని జడ్జి పేర్కొన్నారు.

డ్రగ్స్ పట్టుబడిన కేసులో నేరం రుజువయితే కనీస శిక్ష 10ఏళ్ల కఠిన కారాగారం, లక్షరూపాయల జరిమానా విధిస్తారు.

ఇది ఊహించిందే

బొంబాయి, మార్చి 7: మాజీ ప్రధాని, జనతాదల్ నాయకుడు శ్రీ వి.పి. సింగ్, ప్రధాని రాజీనామాపై మాట్లాడుతూ "ఇది ఊహించినదేనని ఈ పరిస్థితిలో అనివార్యమేనని" పేర్కొన్నారు.

దక్షిణ బొంబాయిలోని మలబార్ హిల్స్ వద్ద ప్రభుత్వ అతిథి గృహంనుండి శ్రీ సింగ్ యు.ఎన్.ఐ. తో టెలిఫోన్లో మాట్లాడారు. ప్రజలను ముందే హెచ్చరించామని ఆయన చెప్పారు.

ఆగ్నేయరైల్వే టెండర్లు

తేది 1-4-91 నుండి 31-3-92 కాలమునకు ఈ రైల్వేలోని ఖరగ్‌పూరు వర్క్‌షాపువద్ద ఆవరణలో మరమ్మత్తులకు వచ్చు అన్ని తయారి మరియు పైపుల వెల్డింగ్ ఎక్విప్‌మెంట్‌ల మరమ్మత్తులకు సీల్డు టెండర్లు (Tender Notice No. P/254/W.E./39)కోరబడుచున్నవి. టెండరు ఫారములు (యితరులకు మార్కుకొనరాదు) వివరములను రు. 10/-లు ఈ రైల్వేలోని చీఫ్ క్యాషియర్, గార్డెన్ రీచ్ లేదా డివిజనల్ క్యాషియర్, ఖరగ్‌పూర్ వారికి గాని చెల్లించి సదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయమునుండి పొందవచ్చును. లేదా చీఫ్ ప్రాజెక్టు మేనేజరు (W/M)/ఆగ్నేయరైల్వే, ఖరగ్‌పూర్ వారికి రు.10/-లు మనిఆర్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును.

ఖరగ్‌పూర్ ఆగ్నేయ రైల్వే వర్క్‌షాపులు వద్ద గడువు తేది అనగా 13-3-91లోపుగా ఎక్విప్‌మెంట్‌లను ఏ పనిదినమువందైననూ తనిఖీ చేసుకొనవచ్చును. టెండరు ఫారములు తేది 14-3-1991 మ. 12-00 గంటల వరకు అమ్మకమునకు లభించును.

టెండర్లు తేది 15-3-1991 మ. 14-30 గంటలలోగా దాఖలు పరచవలెను. పదరు టెండర్లు అదే రోజు సా. 15-00 గంటలకు ప్రజల సమక్షంలో తెరువబడును.

చీఫ్ ప్రాజెక్టు మేనేజరు (WM)
ఖరగ్‌పూర్.

Misc-160/dt.27-2-91.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్
విశాఖపట్నం

ఇంజనీరింగ్ శాఖ

టెండరు నోటీసు

No. EE(.M-II)/T/239/377/dt. 28-2-1991

యం.యస్.క్లబ్ వద్ద జింఖాన్ క్లబ్ గేట్ నుండి జంక్షన్ వరకు రోడ్‌కు రీసర్ఫేసింగ్ పనికి అనుభవంగల కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు మ. 2-00 గంటలవరకు కోరబడుచున్నవి.

1.	అంచనా విలువ	: రు. 2,92,390/-
2.	ధరావత్తు సొమ్ము	: రు. 7,400/-
3.	టెండరు పేపర్లకు అభ్యర్థనలు స్వీకరించు ఆఖరు తేది	: 12-3-1991
4.	టెండరుపేపర్లు జారీచేయు ఆఖరుతేది	: 16-3-1991
5.	టెండరు తెరచు తేదీ, సమయం	20-3-91మ.2-05గం.
6.	అర్హత	: పోర్టు ట్రస్టులో క్లాస్ 'డి' కంట్రాక్టర్లుగా నమోదైనవారు మరియు తత్తుల్యమైన పనుల నిర్వహణ/నిర్మాణములో అనుభవము గలవారు
7.	టెండరు పేపర్ల వెల	: రు. 100/-
8.	పోస్టుద్వారా టెండరు పేపర్లవెల	: రు. 100/-+రు.10/-
9.	చెల్లింపు పద్ధతి : Remittance to FA&CAO/VPT (Allocation: 385)	నగదు లేదా డిమాండు డ్రాఫ్టు (చెక్కులు మరియు పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు)

టెండరు ఫారములు సరఫరాకోసం నగదు రశీదు/డిమాండు డ్రాఫ్టు దాఖలు పరచవలెను.

టెండర్లు తాజా ఇన్‌కాంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు తత్తుల్యమైన పనులలో పూర్వానుభవము సర్టిఫికేట్‌ను పరిశీలన నిమిత్తం దరఖాస్తుతో దాఖలు పరచవలెను.

టెండర్లు ధరావత్తు సొమ్ము నగదు రశీదు/డిమాండు డ్రాఫ్టును ప్రత్యేక కవరులో వుంచి, సీల్డు కవర్లలోని టెండరుపేపర్ల కవరుకు తప్పనిసరిగా జతచేయవలెను.

టెండరు పేపర్లు, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారి నిర్ణయానుసారం జారీచేయబడును.

(సం.) టి. లక్ష్మీపతి,
చీఫ్ ఇంజనీరు.

పాకిస్తాన్ వెళ్లేందుకు వీసా కోసం హైదరాబాద్‌లోని వీసాకార్యాలయంముందు క్యూలో నిల్చున్న వనితలు.

ఇక ఎన్నికలహోరు

కాంగ్రెస్‌దికూడా అదేబాట

న్యూఢిల్లీ, మార్చి 7: : వేగుల వ్యవహారంపై చంద్రశేఖర్ ప్రభుత్వం కూలిపోవడంతో లోక్‌సభకు తాజా ఎన్నికలు అనివార్యమైనట్లు కనిపిస్తోంది. ఎన్నికలు జరిపించాలని అన్నిపక్షాలు చేస్తున్న డిమాండ్ బాటలోనే కాంగ్రెస్ కార్యవర్గం కూడా బుధవారం రాత్రి నిర్ణయం తీసుకుంది. దేశంలో అన్నిపక్షాలు ఎన్నికలనే కోరుతున్నందున రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కూడా ఇదేరీతిలో నిర్ణయం తీసుకోక తప్పదనిపిస్తోంది. కాగా ఓట్ ఆన్ ఎకౌంట్ ఆమోదించడం, ఎన్నికల వరకు అవద్దర్మ ప్రభుత్వం కొనసాగింపు మాత్రమే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మిగిలి ఉంటాయి.

కాంగ్రెస్ (ఐ) కార్యవర్గం బుధవారం రాత్రి ఇక్కడ సమావేశమై లోక్‌సభకు తాజా ఎన్నికలకు సుముఖత వ్యక్తం చేసింది.

కార్యవర్గ సమావేశం దాదాపు గంటసేపు జరిగింది. ప్రజల తీర్పుతోనే అధికారంలోకి తిరిగి రావాలని సమావేశం అభిప్రాయపడిందని ఎ. ఐ. సి. సి. (ఐ) ప్రతినిధి శ్రీ గాడ్గిల్ పత్రికల వారికి తెలియజేశారు. ఇదే వైఖరిని తమ పార్టీ ఎప్పుడూ అనుసరిస్తూ వచ్చిందని ఆయన అన్నారు.

భవిష్యత్తులో పార్టీ అవలంబించవలసిన వ్యూహం గురించి చర్చించేందుకు కార్యవర్గం తిరిగి గురువారం సమావేశ మవుతుందని శ్రీ గాడ్గిల్ తెలియజేశారు.

1989లో లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటినుండి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తమ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి రాష్ట్రపతినుండి అప్పీలాలు వచ్చాయని, అయితే ప్రజల తీర్పు పొందితేనే అధికారంలోకి రావాలని ఆయన ఎప్పుడూ భావిస్తూ వచ్చారని మరో ప్రతినిధి శ్రీ ఎం. జె. అక్బర్ పేర్కొన్నారు.

లోక్‌సభను రద్దుచేయాలని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చేసిన సిఫార్సుపై రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఒక నిర్ణయం తీసుకున్న తరువాత మాత్రమే తమ పార్టీ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించగలదని శ్రీ గాడ్గిల్ అన్నారు. రాష్ట్రపతి సరియైన నిర్ణయం తీసుకోగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. ఎన్నికలు జరిగితే ప్రజలు తమ పార్టీని పెద్ద మెజారిటీతో తిరిగి అధికారంలోకి తీసుకురాగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. ఒక్క కాంగ్రెస్ (ఐ) మాత్రమే సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని శ్రీ ఎం. జె. అక్బర్ అన్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ నివాస గృహంపై నిఘా చర్యలకు ఉత్తర్వులిచ్చిన రాజకీయ నాయకులపై తగిన చర్య తీసుకోవాలని తమ పార్టీ కోరిందని ఆయన అన్నారు. ఇందులో దర్యాప్తు జరిపించడానికి ఏమీలేదని ఆయన పేర్కొన్నారు.

దేవీ అయోమయం

న్యూఢిల్లీ, మార్చి 7: ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ (ఐ) చేసే ఎటువంటి ప్రయత్నాలకు తాను మద్దతు ఇచ్చే ప్రసక్తిలేదని ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ స్పష్టం చేసారు.

కాంగ్రెస్ (ఐ) వత్తిడికి తలవగ్గకుండా ఉండేందుకు ప్రధాని శ్రీ చంద్రశేఖర్ తీసుకున్న సిద్ధాంతపరమైన వైఖరిని తాను పూర్తిగా సమర్థిస్తున్నానని ఆయన యు. ఎన్. ఐ. ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు. నిఘా వ్యవహారంపై హర్యానా ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ (ఐ) చేస్తున్న డిమాండ్ సమంజసంగా లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రీ ఓంప్రకాష్‌చౌతాలాను పార్టీ ప్రధాన కార్యదర్శి పదవినుండి తొలగించాలని కోరిందని శ్రీ దేవీలాల్ పేర్కొన్నారు. వేగుల నిఘా వ్యవహారంలో శ్రీ చౌతాలాకు ఎటువంటి పాత్ర లేదని ఆయన అన్నారు.

మీరు జనతాదల్‌లో తిరిగి చేరే అవకాశం ఉందా అని యు. ఎన్. ఐ. ప్రతినిధి ప్రశ్నించగా అది అంతా పరిస్థితుల ప్రభావంపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు. శ్రీ వి. పి. సింగ్ రాజకీయంగా అంతమయిపోయారని ఆయనకు ఇంకా ఎటువంటి భవిష్యత్ ఉండబోదని శ్రీ దేవీలాల్ వ్యాఖ్యానించారు. తనను గతంలో మోసం చేసిన శ్రీ సింగ్‌ను తాను ఎలా నమ్మగలనని శ్రీ దేవీలాల్ ప్రశ్నించారు.

మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని శ్రీ దేవీలాల్ అన్నారు.

జనతాదళ్ (ఎస్)లో చీలిక?

జనతాదళ్ (ఎస్)లో చీలిక ఏర్పడటం అనివార్యమని, సుమారు 40 మంది పార్లమెంటు సభ్యులు రానున్న కొద్ది రోజుల్లో కాంగ్రెస్ (ఐ)లో చేరే అవకాశం ఉందని శ్రీ దేవీలాల్ సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి.

శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వ పతనానికి దారితీసిన వేగుల నిఘా వ్యవహారంలో సంక్షోభం శ్రీ దేవీలాల్ కుమారుడు శ్రీ చౌతాలాపై కేంద్రీకరింపబడి ఉన్నందున శ్రీ దేవీలాల్‌ను కాంగ్రెస్ (ఐ)లోకి తీసుకునే అవకాశాలు లేవని హర్యానాకు చెందిన ఒక సీనియర్ కాంగ్రెస్ (ఐ) నాయకుడు పేర్కొన్నారు.

సహీదా విడుదలలో పాక్ సహకారం

జమ్మూ, మార్చి 7: నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన పార్లమెంటుసభ్యుడు ప్రొఫెసర్ సైఫుద్దీన్ కుమార్తె సహీదా ఇంతియాజ్‌ను ఉగ్రవాదులనుండి విడుదల చేయించుకునేందుకు జరుపుతున్న కృషిలో తాను సహకరించగలనని పాకిస్తాన్ పేర్కొంది.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ నవాజ్ షరీఫ్ భారత ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌కు ఈ విషయం బుధవారం చెప్పినట్లు కాశ్మీర్ రేడియో తన ఉర్దూ వార్తల్లో తెలియచేసింది.

'దురదృష్టకరం'

గాంధీనగర్, మార్చి 7: ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రాజీనామా దురదృష్టకరమని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ పేర్కొన్నారు. ఢిల్లీలో మారిన రాజకీయ మార్పువల్ల గుజరాత్‌పై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన అన్నారు. పార్టీ కేంద్రనాయకత్వంతో తాను నిరంతరం సంప్రదిస్తూనే ఉన్నామని శ్రీ పటేల్ తెలిపారు. ప్రధాని రాజీనామా తర్వాత కొత్త రాజకీయ విధానం గురించి ఇప్పుడే చెప్పడం కష్టమని అన్నారు. మరొక ప్రశ్నకు జవాబిస్తూ, తన ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు ఉనపంహరించుకుంటే బి.జె.పి. మద్దతు కోరుతారా అని అడగ్గా శ్రీ పటేల్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

పాటిస్తాను

న్యూఢిల్లీ, మార్చి 7: : "నేను పుస్తకాలలోని నిబంధనలు పాటించే రాష్ట్రపతిని" అని రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ తనను కలుసుకున్న ప్రతిపక్ష నాయకుల ప్రతినిధి వర్గంతో చెప్పారు.

చంద్రశేఖర్ ప్రభుత్వం రాజీనామా చేసినందున ఎన్నికలు జరిపించాలని కోరేందుకు రాష్ట్రపతిని ప్రతిపక్షాల ప్రతినిధివర్గం కలుసుకున్నది. రాష్ట్రపతితో సమావేశానంతరం ప్రతిపక్ష నాయకులు శ్రీ యల్. కె. అద్వానీ విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాల కోర్కెపై రాజ్యాంగ నిబంధనల ప్రకారం వ్యవహరించగలనని శ్రీ వెంకట్రామన్ అన్నారని తెలిపారు.

సింగ్, బొమ్మయ్ ఢిల్లీ పయనం

బొంబాయి, మార్చి 7 : ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడంతో దేశరాజధానిలో ఏర్పడిన ఆకస్మిక రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని మాజీ ప్రధాని జనతాదల్ నాయకుడు శ్రీ వి. పి. సింగ్ తన పూనా పర్యటనను రద్దుచేసుకొని న్యూఢిల్లీ హుటాహుటిని బయలుదేరివెళ్లారు.

వాస్తవానికి శ్రీ సింగ్ బుధవారం సాయంత్రం పూనాలో బయలుదేరివెళ్లవలసి ఉంది. జనతాదల్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. బొమ్మయ్ కూడా తన కార్యక్రమాలన్నిటిని రద్దుచేసుకొని శ్రీ వి. పి. సింగ్‌తో పాటు న్యూఢిల్లీ బయలుదేరివెళ్లారు.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామా తమకు ఎంత మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని వారు పేర్కొన్నారు. లోక్‌సభ రద్దుచేసి తాజాగా ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేసారు. చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని అవహేళన పాలు చేసి కూల్చివేయడమే శ్రీ రాజీవ్‌గాంధీ విధానమని శ్రీ బొమ్మయ్ వ్యాఖ్యానించారు.

నమ్మకద్రోహంకాదుగానీ.....

దుబాయ్, మార్చి 7: కాంగ్రెస్(ఐ) పార్టీ తనపై తెచ్చిన ఒత్తిడి తనకెంతో చిరాకు కలిగించిందనీ, అయితే తాను అధికారంలోకి రావడానికి తోడ్పడిన పార్టీ "నమ్మకద్రోహం "చేసినట్లు తానను కోవడంలేదని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

దుబాయ్ ఆంగ్ల పత్రిక 'గల్ఫ్ న్యూస్'కు యిచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆయన పైవిధంగా చెప్పారు.

రాష్ట్రపతికి సిఫార్సు చేసిన మేరకు తాజాగా ఎన్నికలు జరిగితే ఏ పార్టీకైనా మెజారిటీ చెప్పడం ఇప్పుడే సాధ్యంకాదని ఆయన అన్నారు.

పలు రాజకీయ కారణాలపైన ఏ ఒక్క పార్టీకైనా మెజారిటీ లభించేదీ, లేనిదీ ఆధారపడి వుంటుందని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేసే విషయంగానీ, ఎన్నికల పొత్తు గురించికానీ శ్రీ చంద్రశేఖర్ ఏమీ చెప్పలేదని 'గల్ఫ్‌న్యూస్' పేర్కొన్నది.

'సమయం వచ్చినప్పుడు నిర్ణయాలు చేస్తాం' అని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

శ్రీ రాజీవ్‌గాంధీ గురించి మాట్లాడుతూ, కాంగ్రెస్(ఐ) నాయకుడు అనుచిత సమయంలో తప్పుడు నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు.

శ్రీ రాజీవ్ ఇంటిపై హర్యానా పోలీసుల నిఘా విషయాన్ని శ్రీ రాజీవ్‌గాంధీ ఆయన పార్టీ గోరంతలు కొండంతలు చేసి రాద్ధాంతం చేసిందని ప్రధాని విమర్శించారు. హర్యానా ప్రభుత్వంపై ప్రధాని వ్యాఖ్యలేవైనా చేశారేమో గల్ఫ్ న్యూస్ పేర్కొనలేదు.

దేశ ప్రయోజనాల దృష్ట్యా తాజా ఎన్నికలవసరమని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

మీ ప్రభుత్వం సాధించిన విజయాలుఏమిటని ప్రశ్నించగా, పెద్దగా ఏమీ లేవని ప్రధాని చెప్పారు. అయితే తాను అధికారంలోకి వచ్చిన సమయంలో దేశంలో ఉన్న వుద్రిక్తతల తీవ్రత ఇప్పుడు కొంత తగ్గిందన్నారు.

శ్రీ వి.పి. సింగ్‌తో సంబంధాలను తెంచుకొన్నందుకు విచారిస్తున్నారా అని ప్రశ్నించగా, అది స్వయంగా తీసుకున్న నిర్ణయమని ఆయన చెప్పారు. మాజీ ప్రధాని శ్రీ సింగ్ తప్పు దారి పట్టి పొరబాటు నిర్ణయాలు చేస్తున్నారని అనుకున్న తరువాతనే జనతాదల్‌తో తెగతెంపులు చేసుకున్నానన్నారు.

నిఘా వ్యవహారంపై పార్లమెంటు నుండి కాంగ్రెస్(ఐ) వాకౌట్ చేయడంతో రాజీనామా చేయాలన్న నిర్ణయం తీసుకున్నానని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

రాజీవ్ ఇంటివద్ద అరెస్టు జరగలేదు

చండీఘర్, మార్చి 7 : కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్ ఇంటిపై హర్యానా పోలీసుల నిఘావ్యవహారం కొత్త మలుపు తిరిగింది. హర్యానా సి.ఐ.డి. శాఖకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు శ్రీ రాజీవ్ ఇంటి వెలువల అరెస్టు కాలేదనీ, ఎ.ఐ.సి.సి. కార్యాలయం సమీపంలోని ఒకటిస్టాల్ వద్ద అరెస్టు అయ్యారనీ హర్యానా ప్రభుత్వం గురువారంనాడు విధాన సభలో ప్రకటించింది.

ఈ వ్యవహారంపై తీవ్రస్థాయిలో జరిగిన చర్చకు హోంమంత్రి శ్రీ సంపత్‌సింగ్ సమాధానమిస్తూ ఈ విషయం వెల్లడించారు.

ఈ వ్యవహారంలో హర్యానా ప్రభుత్వానికి సంబంధం వున్నట్లు రుజువైతే రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రి శ్రీ హుకుంసింగ్ అన్నారు.

చరణ్-చంద్ర పోలికలు

న్యూఢిల్లీ, మార్చి 7: చరిత్ర పునరావృతమవుతుందంటారు. ఇది ముఖ్యంగా భారత రాజకీయాలకు ఎక్కువగా వర్తిస్తుంది.

ప్రస్తుతం చంద్రశేఖర్ ప్రభుత్వ పతనాన్ని 1979లో చరణ్‌సింగ్ ప్రభుత్వ పతనంతో పోల్చవచ్చు. రెండు ప్రభుత్వాలూ తమకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్(ఐ)తో ఏర్పడిన అభిప్రాయ భేదాల కారణంగానే కూలిపోయాయి.

స్వర్గీయ చరణ్‌సింగ్ కేవలం 24 రోజులపాటు అధికారంలో ఉండి 1979 ఆగస్ట్ 20వ తేదీన తన రాజీనామాను సమర్పించారు. అయితే జనవరి 3, 1980న సార్వత్రిక ఎన్నికలు జరిగే వరకూ ఆయనను అధికారంలో కొనసాగవలసిందిగా అప్పటి రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి కోరారు.

శ్రీ చరణ్‌సింగ్, శ్రీ చంద్రశేఖర్‌లు కాంగ్రెస్ స్థానంలో అధికారంలోకి వచ్చిన ప్రతిపక్ష పార్టీల చీలిక వర్గాలు కావడం విశేషం. స్వర్గీయ చరణ్‌సింగ్ జనతాపార్టీ నుండి చీలిపోయి బయటకు రాగా చంద్రశేఖర్ జనతాదల్‌నుండి బయటకు వచ్చిన వ్యక్తి.

1977లో అప్పటి ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌పార్టీని ఓడించి జనతాపార్టీ అధికారంలోకి రాగా, 1989లో శ్రీ రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్(ఐ)ని ఓడించి శ్రీ వి.పి.సింగ్ నేతృత్వంలోని అధికార పీఠాన్ని అధిష్టించింది.

రెండు సందర్భాలలోను ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన పార్టీ రాజీనామా చేసిన అనంతరం రాష్ట్రపతులు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ (ఐ) పార్టీకి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. రెండు సందర్భాలలోనూ కాంగ్రెస్‌పార్టీ దానికి నిరాకరించగా దాని మద్దతుతో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

లోక్‌సభలో విశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడానికి కొద్ది నిమిషాలు ముందుగా స్వర్గీయ చరణ్‌సింగ్ రాజీనామా సమర్పించగా, రాష్ట్రపతి వ్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఓటింగ్ జరగడానికి కొంతసేపు ముందు శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడం గమనార్హం.



రాజ్యాంగనిపుణులతో రాష్ట్రపతి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 7: చంద్రశేఖర్ ప్రభుత్వం రాజీనామా అనంతరం తీసుకోవలసిన చర్యకు సంబంధించి తన ముందున్న ప్రత్యామ్నాయంపై రాజ్యాంగ, న్యాయశాస్త్ర వ్యవహారాల నిపుణులతో రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ సంభాషణలు, సమాలోచనలు ప్రారంభించారు.

వివిధ ప్రత్యామ్నాయ మార్గాలపై న్యాయశాస్త్ర నిపుణులతో రాష్ట్రపతి చర్చించారని, రాజకీయ సంక్షోభ పరిస్థితినుండి బయట పడేందుకు వారి అభిప్రాయాలని అడిగి తెలుసుకున్నారని రాష్ట్రపతి భవన్ వర్గాలు తెలిపాయి. మాజీ అటార్నీ జనరల్ శ్రీ కె. పరాశరన్, శ్రీ యస్. యన్. నారిమన్, డాక్టర్ వి. గౌరీశంకర్, డాక్టర్ వై. యన్. చిటాలేలు రాష్ట్రపతి అభ్యర్థన మేరకు ఆయనను కలుసుకున్నారు. వీరందరు సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాదులుగా పనిచేస్తున్నారు. వ్రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను రేపు సాయంత్రం లోపల తెలియచేయాలని వారిని శ్రీ వెంకట్రామన్ కోరారు. కాగా రాష్ట్రపతి తన ఆలోచనలనుగాని, మనస్సులోని మాటనుగాని బయట పెట్టలేదు.

కాంగ్రెస్‌డిమాండ్లను ఒప్పుకోనిఫలితం

న్యూఢిల్లీ, మార్చి 7 : నిఘా చర్యకు నైతిక బాధ్యత వహిస్తూ హర్యానా ముఖ్యమంత్రి లేదా హోం మంత్రి తమ పదవుల నుండి వైదొలగాలన్న కాంగ్రెస్ (ఐ) డిమాండ్‌కు శ్రీ చంద్రశేఖర్ అంగీకరించకపోవటమే జనతాదల్ (ఎస్) ప్రభుత్వ పతనానికి ప్రధాన కారణమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి డా. సుబ్రహ్మణ్యస్వామి అన్నారు. ప్రభుత్వాన్ని కాపాడేందుకు డా. స్వామి తుది యత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్లమెంటు బహిష్కరణ కార్యక్రమాన్ని విరమించుకునేందుకు శ్రీ రాజీవ్‌గాంధీ అరు డిమాండ్లు చేశారని, అవన్నీ, నిఘాకు సంబంధించినవేనని డా. స్వామి అన్నారు. అయితే శ్రీ చంద్రశేఖర్, శ్రీ రాజీవ్‌లతో తాను అనేకమార్లు చర్చలు జరిపానన్నారు. దీని ఫలితంగా శ్రీ రాజీవ్ తన డిమాండ్లలో నాలుగింటిని ఉపసంహరించుకున్నారని, ఆయన తెలిపారు. అయితే హర్యానా ముఖ్యమంత్రి లేదా హోం మంత్రి రాజీనామాల విషయంలో శ్రీ రాజీవ్ ఎటువంటి రాజీధోరణి అవలంబించలేదని డా. స్వామి అన్నారు. అంతేకాకుండా ఈ నిఘా వ్యవహారంలో బాధ్యులైన వారిపై దర్యాప్తుకు ఆదేశించాలని శ్రీ రాజీవ్ కోరుతున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ రాజీవ్ చేసిన ఇతర డిమాండ్ల గురించి ప్రశ్నించినప్పుడు డా. స్వామి సమాధానమివ్వకుండా దాటవేశారు. ఈ విషయాలు ఇప్పుడే ప్రకటించాల్సినవి కావు అని ఆయన అన్నారు.

తన పదవి వదిలం చేసుకునేందుకు హర్యానా ప్రభుత్వాన్ని బలిపశువును చేశాడన్న అపకీర్తి తనకు రావటం శ్రీ చంద్రశేఖర్‌కు ఇష్టం లేదని డా. స్వామి అన్నారు. విచారణ జరపకుండా

డాక్టర్ స్వామి

ఎవరినైనా దోషిగా నిలబెట్టే చర్యకు తాను వ్యతిరేకేనని శ్రీ చంద్రశేఖర్ అన్నట్టు డా. స్వామి వివరించారు. నిఘా అనేది ప్రభుత్వానికి మద్దతు నిచ్చే ఒక పెద్ద పార్టీ నాయకునికి ఉద్రేకం కలిగించే చర్య అని శ్రీ రాజీవ్ భావిస్తున్నట్టు డా. స్వామి అన్నారు. శ

నెల్లూరు డిపోనుండి బెంగుళూరు వెళ్ళే డీలక్స్ బస్ సర్వీసును ప్రారంభిస్తున్న సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీ సి.వి. శేషారెడ్డి.

లక్ష్యానికి చేరువలో గృహనిర్మాణం

ఒంగోలు, మార్చి 7 :రాష్ట్రగృహనిర్మాణసంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 1979 వ సంవత్సరం నుండి 1990 వరకు ప్రకాశం జిల్లాలో 51,266 గృహాలు నిర్మాణం లక్ష్యంగా వుండగా 44,721 గృహాల నిర్మాణం పూర్తయిందని మిగిలిన 6,545 గృహాలు వివిధ నిర్మాణదశలో వున్నాయని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రకాశం జిల్లా మేనేజర్ శ్రీ ఖాదు అలీఖాన్ తెలిపారు. 'నవవార్త'కు యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు ప్రస్తావించారు. 1989-90 సంవత్సరానికి కేటాయించబడిన 4,284 గృహములలో, 3,220 గ్రామీణ శాశ్వతగృహాలు, 314 సెమి శాశ్వత గృహాలు, 750 పట్టణ శాశ్వత గృహాలు వున్నాయి. 1644 గృహాల నిర్మాణం యింకా ప్రారంభం కాలేదని ఆయన తెలిపారు.

గృహనిర్మాణ సంస్థ చేపట్టే గృహముల వివరాలు

గ్రామీణ శాశ్వత గృహనిర్మాణ పథకం క్రింద మొత్తం ఒక్కో ఇంటికి రు.8000 అందులో రు.3,750 సబ్సిడీ, రు.4000 రుణము, ఈ పథకం క్రింద లబ్దిదారుడి పెట్టుబడి 250 రూపాయలు. సెమీ పర్మినెంట్ గృహనిర్మాణం పథకం క్రింద, ఒక్కో ఇంటికి రు.4000, అందులో రు.3,900 సబ్సిడీ వుంటుంది. లబ్దిదారుడు పెట్టుబడి 100 రూపాయలు.

పట్టణ శాశ్వత గృహనిర్మాణం క్రింద, ఒక్కో ఇంటికి రు.12 వేలు, అందులో రు. 1000 సబ్సిడీ, రు.10,700 ఋణము కాగా, రు.360 లబ్దిదారుని పెట్టుబడి. ఇందిరా అవాజ్ యోజన క్రింద ఒక్కోయింటికి రు.7200 సబ్సిడీ, రు.7200 వుంటుందని శ్రీ ఖాన్ అన్నారు.

లబ్దిదారుల అర్హత

గృహనిర్మాణ సంస్థ ద్వారా అమలు జరుగుతున్న ఈ బృహత్ ప్రణాళికలో, బలహీనవర్గాలకు చెందిన, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే నన్నకారు, చిన్నకారు తెగలంతా, గ్రామీణ ప్రాంతాల వారికి 350 రూపాయలు, పట్టణ ప్రాంతవాసులకు 750 రూపాయలు మించి ఆదాయం ఉండరాదు. గృహం మంజూరైన వెంటనే, ప్రతి గృహగ్రహీత, 61 రూపాయలు ప్రవేశరుసుముతోపాటు, తమ వాటా పెట్టుబడి కూడా, జతచేసి, చెల్లించవలసి వుంటుందన్నారు.

సదుపాయములు

ఇళ్లనిర్మాణం జరిగిన పిదప, కాలనీలు రోడ్లు, సీటి సరఫరా, విద్యుచ్ఛక్తి మొదలైన సదుపాయాల్ని ఎన్.ఆర్.ఇ.పి. పథకం క్రింద అమలు చేయడం జరుగుతుంది. 1989 వ సంవత్సరంలో ప్రభుత్వం వారు ఎన్.ఆర్.ఇ.పి. పథకం రద్దుపరచి జవహర్ రోజ్‌గార్ యోజన పథకం ప్రారంభించారు. ఈ పథకం క్రింద 1989-90 వ సంవత్సరమునకు ప్రకాశం జిల్లా ప్రాంచికి విడుదల చేసినది. రు.41.821 లక్షలు విడుదలయ్యాయి.

అప్పు ఎలా తీర్చాలి

గృహనిర్మాణ లబ్దిదారునికి వెలవరి వాయిదాలలో, అతి తక్కువ వడ్డీల 10 నుండి 20 సంవత్సరముల వ్యవధిలో తీర్చాలి. పట్టణ గృహాలకు 7 శాతం వడ్డీలు, 20 సంవత్సరాలలోపు 240 వాయిదాలలో తీర్చాలి. గ్రామీణ గృహాలకు 7 శాతం వడ్డీతో 10 సంవత్సరాల లోపు 120 వాయిదాలలో చెల్లించాలి. సకాలంలో చెల్లించిన వారికి 3 శాతం వడ్డీ తగ్గింపు సదుపాయం వుందని తెలిపారు.

ఎన్.ఆర్.యి.పి. స్పిల్ ఓవర్ పనులు పూర్తి చేయుటకు రోజ్‌గార్ యోజన క్రింద 1989-90 సంవత్సరమునకు 13.51 లక్షల రూపాయలు కేటాయించి, 4.503 లక్షల కావలసి వుందని ఇందిరా అవాజ్ యోజన పథకం క్రింద, 1989 ఏప్రిల్ నాటికి 6216 గృహములు మిగిలిపోయినందున, పూర్తి చేయుటకు 124.836 లక్షల రూపాయలు కావలసివుంది. యిప్పటివరకు 66.859 గృహములు పూర్తి చేయుటకు 57.972 లక్షల రూపాయలు కావలసి ఉందన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను, ఈ సంస్థ జిల్లా స్థాయి చైర్మన్, జిల్లా కలెక్టర్ శ్రీ పి. అబ్బన్న నేతృత్వంలో, జిల్లా అధికార ప్రజాప్రతినిధుల సూచనలతో సంస్థ సిబ్బంది గట్టి కృషి సల్పుతుంది.

గ్రంథాలయఉద్యమానికి తీరని ద్రోహం

అంజయ్య ఆరోపణ

ఒంగోలు, మార్చి 7(నవవార్త): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రంథాలయ ఉద్యమానికి తీరని ద్రోహం చేస్తుందని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ యం. అంజయ్య మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆరోపించారు. గ్రంథాలయాలందు విలువైన పుస్తకాలు బైండింగ్ చేయుట, రెఫరెన్స్ పుస్తకాలు కొనుగోలు, ఫర్నిచర్ కొనుగోలు, మరమ్మత్తులు, స్వీపర్ల అతితక్కువ జీతాలు కొరకు నరిపడా నిధులైనా ఈ ప్రభుత్వం విడుదల చేయకపోవటం శోచనీయమని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి గ్రంథాలయాభివృద్ధి కోసం ఒక పరిషత్ స్థాపించటం జరిగిందని, ఆ సంస్థకు చైర్మన్ నామినేట్ చేయకుండా గ్రంథాలయాల గురించి ఒక్క కార్యక్రమమైనా చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం కడు నిర్లిప్తంగా వ్యవహరిస్తుందని శ్రీ అంజయ్య ఆవేదన చెందారు.

గ్రామీణ గ్రంథ పాలకుల జీతం కనీసం రు.375 వెంచాలని, 1989లో రాష్ట్ర స్థాయి మహాసభలు నిర్వహించామని, అందుకోసం ఖర్చు చేసిన 56 వేల రూపాయల డబ్బు చెల్లించ వీలు లేదని ప్రభుత్వం తెలిపింది ఒకవేళ రోజుల లోగా ఆ నిధులు చెల్లించని ఎడల తాము ప్రత్యక్ష నిరసన పోరాట చర్యలు చేపట్టగలమని డా. అంజయ్య హెచ్చరించారు.

సారాబాట్లింగ్‌లో సమన్వయలోపం

వైరా, మార్చి 7 (నవవార్త) : ఇక్కడ సారా బాట్లింగ్ యూనిట్‌లో అధికారులకు, ఆపరేటర్లకు, వర్కర్స్‌కు మధ్య సమన్వయం లోపించిందని పలువురు నాయకులు విమర్శిస్తున్నారు. దీనికి ఉదాహరణగా ఇటీవల జరిగిన అక్రమ సారా బయటకు పంపిన సంఘటనలు రుజువు చేస్తున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా తాము లేకుండా సారా బాట్లింగ్ యూనిట్‌లో ఫిబ్రవరి 10వ తేదీన అధికారులు సారా ప్యాకెట్లు తయారు చేయించారని ఆపరేటర్లు బాట్లింగ్ అధికారులపై ఆరోపణ చేశారు. ఆదివారంనాడు సారా ప్యాకెట్లు తయారు చేయాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ అధికార సెలవు దినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ అయినా ఆపరేటర్లను ఆదివారం కూడా పనిలోకి రావాలని అధికార్లు ఆదేశించారని తెలిసింది.

ఆదివారంనాడు పని చేయకూడదని ఉత్తర్వులున్న దరిమిలా ఆపరేటర్లు అధికారుల ఆదేశాలను ఖాతరు చేయలేదు. దీంతో అధికారులే యంత్రాలను నడిపించి సారా ప్యాకెట్ల ఉత్పత్తి చేస్తున్నా ఈ విషయాన్ని బాట్లింగ్ ఇన్‌చార్జ్ మేనేజర్ అయిన జిల్లా మద్యపాన అధికారి దృష్టికి ఆపరేటర్లు తీసుకెళ్ళారు.

ఆయన వెంటనే హైదరాబాద్‌లో పై అధికారులకు తెలియ జేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఆదివారం నాడు యంత్రాలను నడిపిస్తే అధికార్లు చేసే బాధ్యత షిఫ్టులవారీగా తమపై వుందని ఆపరేటర్లు చెబుతున్నారు. ఏదైనా అవకతవకలు జరిగితే సమాధానం చెప్పాల్సింది తామేనని, అలాంటప్పుడు తాము రాకపోయినా అధికారులు పని చేయించాల్సిన అవసర మేముందని వారు ప్రశ్నించారు. ఇటీవల తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసినపుడు ఆపరేటర్లు తమ పని కూడా వారే చేశారని వర్కర్స్ ఆరోపించారు. తాము సమ్మె చేసినపుడు వారు తమకు మద్దతు నిచ్చివుంటే అధికారులు తాము కూడా పనిలోకి వెళ్ళకుండా వుండేవారమని వారు వివరించారు. ఈ విధంగా బాట్లింగ్ యూనిట్ అధికారులు, ఆపరేటర్ల, వర్కర్స్ మధ్య సమన్వయం లోపించి ఒకరిపై ఒకరు కక్షసాధింపులతో వ్యవహరిస్తున్నారని తెలుస్తున్నది. అదివారం సెలవుగా పరిగణిస్తూ నిర్దుష్టమైన ఆదేశాలున్నా అధికారులు పని చేయించాల్సిన అవసర మేముందని పలు రాజకీయ పక్షాల వారు ప్రశ్నిస్తున్నారని వీరి మధ్య లోపించిన సమన్వయాన్ని అధికారులు వెంటనే కలుగ జేసుకొని, బాట్లింగ్‌లో సారా ఉత్పత్తిని నిరాటంకంగా కొనసాగేలా చూడాలని పలు రాజకీయ వర్గాలు కోరుతున్నాయి.

బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపండి

నెల్లూరు, మార్చి 7 (నవవార్త) : ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్‌కౌంటర్లు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటిదాకా జరిగిన 8 ఎన్‌కౌంటర్లలో పోలీసుల పదిమందిని కాల్చి చంపారు. ఈ ఎన్‌కౌంటర్లన్నీ ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తూర్పుగోదావరి జిల్లాలలో జరిగాయని ఈ పదిమందిలో నలుగురు మాత్రమే నక్సలైట్ కార్యకర్తలని, ఈ నలుగురు కార్యకర్తలను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపే అవకాశమున్నా పంపకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని కాల్చేశారని ఎ.పి.సి.ఎల్.సి. అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఓ. అబ్బయ్య రెడ్డి, శ్రీ వి. సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో ఆరోపించారు. వల్గొండ జిల్లా పిట్టంపల్లిలో జగన్‌ను యాకయ్యను పోలీసులు తరిమివెట్టుకొని అరెస్టుచేసి, నిరాయుధులను చేసి, ఊరిబయటకు తీసుకుపోయి విపరీతంగా కొట్టి కాల్చేశారు. ఇదే జిల్లాలో భువనగిరి వద్ద విజయకుమార్‌ను పోలీసులు తరిమి, కాల్చి గాయపరచి, అరెస్టుచేసే అవకాశం వుండికూడా అరెస్టుచేయకుండా కాల్చేశారని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల శ్రీనివాస్‌ను కస్టడీలోకి తీసుకొని, ఒక కిలోమీటరు నడిపించి, జీపులో ఎక్కించి తీసుకుపోయి కాల్చేశారని, మిగిలిన ఆరుగురు కేవలం సానుభూతిపరులు, సామాన్య ప్రజలని తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా భూపాలపట్నంలో కమ్యులు అనే సానుభూతిపరుడిని ఇండో- టిబెటన్ పోర్సు జవాన్లు గ్రామంలోనే 5గంటల సేపు జనం అంతా చూస్తుండగా కొట్టికొట్టి క్రూరంగా చంపారని ఆ పైన పోలీసులు శవాన్ని అడవిలోకి తీసుకుపోయి దహం యూని ఫారం తొడిగి ఎన్‌కౌంటర్ కథ అల్లారని ఆరోపించారు.

కరీంనగర్ జిల్లా అరెండ గ్రామానికి చెందిన నీలం హేంచందర్ అనే సానుభూతిపరుడిని అరెస్ట్‌చేసి మూడు రోజులుంచుకొని కాల్చేసి బస్ తగలబెడుతుండగా ఎన్‌కౌంటర్ అయిందని ప్రకటించడాన్ని ఖండించారు.

ఇదే పద్ధతిలో మిగిలిన నలుగురిని అనుమానంపై అరెస్ట్ చేసి, కాల్చిచంపి 'ఎన్‌కౌంటర్' అని పోలీసుల ప్రకటించారని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈవిధంగా పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తించడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం పోలీసులకు అపరిమితమైన అధికారాలివ్వడమేనని ఈ విధంగా ప్రజలను దారుణ హత్య చేసినందువలన నక్సలైట్ ఉద్యమం బలహీనపడదని, 'నక్సలైట్ ఉద్యమం అభివృద్ధించడానికి గల పరిస్థితులను అర్థంచేసుకోవాలని, వాటిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎన్‌కౌంటర్లు ప్రజా సమస్యలకు పరిష్కారం కావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలువంటి చట్ట వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని కూడా వారు డిమాండ్ చేశారు.

ఎ.పి.సి.ఎల్.సి ప్రకటన

ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి ప్రమాదం

చీరాల, మార్చి 7 (నవవార్త) : ప్రైవేట్ రంగంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం ప్రమాదకరమైన చర్య అని యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ హబీబుల్లా హెచ్చరించారు.

విలేకరులతోమాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో ఉత్పత్తి చేసినందుకు వ్యవసాయరంగానికి ఇస్తున్న రాయితీల వల్ల 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించవలసివస్తుందని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదా? అని ఆయన ప్రశ్నించారు.

విద్యుత్ బోర్డుకు రావలసిన 260 కోట్ల రూపాయల బకాయీలను వసూలు చేసి షేర్లు విడుదల చేస్తే బోర్డుకు, కార్మికులకు శ్రేయస్కరమని సలహా ఇచ్చారు.

ప్రభుత్వ రంగంలో 76 పైసలకు యూనిట్ విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా, అదే ప్రైవేట్ రంగంలో అయితే రు. 1.74 అవుతుందని, ఈ అదనపు ఖర్చును ఎవరు భరిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు.

కార్మికులకు వేతనాల చెల్లింపులోను, నష్టపరిహారాలు చెల్లించే విషయాలోను అన్యాయం జరుగుతున్నదన్నారు. రెగ్యులర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ రక్షణ కల్పించాలని, ఉద్యోగి మరణం సంభవించినపుడు సాంకేతిక విద్యతో నిమిత్తం లేకుండా కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు.

మార్చి 15లోపు కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు.

పేకాటరాయుళ్లకు బేడీలు

నెల్లూరు, మార్చి 7 (నవవార్త) : స్థానిక మండపాల వీధిలో పేకాట ఆడుతున్న 8 మందిని మూడవ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామకృష్ణ అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచారు. వారి వద్ద పదివందల అరవై రూపాయల్ని స్వాధీనపరచుకొన్నారు. న్యాయమూర్తి పేకాటరాయుళ్లకు ఒక్కొక్కరికి 3 వందలు జరిమానా విధించినట్లు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ రామకృష్ణ తెలిపారు.

స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి

భద్రాచలం, మార్చి 7 [నవవార్త] : భద్రాచలంలో గల ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ విద్యార్థులు చాలాకాలంనుండి స్కాలర్‌షిప్పులు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని యస్.యస్.ఎ. జిల్లా కమిటీ సభ్యులు శ్రీ కోట శ్రీనివాసరావు, భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు డి. రాజా, పట్టణ సహాయ కార్యదర్శి శ్రీ కె. వెన్నకేశవులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమయి మూడు నెలలు దాటినా యస్. సి., బి. సి., యస్. టి. మొదటి సంవత్సరం విద్యార్థులకు మెస్ ఛార్జీలుకాని, పాకెట్ మనీకాని, యితర అలవెన్సులు ఏవీ మంజూరు కాలేదు. రెండవ సంవత్సరము యస్.సి., యస్.టి., బి. సి. విద్యార్థుల స్కాలర్‌షిప్పులు కూడా వెంటనే మంజూరు చేయాలని శ్రీ శ్రీనివాసరావు కోరారు. పరీక్షలు ఏప్రిల్ నెల వరకు వాయిదా పడిన కారణంగా స్కాలర్‌షిప్పులు జనవరి నెలనుండి ఏప్రిల్ వరకు మంజూరు చేయాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు మంజూరులో జాప్యం జరిగితే విద్యార్థులు ఆందోళన చేయవలసి వస్తుందని, దానికి సంబంధిత అధికారులే బాధ్యులని హెచ్చరించారు.

తక్కెళ్లపాడులో భయం....భయం

గుంటూరు, మార్చి 7 (నవవార్త) : పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో ఈ నెల 1వ జరిగిన మర్డరుకు సంబంధించి గ్రామంలో పరిస్థితి రోజు రోజుకు తీవ్రస్థాయికి చేరుకుంది.

మంగళవారం వాడు ఆ గ్రామానికి సంబంధించిన అగ్రకులవారికి, హరిజన కులానికి చెందిన వారు గ్రామంలోని పరిస్థితిని వివరిస్తూ పత్రికా ప్రకటనలు చేయటం, అలాగే దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావు, నాయకులు శ్రీ వై. వివయ్‌కుమార్, శ్రీ ఎ.వై. ప్రభుదాసు తదితర నాయకులు గ్రామంలోకి ప్రవేశించి పరిస్థితిని సమీక్షించటం, వెల్లవారేసరికి "రాడికల్స్" పేరులో అగ్రకులానికి సంబంధించిన వారికి, పోలీసులకు హెచ్చరికల పేరుతో గ్రామమంతా పోస్టర్ల మయం కావటంతో ఏ క్షణం యేం జరుగుతుందోనని గ్రామంలోని ఇరువర్గాలకు చెందిన వారు భయాందోళనలు చెందుతున్నారు.

దళితులకు తక్షణ సహాయం అందజేసి వారి పరిస్థితిని సమీక్షించి న్యాయం చెయ్యవలసినదిగా ఆర్.డి.ఓ., రూరల్ డి.ఎస్.పి.లను కలెక్టర్ ఆదేశించినప్పటికీ ఫలితం శూన్యమని శ్రీ కత్తి పద్మారావు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలో పోలీస్ పికెట్ ఉన్నప్పటికీ "రాడికల్స్" పేరుతో కొంతమంది విద్రోహశక్తులు గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నించుచున్నారని గ్రామ విద్యార్థి సంఘం, యువజన సంఘం నాయకులు శ్రీ మండవ రాంప్రసాద్, శ్రీ ధనేకుల సతీష్‌కుమార్, శ్రీ నందిపాటి ప్రసాద్, శ్రీ నందిపాటి శ్రీనివాస్ తదితరులు ఆరోపించారు

దాడి చేసిన నిందితులు గ్రామంలో యధేచ్ఛగా తిరుగుతున్నప్పటికీ పోలీసులు వారిని అరెస్ట్ చేయకపోవటం వల్ల దళితులు ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తున్నారు.

నేను బేడీలు వేయలేదు

నెల్లూరు, మార్చి 7 (నవవార్త): సత్యమూరమైన ప్రచారాలు చేసుకొంటున్న నూళ్లూరుపేట యాంటీ స్మగ్లింగ్ స్క్వాడ్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలకృష్ణారెడ్డిని బేడీలు వేసి బంధించి తీసుకువచ్చాననడం బహిరంగ విచారణలో తేటతెల్లం కాగలదని సస్పెండ్‌కు గురైన రైల్వే సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.ఐ.గంగాధరం ఎల్. గంగాధరం అన్నారు. తమ స్టేషన్‌లో బేడీలు లేనేలేవని, బేడీలు లేనప్పుడు ఇక బేడీలు వెయ్యడం ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. గూడూరు నూళ్ళూరుపేటల్లోని రైల్వే పోలీసు స్టేషన్లలో వున్న బేడీలు చెడిపోవడంలో వాటిని మరమ్మతులు చేసి ఇవ్వమని, లేదా కొత్త బేడీలు సంపమని గుంతకల్లు పంపిచాలా కాలం అయిందని, బేడీలు వేసి రోడ్లమీద త్రిప్పినట్లు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రచారం చెయ్యడం అర్థరహితమని అన్నారు. ఆర్.ఐ. అరెస్టు వివరాలు తెలుపుతూ ఆర్.ఐ. విధినిర్వహణలో వుండగానే తాను నలుగురు కానిస్టేబుళ్ళతో శ్రీ బాలకృష్ణారెడ్డి వద్దకు వెళ్ళానని, అరెస్టు చేస్తున్నట్లు చెబుతూ మీకు ఎవరైనా బెయిల్ మంజూరుచేస్తే అభ్యంతరం లేదని తెలిపానని ఆయన చెప్పారు. శ్రీ బాలకృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళండి అక్కడ బెయిల్ ఇస్తారు అనడంతో ఆయన్ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొనివచ్చామని వెంటనే మండల రెవిన్యూ అధికారి వచ్చి బెయిల్ ఇచ్చి తీసుకెళ్ళడం జరిగిందని అన్నారు. ఇలా జరిగిన సంఘటనను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వక్రీకరిస్తూ బేడీలు వేసి తీసుకొనివెళ్ళారని చెప్పడం వల్ల తాత్కాలికంగా లాభం పొందినా బహిరంగ విచారణలో అసలు విషయం బయటపడగలదని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గంగాధరం ధీమాను వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన జరిగిన వాస్తవాన్ని రైల్వే స్పెషల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సుకుమార్‌కు, గుంతకల్లు రైల్వే ఎస్.పి. శ్రీ నారాయణమూర్తికి లిఖితపూర్వకంగా శ్రీ గంగాధరం తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన విరమణ

గత సోమవారం నుండి నెల్లూరు జిల్లాలోని రెవిన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు తాము చేస్తున్న ఆందోళనా కార్యక్రమం ఎట్టకేలకు విరమించారు.

నూళ్ళూరుపేట రైల్వే సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ గంగాధరంను ముందు రైల్వే పోలీసు అధికారులు విజయగుంటకు బదిలీ చేశారు. బదిలీ ఉత్తర్వులు అందుకొని శ్రీ గంగాధరం విజయగుంటలో వుద్యోగ బాధ్యతలు స్వీకరించగానే తిరిగి ఆయనకు సస్పెన్షన్ ఉత్తర్వులు అందాయి. శ్రీ గంగాధరంను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ కావడంతో రెవిన్యూ ఉద్యోగుల సంఘం తమ ఆందోళనా కార్యక్రమాన్ని విరమించినట్లు జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. బాలకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గంగాధరం ప్రవర్తనకు ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ చర్య గైకొనడాన్ని పర్షించారు.

డిమాండ్లు

రెవెన్యూ ఉద్యోగుల సంఘం బుధవారం సుదీర్ఘ చర్చలు సాగించి డిమాండ్లు చేపట్టే ప్రభుత్వంతో ఒక ప్రకటనలో తమ డిమాండ్లను తెలిపింది. నూళ్ళూరుపేట యాంటీ స్మగ్లింగ్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై రైల్వే పోలీసులు పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని, అలాగే 1952 కమీషన్ చట్టం ప్రకారం ఒక సదవీ విరమణ చేసిన న్యాయమూర్తి చేత ఈ సంఘటనపై న్యాయ విచారణ సాగించాలని డిమాండ్ చేసింది. అక్రమ రవాణా నిరోధక సిబ్బంది కావలసినంతగా లేరని, సిబ్బందిని పెంచుదల చెయ్యాలని కోరింది.

ఈ సిబ్బంది విధి నిర్వహణకు వాహనాలు ఇవ్వాలని, తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని కూడా తమ ప్రకటనలో పేర్కొంది.

ఎస్.ఐ. దుశ్చర్యకు అధికారులు సస్పెన్షన్ చర్యలు గైకొనడాన్ని హర్షించింది. అదేవిధంగా నూళ్ళూరుపేటలోని రైల్వే అధికారులు స్మగ్లర్లతో లాలూచీ పడి తమ అవినీతి ప్రవర్తనం జోరుగా సాగించుకొనిపోతున్నారని, అక్కడ పని చేసే రైల్వే పోలీసుల్ని వెంటనే ఇతర ప్రాంతాలకు బదిలీ చెయ్యాలని కోరింది.

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలకృష్ణారెడ్డిపై తాను పోగొట్టుకున్న పరువుపై పరువు నష్టం కోర్టులో వేసుకోడానికి అనుమతి ఇవ్వాలని తమ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం తమ డిమాండ్లను ఆ ప్రకటన ద్వారా తెలియజేస్తూనే ప్రభుత్వానికి ఒక హెచ్చరికను కూడా తెలిపింది. తమ డిమాండ్లను ఏది రోజుల్లో ప్రభుత్వం పరిశీలించి తగు నిర్ణయం గైకొని చర్యలు తీసుకోకుంటే తిరిగి తమ ఆందోళన కార్యక్రమం సాగించగలమని ఒక హెచ్చరికను కూడా చేసింది.

ఇళ్లస్థలాల పట్టాలపంపిణీ

చీరాల, మార్చి 7 (నవవార్త) : తెలుగుదేశం ప్రభుత్వం ఆరేళ్ల కాలంలో గతంలో ఇందిరాగాంధి హయాంలో ఇచ్చిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టిందే కాని, కొత్తగా స్థలాలేమీ ఇవ్వలేదని మాజీమంత్రి శ్రీ కె. రోశయ్య విమర్శించారు.

చీరాల ఆర్.అండ్ బి. గెస్ట్‌హౌస్‌లో ఆదివారం మధ్యాహ్నం ఆయన 170 మందికి ఇళ్లస్థలాల పట్టాలను మంజూరు చేశారు.

50 మంది వృద్ధులకు పెన్షన్ మంజూరు పత్రాలను, సుమారు 230 మంది లబ్దిదారులకు రు. 14.34 లక్షల విలువయిన వివిధ జాతీయ గ్రామీణాభివృద్ధి పథకాల యూనిట్లను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ పి. అబ్బన్న అధ్యక్షత వహించిన సభలో శ్రీ రోశయ్య మాట్లాడుతూ విద్యుత్ కొరత తీవ్రంగా ఉన్నదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే సుమారు 4,500 కోట్ల రూపాయలు వ్యయం కాగల 2,800 మె.వా. విద్యుత్ ఉత్పత్తిచేసే పథకాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూనే ఇరిగేషన్, విద్యుత్ రంగాల వంటి శాశ్వత ప్రగతి పథకాలను కూడా సమన్వయం చేసి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ క్రమక్రమంగా అమలు జరుపుతున్నామని అన్నారు.

శ్రీ అబ్బన్న మాట్లాడుతూ జిల్లాలో అమలుపరిచిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.

చీరాల మండలాధ్యక్షుడు శ్రీ దామర్ల శ్రీకృష్ణ మైనారిటీలను కూడా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరపాలన్నారు. వేటపాలెం మండలాధ్యక్షుడు శ్రీ రొండా పట్టాభి మాట్లాడుతూ ఐ.ఆర్.డి.పి. క్రింద ఇచ్చే పథకాలకు రుణాలకు సంబంధించి అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నందున బ్యాంకు అధికారులకు లబ్దిదారులకు మధ్య విభేదాలేర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు.

'నాబార్డ్' యూనిట్ ఖరీదులు నిర్ణయిస్తుందని, ఇటీవల ధరలు విపరీతంగా పెరిగినందున ఇలాంటి తారతమ్యం ఏర్పడుతున్నదని, అయినా ఈ విషయం నాబార్డ్‌కు తెలియజేస్తామని కలెక్టర్ సమాధానమిచ్చారు.

సభకు జాయింట్ కలెక్టర్ శ్రీ ఎ.ఆర్. మురళీకుమార్, చీరాల వైస్‌చైర్మన్ శ్రీ టి. వెంకటరమణయ్య ప్రసంగించారు.

భద్రత బహుముఖ్యం

చీరాల, మార్చి 7 [నవవార్త] : పారిశ్రామిక ప్రగతి లక్ష్యం మానవ కల్యాణమేనని, అంతా భద్రత పాటించి ప్రమాదాలరికట్టాలని గుంటూరు ప్రాంతీయ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ జి. హేమచంద్రబాబు అన్నారు. 20వ జాతీయ భద్రతా దినోత్సవ సందర్భంగా స్థానిక ఐ. ఎల్. టి. డి. ఫ్యాక్టరీ ఆవరణలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

దేశంలో ఈనాడు ఏటా 800 మంది పారిశ్రామిక సంబంధమైన ప్రమాదాలలో మృతి చెందుతున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సెకనుకు ముగ్గురు మృతి చెందుతూ, అర్గురు గాయపడుతున్నారని ఆయన తెలిపారు. కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారంతో ఏవిధంగా లోటు తీర్చలేమని అందరూ భద్రత తమ కర్తవ్యంగా పాటించాలని, యాజమాన్యం అందుకు శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

సభకు ఐ. ఎల్. టి. డి. గుంటూరు డివిజన్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ ఆర్. సి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

సభలో సేఫ్టీ మేనేజర్ శ్రీ వెంకటేశ్వరరావు, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ కె. కె. రావు, పర్సనల్ మేనేజర్ శ్రీ డ

డైలీసీరియల్ 6

(గత సంచిక తరువాయి)

ఏమీ మాట్లాడలేకపోయింది మంజూష. ఆఫీసులో జరిగిన ఏ విషయామూ తల్లికి చెప్పలేదు ఆమె. తెలిస్తే తల్లి మరింత బాధ పడుతుంది. మరింత కుంగిపోతుంది. అంతకన్నా ఆమె చెయ్యగలిగింది కూడా లేదు. అలాంటపుడు ఆమె కెందుకు తెలియాలి.

"కాస్త గట్టిగా అడగలేకపోయావమ్మా ఆ ఆఫీసువాళ్ళను" "అడిగానమ్మా కాని" అనై చెప్పలేక పెద్దగా ఏడ్చేసింది మంజూష తల్లి ఒడిలో ఒరిగిపోతూ. అలాగే ఒడిలోకి తీసుకుని ఎదకు హత్తుకుంది లాలావతి కూతురిని. ఆమె ఎందుకు ఏడుస్తోందో తెలియక పోయినా.

అంతవరకు ఆపుకున్న దుఃఖం ఒక్కసారిగా పొంగి పొర్లింది మంజూషలో. తల్లి ఒడిలో తనవి తీరా ఏడ్చింది సర్వం మరచి.

"ఊరుకోమ్మా. ఇప్పుడేమైందని" ప్రేమగా లాలనగా కూతురి నీవు నిమురుతూ సముదాయించింది లీలావతి.

ఆరునెల్ల క్రితం నవ్వుతూ తుళ్ళుతూ కాలేజీకి పోతూ వుండేది మంజూష. ఏ బాధ్యత ఏ బరువు లేకుండా ఎంతో ఆనందంగా వుండేది కాని తండ్రి పోయాక ఆమెలో ఆ చిరునవ్వు, ఆ అల్లరి పూర్తిగా మాయమయ్యాయి. గంభీరత నిండిపోయింది. అక్కడ్లేని పెద్దరికం నెత్తిన కూర్చుంది.

క్రమంగా మంజూష ఏడుపు తగ్గింది. తనను తాను సంభాళించుకుంది. తాను బేలగా ప్రవర్తిస్తే తల్లి మరింత తల్లడిల్లిపోతుంది.

"ఊరుకో మంజూ డబ్బు యివాళ కాకపోతే రేపు వస్తుంది. దానికోసం ఇంత బాధపడాలా' 'లాలనగా అంది లీలావతి.

"డబ్బుకోసం తప్ప మనిషి కోసం బాధ పడే రోజులు పోయాయమ్మా . యివాళ 'లేనిది రేపెలా వస్తుందమ్మా" కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది

"ఏదోలా వస్తుందిలే పద అన్నం తిందువు గాని"

"ఆకలిగా లేదమ్మా"

"ఎండలో తిరిగి వచ్చావు కదా అలాగే వుంటుంది. కొద్దిగా తినమ్మా" ఆప్యాయంగా చెప్పింది.

తల్లి మాట కాదనలేక భోజనానికి కూర్చుంది మంజూష. ఎదురుగా తండ్రి ఫోటో. ఆలోచనలో పడింది.

మరికొన్ని రోజులు గడిస్తే తమకు భోజనం కూడా వుండదు. వీధిలో నిలబడాల్సి వస్తుంది ఇద్దరూ. ఈ లోపలే ఏమైనా చెయ్యాలి. శర్మకు లొంగిపోదామా అనిపించింది ఓ క్షణం. కాని ఎదురు తిరిగింది మనసు. ఒక్కసారి లొంగిపోతే అది ఏ స్థాయికి వెళ్ళి ఆగుతుందో ఎవ్వరూ చెప్పలేరు.

తనకు ఉద్యోగం దొరికే అవకాశం కూడా లేదు మరి ఏం చెయ్యాలి. ఎలా సంసారాన్ని నెట్టుకు రావాలి. తల్లి ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుంది.

ఎలా? ఎలా?

నిరాసగా మంచం మీద వాలింది మంజూష. దూరంగా ఎక్కడో మైక్‌లోంచి పాట వినిపిస్తోంది లీలగా.

"అగాధమౌ జలనిధిలోన ఆణిముత్యమున్నటులే
శోకాన మరుగున దాగి సుఖమున్నదిలే
ఏదీ తనంత తానై నీ దరికి రాదు
సోధించి సాధించాలి అదియో ధీరగుణం"

ఉలిక్కి పడింది మంజూష. అవును తనంత తానుగా ఏదీ తన దగ్గరికి రాదు. సాధించాలి పట్టుదలగా సాహసం చూపించాలి. అబలనను కుంటూ చేలగా వుండిపోతే అందరూ అణగద్రొక్కుతారు. అందరూ ఆకలిగానే చూస్తారు. శరీరం మీద చెయ్యి చెయ్యాలనే ప్రయత్నిస్తారు.

తనమార్గం తనే వెతుక్కోవాలి. అడవి లాంటి సమాజంలో ఆడపులిగానే బ్రతకాలి.

అన్నిటికన్నా మనిషిని అమితంగా బాధించే గాయం నిరాశ- దాన్ని బ్రద్దలు చెయ్యాలి.

ఆశాకిరణం మెరిసింది మంజూషలో, ఏం చెయ్యాలో లీలగా అర్థం కాసాగింది ఆమెకు.

(2)

ఆబిడ్స్‌లో వున్న అశోక్ ఇల్లు.

ఇల్లు అన్న పద ప్రయోగానికి చాలా చిన్నలోతుంది అది. ఓ రాజ ప్రాసాదానికి ఏ మాత్రం తక్కువగా వుండదు. అందులో ఎన్ని గదులున్నాయో, ఆ గదుల్లో ఎన్ని సౌకర్యాలున్నాయో బయటి వారెవ్వరికీ తెలీదు. కనీసం ఊహించలేరు కూడా. బయటి వారికి కనిపించేది కేవలం కాంపౌండ్‌గోడ, మూసి వేయబడివున్న పెద్దగేటు, దాని ముందు ఎప్పుడూ నిలబడివుండే గూర్ఖా.

పోర్టికోలో ఆగింది కారు. కారుదిగి లోపలికి నడిచాడు అశోక్. అతివిశాలమైన హాల్‌లోకి ప్రవేశించి సోఫాలో కూర్చున్నారు. ఓ చిన్నసైజు కల్యాణ మండపంలా వుంది హాలు, నేలంతా మెత్తని తివాచీ, గోడలనిండా చాలా ఖరీదైన పెయింటింగ్స్, హాలుమధ్య నుంచి మేడ మీదికి మెట్లు. మధ్యభాగంలో చిన్న ఫౌంటెన్, మాటిమాటికి రంగులు మారుతున్నాయి. నీళ్లు అందులో అణువణువునా డబ్బు తాలూకు దర్పం కనిపిస్తుంది అక్కడ. ఎటు చూసినా రూపాయల నోట్లు పరచినట్లు వుంది

"యాదగిరీ" పిలిచాడు అశోక్ మెల్లగా.

"సాబ్" వచ్చి ఎదురుగా నిలబడ్డాడు యాదగిరి, లావుగా కాస్త పొట్టిగా వుంటాడు యాదగిరి. కండలు తిరిగిన దేహం అతనిది. చూడగానే ఎదుటిమనిషి భయపడేలా వుంటాడు. అశోక్ ముఖ్య అనుచరుల్లో అతను ఒకడు.

"సరుకంతా వెళ్లిపోయిందా" మెల్లగా అడిగాడు అశోక్.

"వెళ్లి పోయింది సాబ్"

"తెప్పించమంటావా మళ్లీ"

"ఈ వారంలో తెప్పించండి సాబ్"

"అచ్చా, త్వరగా అయిపోతుందన్నమాట" మెల్లగా నవ్వుతూ అన్నాడు.

"అవును సాబ్"

"ఊ" అంటూ తల ఊపాడు అశోక్ ఆలోచనగా.

అశోక్‌కు వున్న అతి ముఖ్య వ్యాపారం స్మగ్లింగ్. అందులోను బంగారం, విస్కీలు, వీసీఆర్‌లు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు అతను చెయ్యడు.

అతను చేసేది నార్కోటిక్స్ వ్యాపారం. గంజాయి, ఎల్.ఎస్.డి, మార్జువానా, బ్రౌన్‌షుగర్ లాంటివి పెద్ద ఎత్తున స్మగుల్ చేస్తాడు. అందులో బ్రౌన్‌షుగర్ అతనికి మరీ ముఖ్యమైనది. రాష్ట్రం మొత్తం మీద నార్కోటిక్స్‌ని అతి పెద్ద ఎత్తున డీల్ చేసేది అతనొక్కడే. ఆ సరుకు బొంబాయిలో దిగిన కొన్ని గంటల్లో హైదరాబాదు చేరుకుంటుంది- అది అశోక్ చేతుల్లోకి. అతని దగ్గర నుంచి రాష్ట్రం అంతా వ్యాపిస్తుంది.

అతితక్కువ కాలంలో కోటీశ్వరుడు కాగలిగేది ఆ వ్యాపారంలోనే. ఓ చిన్న సూట్‌కేస్‌నిండా పట్టే బ్రౌన్‌షుగర్ లక్షల రూపాయల్లో వుంటుంది అందుకే ఆ వ్యాపారం చాలా ఇష్టం అశోక్‌కు.

ఎంతమంది పోలీసులు ఎన్ని రకాలుగా నిఘా వేసినా అశోక్ వారికి దొరకటం లేదు. చిన్నచిన్న చిల్లర వ్యాపారుల్ని చాలా మందిని పట్టుకున్నారు పోలీసులు. కాని లాభంలేక పోయింది. ఆ వ్యాపారంలో కీలకవ్యక్తి అయిన అశోక్ ఛాయలకు కూడా వాళ్లు వెళ్లలేకపోయారు. దానికి కారణం అశోక్‌కు రాజకీయంగా చాలా పలుకుబడి వుంది. పోలీసుల్లోను చాలామంది ఉన్నతాధికారులు అతనికి స్నేహితులే. అతని ఆతిథ్యాన్ని స్వీకరించినవారే. ఏదో ఒక సందర్భంలో అతనితో కలిసి ఆనందాన్ని పంచుకున్నవారే.

సారాయి, విస్కీ, బ్రాందీ, తదితర మత్తు పదార్థాలకన్నా అత్యంత ప్రమాదకరమైనవి డ్రగ్స్. ఒకసారి దానికి అలవాటుపడితే ఇక దాన్నుంచి తప్పించుకోవటం చాలా కష్టం. ఎందరో యువకులు డ్రగ్స్‌కు అలవాటు పడి తమ శరీరాల్ని జీవితాలని నాశనం చేసుకుంటున్నారు. ఆ సమయానికి వారికి ఆ డ్రగ్ కావాలి. అందుకోసం ఏమైనా చేస్తారు.

దొంగతనం, దోపిడి చివరికి హత్యకూడ చెయ్యగలరు దాని కోసం. ఆ క్షణం అది వారికి లభించకపోతే పిచ్చెత్తి పోతుంది. ఏమీ తోచదు. ఏమేమో చెయ్యాలనిపిస్తుంది. ఉన్మాది అయిపోతారు. ఆ మత్తుకు బానిసలై అదే స్వర్గం అని భ్రమపడుతూ పూర్తిగా నరకంలో కూరుకుపోతారు. వందేళ్ళ జీవితాన్ని వృధాగా పోగొట్టుకుంటారు.

యువత నిర్వీర్యమౌతుందని దేశం నాశనమైపోతుందని ఆలోచించరు అశోక్‌లాంటివారు. వారికి కావలసిందల్లా డబ్బు, దానివల్ల వచ్చే సుఖాలు, పలుకుబడి, రాజకీయంగా మరింత ఎదిగిపోవటం.

అధికారపు మత్తుకు అలవాటు పడిన వారు కూడా అంత తేలిగ్గా వదులుకోలేరు దాన్ని. మనిషి మాంసానికి అలవాటు పడిన పులి, అధికారపు అహంకారాన్ని చవి జూసిన రాజకీయ నాయకులు ఒక్కటే.

కొన్ని దేశాల్లో నార్కోటిక్స్ స్మగుల్ చేస్తూ పట్టుబడిన వారికి వెంటనే ఉరిశిక్ష అమలు పరుస్తారు. కాని మనదేశంలో, పట్టుబడిన పదిని ముషాల్లో ఆ మనిషి చెయిలు మీద బయటికి వస్తాడు. ఆ తరువాత కోర్టులో ఆ కేసు ఏమైందో ఎవ్వరికీ తెలీదు.

అందుకే అశోక్ యదేచ్ఛగా చేసుకుంటున్నాడు తన వ్యాపారం. అయితే ఎక్కడా అశోక్ డైరెక్ట్‌గా ఇన్‌వాల్వ్‌కాడు. రిమోట్ కంట్రోల్‌లా దూరంగా వుండి తన మనుషుల చేత పనులు జరిపిస్తాడు. అందువల్లే కూలీగా ప్రారంభమైన అతని జీవితం కోటీశ్వరుడి స్థాయికి వచ్చింది.

"యాదగిరీ" పిలిచాడు అశోక్.

"సాబ్"

"ఇంకేమిటి విశేషాలు"

"సిటీలోకి కొత్త అసిస్టెంటు పోలీసు కమిషనర్ వచ్చిండు. పేరు జయంత్. చాలా స్ట్రిక్ట్ ఆఫీసరని చెప్పిండ్రు"

"తెలుసు. ఇందాకే యోగీంద్ర చెప్పాడు" తేలిగ్గా అన్నాడు అశోక్.

"మనకేం ఇబ్బంది అవదుగదా సాబ్"

"ఇబ్బందా యాదగిరీ, ప్రతిమనిషికీ ఒక రేటు వుంటుంది. ఒక బలహీనత వుంటుంది. ఒకడు వెయ్యికి వంగుతాడు, ఒకడు లక్షకు లొంగుతాడు. ఒకడు మందు చూపిస్తే పని చేస్తాడు, ఒక్కడు అమ్మాయి పొందుకోసం అన్నీ చెప్పేస్తాడు. ఈ ప్రపంచమే అంతే" వెనక్కి వాలిన వ్యక్తుడా చెప్పాడు అశోక్. మనుషుల మనస్తత్వం అంతా తెలిసిన వాడిలా.

మౌనంగా తల ఊపాడు యాదగిరి.

(ఇంకా వుంది)

అప్పుడు అక్కరలేంది ఇప్పుడు కావల్సివచ్చిందా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : నీటి తీరువా పెంచి దాంతోపాటు ఆరు సంవత్సరాల బకాయిలను రైతులనుండి వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా నోటీసులు పంపుతోందని బి.జె.పి. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ

బండారు

విమర్శించారు. నేడిక్కడ ఏర్పాటుచేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటలో 35 రూపాయల నుండి నీటి తీరువాను 75 రూపాయలు చేసి ప్రభుత్వం రైతులపై భారం మోపిందని పైగా బకాయిల వసూలు దౌర్జన్యంగా జరపడం న్యాయమా అని ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పట్లో తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్.టి.ఆర్. పాయాంలో నీటి తీరువా పెంచినప్పుడు కాంగ్రెస్‌వారు నిరసన ప్రదర్శనలు కూడా నిర్వహించారని, ఇప్పుడు అదంతా మరిచిపోయి నీటి తీరువా పెంచడం అన్యాయమని ఆయన విమర్శించారు.

నీటి తీరువా పెంపుపైన బకాయిల వసూలుపైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షాలతో చర్చించి సులభ వాయిదా పద్ధతి ఏదైనా అనుసరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డ్రయినేజి సెస్ వసూలుకు సంబంధించి అనేక దొంగ రసీదులు తమ దృష్టికి వచ్చాయని, ప్రభుత్వం నీటిపైన కూడా వివారణ జరిపించాలని ఆయన కోరారు.

వ్యవసాయదారుల వద్ద నుండి నాల్గు సంవత్సరాల విద్యుత్ ఛార్జీలను వసూలు చేయడం జరుగుతోందని, ఇవి కూడా సులభ వాయిదా పద్ధతిలో జరిపితే బాగుంటుందని ఆయన సూచించారు.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో హోల్టేజి తక్కువగా వుండడం వల్ల పంటలకు సీరందక పంట దెబ్బతింటుందేమోనని రైతులు ఆందోళన పడుతున్నారని, ఈ వోల్టేజి సమస్యను పరిష్కరించాలని శ్రీ దత్తాత్రేయ ప్రభుత్వాన్ని కోరారు. రోజుకు 13గంటలు విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలుపుకోలేని పరిస్థితిలో వుందని ఆయన అన్నారు.

ఇజ్రేల్ కుత్సరలో స్వంతగూఢచారి ఉపగ్రహాలు

జెరూసలేం, మార్చి 7 : ఇజ్రేల్ క్రమేపీ, స్వయంగా తన గూఢచార్ల ఉపగ్రహాన్ని ప్రయోగించగల శక్తిని సంపాదించవచ్చునని ఇజ్రేల్ రక్షణ మంత్రి శ్రీ మోషే ఆరెన్స్ చెప్పారు.

ఇజ్రేల్ రహస్య సమాచార సేకరణ శక్తి గురించి నిన్న పార్లమెంటులో చర్చ సందర్భంగా ఆయన యీ విషయం తెల్పారు.

ఇరాక్ సైనిక స్థోమత గురించి, తగిన సమాచారాన్ని ఇజ్రేలీ రహస్య సమాచార శాఖ అందించలేకపోయిందనీ, అమెరికాపై ఆధారపడవలసివచ్చిందనీ పార్లమెంటులో విమర్శించారు. అయితే గల్ఫ్ సంక్షోభంతో ఏం నిమిత్తం లేకుండానే ఇజ్రేల్ రెండు ప్రయోగాత్మక ఉప గ్రహాలను లోగడ ప్రయోగించిందనీ అవి ఒక్కొక్కటీ మూడు నెలల కంటే ఎక్కువ కాలం కక్ష్యలో వున్నాయనీ ఆయన చెప్పారు.

"మున్ముందు మనం కూడా రహస్య సమాచార సేకరణ స్తోమతగల ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపిస్తారు ఎవరూ ఆశ్చర్యపడనక్కరలే"దనిఆయన చెప్పారు.

మహిళలఅంతస్థు ఇదేనా?

మన భారత పుణ్యభూమిలో మహిళల పట్ల దారుణ సంఘటనలు, దుర్ఘటనలు అనూహ్యంగా జరగడం సర్వసాధారణమైపోయింది. ఒకనాడు 'సతీ' దురాచారం పట్ల దేశమంతటా వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ఉద్యమాలు నిర్వహించబడ్డాయి. దేశం నలుమూలల నిరసన జ్వాలలు పెల్లుబుకాయి. మరీ దారుణంగా కొన్నేళ్ల నుండి శ్రీమతుల సజీవదహనాలు పెచ్చుపెరిగి భారతీయ మహిళల ముందు ప్రశ్నార్థకమై నిలుచున్నాయి. మాతృస్వామ్య వ్యవస్థ అనీ, స్త్రీసీ అత్యధికంగా గౌరవించే దేశమనీ-మనం ఎంతగా పుట్టకొద్దీ గ్రంథాలు వ్రాసినా, ఆడంబర వాక్యాలు పలికినా వాస్తవఘటనల ముందు అవన్నీ నిర్వీర్యమైపోతున్నాయి.

శుక్రవారం నాడు బొంబాయి హైకోర్టు వారు దిలీప్‌కుమార్ బాగిరథ గాంధీ,. ఆయనగారి తండ్రి తారాచంద్ ఈ మహానుభావులిద్దరినీ విడుదల చేసారు. ఈ విడుదల నేపథ్యం తెలుసుకోవలసి వుంది.

1985, ఏప్రిల్ నెల 22వ తేదిన దిలీప్‌కుమార్ భార్య గీత మంటలలో కాలి దుర్మరణం చెందగా ఆ కేసులో నాగపూర్, ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జడ్జిగారు ఈ తండ్రీ కొడుకులు ఇద్దరికీ జీవితఖైదు విధించి, రు.500 జరిమానా చెల్లించవలసినదిగా ఆదేశించారు.

న్యాయమూర్తులు ఎం.ఎల్. దుదత్, ఎమ్.ఎస్.వైద్య గారలు దిలీప్ కుమార్, అతని తండ్రికి పై కోర్టుల్లో అప్పీలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఇది విషయం. ఇక మరి కొంత గతింలోకి వెళ్లి పరిశీలిద్దాం.

1984, జనవరిలో గీత, దిలీప్‌కుమార్‌ల వివాహం చేసుకున్నారు. వార్ధా జిల్లాలోని అర్వీలో తండ్రి తారాచంద్ నివాసముంటున్నారు. దుర్ఘటన జరగడానికి ఒకరోజు ముందు గీత హెచ్చరింపబడింది. నాగపూర్‌ని లక్ష్మీనగర్‌లో భర్తతో కలసి వుంటున్న గీతకు అనుమానం కూడా కలిగింది. వీరిద్దరితో కలసి బావ సురేష్‌కుమార్, వదిన సునీతలు కూడా వుంటున్నారు.

ఏప్రిల్ 22 వ తేదీ ఉదయం తారాచంద్‌గారు వీరి ఇంటిలోని బాత్ రూంలో పొగలు రావడం, బాత్‌రూం తాళం వేయబడి వుండటం గమనించినట్టు విచారణలో తేలింది. తలుపు తెరిచి ఆయన మాడగా నేలమీద కాలిపోయిన గీత పడివుండటం చూసాడు. ఇంట్లో వున్న వారి నందరికీ ఈ విషయాన్ని తెలియపరిచాడు. అగ్నిమాపకదళం వారు శీఘ్రంగా వచ్చి అప్పటికే మృతిచెందిన గీతను మంటల నుండి ఈవలకు తీసుకువచ్చారు. ఆమె ఎడమవైపు చేయి, ఎడమకాలు పూర్తిగా కాలిపోయి ఎముకలు మాత్రమే కన్పిస్తున్న దారుణ స్థితిని గమనించారు.

ఇది కేసు వివరాలు మన పుణ్యభూమిలో మహిళలకు ఏ స్థాయిలో గౌరవమన్నవలు అందుతున్నదీ మనం పునర్విమర్శ చేసుకోవలసిన అవసరం వున్నదో, లేదో తెల్పవలసి వున్నది.

తిరుపతిలో మ్యూజియం

అహమ్మదాబాద్, మార్చి 7 : పురాతన తిరుపతి పట్టణాన్ని అందంగా తీర్చి దిద్దేందుకు, ఒక ప్రత్యేక మ్యూజియం ఏర్పాటుకు టి.టి.డి. కమిటి ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు రు. 13 లక్షలు వ్యయం కాగలదు. టి.టి.డి. కమిటి చైర్మన్ శ్రీ నుబ్బరామిరెడ్డి ఇక్కడ విలేఖర్లతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు. ఇందులో రు. 9.5 కోట్లు డ్రైనేజి వ్యవస్థ, రోడ్ల మరమ్మత్తులకు, మరో రు. 3.5 కోట్లు మ్యూజియం నిర్మాణానికి వెచ్చిస్తారని ఆయన తెలిపారు. మ్యూజియం 1993 నాటికి పూర్తి కాగలదు. తిరుమలలో మరో 15 వేలమంది యాత్రికులకువసతి కలిపించేందుకు ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం 25 వేల మంది యాత్రికులకు వసతి కలిపించే అవకాశముందన్నారు.

అహమ్మదాబాద్, బొంబాయిలలో కల్యాణ మండపాలు నిర్మించేందుకు టి.టి.డి. ప్రణాళిక సిద్ధం చేసిందని, దీనికోసం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుగుతున్నాయని శ్రీ రెడ్డి తెలిపారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌ను కలుసుకుంటానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా, తిరుమలలోని గుజరాత్ ప్రభుత్వ అతిథి గృహాన్ని నిర్మించేందుకు స్థలాన్ని రాయితీపై యిచ్చేందుకు తమ ప్రతిపాదనను శ్రీ చిమన్‌భాయ్‌కి తెలియజేస్తామని అన్నారు.

ఢిల్లీలో బాలాజీ ఆలయాన్ని నిర్మించేందుకు టి.టి.డి. సంకల్పించిందని, ఇందుకై తగిన స్థలం కోసం ఢిల్లీ అభివృద్ధి సంస్థను కలుసుకున్నట్టు ఆయన తెలిపారు. టి. టి.డి. ఆదాయం ఏడాదికి రు. 100 కోట్లు వుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ప్రతి రోజూ ఆలయాన్ని ఇరవై వేల మంది సందర్శిస్తుంటారు.

పంచాయతీరాజ్ ఛాంబర్ ఏర్పాటుచేయాలి

తాడేపల్లిగూడెం, మార్చి 7 (నవ వార్త) : మన రాష్ట్రంలో గ్రామ సీమల సర్వతోముఖాభివృద్ధిని రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఏలూరు, కొవ్వూరు, నరసాపురం రెవిన్యూ డివిజన్ల సర్పంచ్‌ల మండలి ప్రభుత్వాన్ని కోరింది.

ఈ నెల 5న జిల్లా రైసు మిల్లర్స్ సంఘం భవనం (తాడేపల్లిగూడెం) లో జరిగిన కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఏలూరు డివిజన్ సర్పంచ్‌ల మండలి అధ్యక్షులు శ్రీ చీర్ల బ్రహ్మారావు అధ్యక్షత వహించారు.

పంచాయితీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఈ సమావేశంలో మాట్లాడిన పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేసారు. పంచాయితీల అభివృద్ధికి పాటుపడవల్సిన పంచాయితీ రాజ్ ఛాంబర్‌ను పటిష్టపర్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలని కొవ్వూరు డివిజన్ సర్పంచ్‌ల మండలి అధ్యక్షులు శ్రీ పి. కె. రంగారావు అన్నారు.

రోజ్‌గార్ పథకం అమలులో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఒక ప్రతినిధి వర్గం ప్రభుత్వం వద్దకు రాయబారంగా వెళ్లాలని సమావేశం నిర్ణయించింది. డి.ఆర్.డి. ఎ. పథకం అమలులో గ్రామ సర్పంచ్‌లకు ప్రాధాన్యత లేకుండా, వాటితో సంబంధం లేని మండలాధ్యక్షులకు ప్రాధాన్యతనిస్తూ గ్రామ సర్పంచ్‌లను చిన్నచూపు చూస్తున్నారని నరసాపురం డివిజన్ సర్పంచ్‌ల మండలి కార్యదర్శి శ్రీ అయితం బాబురావు ఆరోపించారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సర్పంచ్ లంతా పార్టీ విభేదాలు విస్మరించి పని చేయాలని పెంటపాడు మండల ప్రజా పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షులు శ్రీ కోరా నరసింహమూర్తి ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్‌లను కోరారు.

ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టే పనులకు టెండర్లు ఖరారు కాకుండా కాంట్రాక్టరు టేస్‌లో ఒక లక్ష ఎకరాలలో రెండవ పంట నిలిపివేయడం వల్ల ఈ నమావేశం ప్రభుత్వానికి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నదని నరసాపురం డివిజన్ సర్పంచ్‌ల మండలి అధ్యక్షుడు శ్రీ ఇందుకూరి సత్యనారాయణరాజు అన్నారు.

ఈ సమావేశంలో సర్పంచ్‌లు శ్రీ నాయుడు రామచంద్రరావు, శ్రీ ఎస్.వి.వి. జగన్నాధరావు, శ్రీ పట్టి కూడి బెనర్జు శ్రీ కృష్ణకిషోర్, శ్రీ పుప్పాల సీతారామయ్య, శ్రీ కె.వి. శేషయ్య తదితరులు ప్రసంగించారు.

"సీనియర్‌ల హింసతో మతి చెదిరింది"

వాషింగ్టన్, మార్చి 7 : భారతీయ సంతతికి చెందిన చందర్ బాబీ మట్టా (22) ముగ్గురు వ్యభిచారిణులను హత్యచేయటానికి దారితీసింది. అతనిని మిలటరీ కాలేజీలో సీనియర్ విద్యార్థులు పెట్టిన హింస తదితర ప్రతికూల సంఘటనలేనని అతనిని ఈ హత్యలకు ప్రేరేపించింది. పై కారణాలవలన అతని వశములో లేకుండా పోయినా నిరోధించడానికి అతనికి అలవికాని అతనిలో కలిగిన ఒక ప్రేరణ అని మట్టా తరపు న్యాయవాది విలియమ్ డి. మాఫిడ్ ఆర్లింగ్‌టన్ గౌంటీ కోర్టులో వాదించారు.

అయితే అతను ఈ హత్యలు చేసేటప్పుడు అతని ఆలోచనలన్నీ అతని పూర్తి వశములోనే వున్నాయని హత్యలు చేశాక హతులు వంటిపై నగలను కూడా అపహరించాడని హత్యలకు ముందు హత్యలు చేసేప్పుడు చేసిన తరువాత అతను మామూలు కార్యకలాపాలు సాగించాడనీ ప్రభుత్వం తరపు న్యాయవాది ఎలెన్ ఎప్ ఫాహి వాదించింది.

లెర్నాంట్‌లోని నార్త్‌ఈస్ట్ యూనివర్శిటీలో ముద్దాయి 1988 శిశిరం నుంచి 1989 వసంతకాలం వరకు చదువుకొన్నాడు. అక్కడ అనుభవాల వలన అతని మనస్తత్వం విచ్ఛిన్నం అయిపోయింది. "నైట్ రైడర్స్" అని తమను తాము చెప్పుకొనే సీనియర్‌లు మునుగులు కర్పుకొని ఒకసారి రాత్రిపూట వచ్చి సిక్కు విద్యార్థి అయిన మట్టాను (సిక్కు అయిన అతను గెడ్డం పెంచకుండా సేవ్ చేసుకున్నాడు) పక్కమీద కదలకుండా నొక్కిపెట్టి "నువ్వు పొట్టి వెధ్రిబాగులాడివి, వాజమ్మువి, నిన్ను కనిపెడుతూనే ఉన్నాము. జాగ్రత్త" అని బెదిరించారు. దానితో ఆ రాత్రి నుంచి మట్టాకు బెదురు పుట్టి మనస్సు చెదిరిపోయిందని అతని తరపు న్యాయవాది మా ఫిట్ వాదం కావాలి అంటే నిపుణులనుంచి బ్రహ్మాండమైన రుజువుతో అతనికి లోపల నుంచి నిరోధించలేని ప్రేరణ కలిగిందని నిరూపించగలమని కూడా న్యాయవాది పేర్కొన్నారు.

మూడుహత్యల కేసులో ముద్దాయిన్యాయవాదివాదం

జమ్‌షెడ్‌పూర్‌లో పోలీసు కాల్పులు

జమ్‌షెడ్‌పూర్, మార్చి 7: కొల్హూరివద్ద పోలీసు కాల్పుల్లో యిద్దరు వ్యక్తులు మృతిచెందగా, ఇరవైమందికి పైగా గాయపడ్డారని అధికారవర్గాలు తెలిపాయి. ఆప్రాంతంలో నిరవధిక కర్ఫ్యూ విధించారు.

కొల్హూరి ప్రాంతలో గత అర్ధరాత్రి రెండు గ్రూపులమధ్య ఘర్షణలు చెలరేగటంతో పోలీసులు కాల్పులు జరుపవలసివచ్చిందని ఆ వర్గాలు వివరించాయి.

శాంతిభద్రతల పరిస్థితి మరింత క్షీణించకుండా వుండేందుకు కర్ఫ్యూ విధించినట్లు ఎస్.పి. శ్రీ రవీంద్ర కుమార్ తెలియజేశారు. ముందుజాగ్రత్త చర్యగా జమ్‌షెడ్‌పూర్‌లో 144 సెక్షన్ విధించారు. ఘర్షణలు జరిగిన ప్రాంతాలలో ఉద్రిక్తత నెలకొని వుండటంతో అదనపుదళాలను తరలించినట్లు ఎస్.పి. శ్రీ కుమార్ చెప్పారు.

ఇద్దరి మృతి కర్ఫ్యూ విధింపు

ఒక గ్యారేజి సమీపంలోని భూమి ఆక్రమణ విషయంలో ఈ ఘర్షణలు చెలరేగేయి.

గ్యారేజి యజమాని తన వర్క్‌షాపుకు సమీపంలో ఖాళీగావున్న భూమిని ఆక్రమించేందుకు యత్నించాడు. ఈ యత్నాన్ని స్థానికప్రజలు అడ్డుకున్నారు. దీంతో ఘర్షణ మొదలైంది. బాంబులు, ఇతర పేలుడుపదార్థాలు యధేచ్ఛగా వినియోగించారు. రంగప్రవేశంచేసిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అనేకరౌండ్లు కాల్పులు జరపాల్సివచ్చింది

ఈ సందర్భంగా కొన్ని వాహనాలకు నిప్పుపెట్టారు. కొన్ని దుకాణాలు, మార్కెట్ ధ్వంసమయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగావున్నప్పటికీ, అదుపులో వున్నట్లు పోలీసువర్గాలు తెలిపాయి.

మామిడిపువ్వుపై తేనే మంచు పురుగు

అముదాలవలస, మార్చి 7 (నవ వార్త) : ఈ ఏడాది శ్రీకాకుళం జిల్లాలో పలు ప్రాంతాలలో మామిడి పువ్వుపై తేనెమంచు పురుగు పట్టిందని స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఈ పురుగు మామిడి పువ్వుపై పడి మామిడిపువ్వు దశలోనే రసాన్ని పీల్చి, పువ్వుని రాల్చి వేస్తుందని వారన్నారు. మామిడి పిందెలపై కూడా ఈ తెనే మంచు పురుగువట్టి పంటను సర్వనాశనం చేస్తుందని చెప్పారు. ఈ పురుగు నుండి పంటను రక్షించుకోడానికి మామిడి రైతులకు తగిన సూచనలు అందజేస్తున్నామని వ్యవసాయ అధికార్లు తెలిపారు.

విదేశీ జర్నలిస్టులను బహిష్కరించినబాగ్దాద్

బాగ్దాద్, మార్చి 7 : రేపటిలోగా విదేశీ పాత్రికేయులందరూ దేశం విడిచివెళ్లాలని ఇరాక్ నేడు ఆదేశించింది. పత్రికా విధానాన్ని సమీక్షించుకోడానికి ప్రభుత్వానికి కొంత సమయం పడుతుందని ఇరాక్ ప్రకటించినట్లు కేబుల్ న్యూస్ నెట్‌వర్క్ తెలియజేసింది.

గత కొద్ది రోజులుగా వార్తా సేకరణకు అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయని కేబుల్ న్యూస్ నెట్

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

అస్థిరత్వంనుంచి అస్థిరత్వానికి?

పదిహేను మాసాల స్వల్ప వ్యవధిలో కేంద్రంలో రెండు ప్రభుత్వాలు పతనమయాయి. తొమ్మిదవ లోక్‌సభలోని బలాబల నిష్పత్తి సుస్థిర ప్రభుత్వ అవతరణకు బొత్తిగా అనువైనదికాదని సందేహాతీతంగా రూఢి అయిపోయింది. కూడికలు, తీసివేతలతో మరో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, దాని మనుగడ కూడా మూన్నాళ్ల ముచ్చటే కాగలదని మంటా వధంగా చెప్పవచ్చు. తాజాగా ఎన్నికలు జరిపించడం తప్ప మార్గాం తరంలేదనే అభిప్రాయం ఎల్లెడలా వ్యక్తమౌతున్నది. ఇష్టం ఉన్నా, లేకపోయినా కాంగ్రెస్ (ఐ) కూడా ఇదే పాటపాడుతున్నది. ఎన్ని కలు జరిగితే, ఎదురులేని మెజారిటీ వస్తుందన్న ధీమా దానికింకా కల గలేదు. జనతాదళ్ పార్టీలు రెండింటి నుంచి 'ఆయారామ్' లు కలి సివస్తే పాలకవర్గాలు చేజారాని ప్రస్తుత పార్లమెంట్‌తోనే కథ నడి పించాలనే ఉబలాటం దానికి లేకపోలేదు. అయితే రాష్ట్రపతి ఆర్

వెంకట్రామన్ అందుకు అవకాశం కల్పిస్తారా లేదా, ఒకవేళ ఆయన అందుకు కూడా 'నై' అంటే నెల్లుబికే నిరసన వెల్లువను తట్టుకోగ లరా అనేది సందేహమే. అందుచేత వ్యవహారం ఎన్ని మలుపులు తిరిగినా, చివరికి లోక్‌సభను రద్దు చేసి, ఎన్నికలు జరిపించాలనే నిర్ణ యానికే రాష్ట్రపతి రాగలరనిపిస్తున్నది. అయితే ఎన్నికలు ముగిసే వరకు ఆవర్ధర్మ ప్రధానిగా కూడా చంద్రశేఖర్ కొనసాగరాదనే దురిత కాంక్ష కాంగ్రెస్‌లో చోటు చేసుకోవడం నవాజు. ఏకైక పెద్ద పార్టీగా ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాన్ని తనకు కల్పిస్తే తానే లోక్‌సభ రద్దుకు, ఎన్నికల నిర్వహణకు సిఫారసు చేయాలని అది కోరుకుంటూ ఉండవచ్చు. అన్నిటికీ ఆ వెంకట్రాముడే ఉన్నాడనే

ఆశ కాంగ్రెస్‌లో చోటుచేసుకొని ఉంటే ఆశ్చర్యపోనక్కరలేదు. మైనా రిటీ ప్రభుత్వానికి కీలకమైన సిఫారసులు చేసే అధికారంలేదనే వాద నను ఇందుకది ముందుకు తేవచ్చు. అందుచేతనే ప్రతిపక్షాలు లోక్‌సభ రద్దుకు పట్టుబడుతున్నాయి. పిమ్మట లోక్‌సభను రద్దుచేసి ఎన్ని కలు జరిపిస్తామని మాటఇస్తేనే కీలకమైన బిల్లులను గట్టెక్కించడంలో సహకరిస్తామని అవి రాష్ట్రపతికి షరతు విధించాయి. ఇది రాష్ట్ర పతి నిష్పాక్షికత మీద ఎరుచుకున్న కారుమేఘమే ప్రతిపక్షాలు అంత దూరం పోకుండా ఉండవలసింది. రాష్ట్రపతి ఏమి చేస్తారో చూసి ఉండవలసింది. రాష్ట్రపతి మెడలు వంచే ప్రయత్నం చేస్తున్నాయనే అపవాదుకు ఆస్కారం ఇవ్వకుండా ఉండవలసింది. ఒకవేళ రాష్ట్ర పతి లోక్‌సభను రద్దు చేయకుండా ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు అవకాశాన్ని రాజీవ్‌గాంధీకి కల్పించడానికే సాహసిస్తే ఆయన, ఆయన ముద్దు బిడ్డ కాంగ్రెస్ కూడా ప్రబలమైన నిరసనకు గురి అవుతారు. రాష్ట్రపతి తన నిష్పాక్షికతను నిరూపించుకోవలసిన అగత్యంలో ఈస రికే వచ్చి ఉన్నారు. అందుచేత ఆయనకు షరతులు విధించడమనే తొందరపాటుకు ప్రతిపక్షాలు పాల్పడకుండా ఉండవలసింది.

ఏదిఏమైనప్పటికీ దేశాన్ని అస్థిరత్వం ఆవహించింది. అనేకానేక

సమస్యల ఊబిలో కూరుకుపోయి ఉన్న తరుణంలో దృఢనిర్ణయాలు తీసుకొనే నాథుడులేని అనిశ్చితస్థితి దాపురించడం జాతి దౌర్భాగ్యమే. నాయకులు ఈ దుస్థితికి దేశప్రజలనే నిందిస్తారు. ఎన్నికలలో ఎవరికీ స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టకపోవడం వల్లనే కేంద్రంలో ఇంతటి అస్థిరత్వం నెలకొన్నదని వాపోతారు. అందుచేత సుస్థిర ప్రభు త్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించాలని ఆయా పార్టీల వారు ప్రజలకు విన్నపాలు చేస్తారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రేపు ఇదే నినాదాన్ని గొంతెత్తి వినిపించనున్నది. కుప్పకూలిపోయిన పూర్వపు జనతా ప్రభుత్వం, ఇటీవలి జనతాదళ్ ప్రభుత్వాలు రెండూ కాంగ్రె సేతర ప్రభుత్వాలే కాబట్టి సుస్థిర పాలనను అందించే సత్తా కాంగ్రె స్‌కే తప్ప అన్యులకు లేదని అది వాదిస్తుంది. ఈ వాదనలో కొంత

నిజం లేకపోలేదు. కాని సుస్థిరత్వంతోబాటు ప్రజాస్వామిక విలువలు, నీతినియమపాలన, రాజ్యాంగ ధర్మనిర్వహణ కూడా జాతి భద్రమైన మనుగడకు అత్యంత ఆవశ్యకమే. ఇన్నేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అడుగంటిపోబట్టే, అన్ని రంగాలలోనూ దళారులు, శీఘ్రతర లాభార్జ నావరులు, హింసా నమ్రాట్టులు విజృంభించి జాతి జీవనాన్ని కలుషితం చేయబట్టే, ప్రజలకు కాంగ్రెస్ పట్ల ఏహ్యభావం కలిగింది. దానిని

చావు దెబ్బ తీయగల ప్రత్యామ్నాయశక్తి అవతరించకపోబట్టే ఎన్నిక లలో ప్రజల తీర్పు అస్పష్టంగా వెలువడుతున్నది. అందుచేత అస్థిరత్వం బూచిని చూపి ప్రజలను తనవైపు తిప్పుకోవాలనే ఏకైక సూత్రంతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకోవాలనే కాంగ్రెస్ ఎత్తుగడ అంత సుల భంగా ఫలిస్తుందని అనుకోలేము. రేపటి ఎన్నికలలో కూడా ప్రజలు మొన్నటి మాదిరిగానే తీర్పు చెప్పి మళ్లీ అస్థిరత్వానికే పట్టంగట్టేనా ఆశ్చర్యపోనక్కరలేదు.

గత ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్పు చెప్పారు. తీర్పులోని అంతర్యాన్ని గ్రహించి ఐదేళ్ళపాటూ దేశానికి తగు రీతి నరిపాలనను అందించే బాధ్యతను కాంగ్రెసేతర పక్షాలమీద ఉంచారు. తమ మధ్య సైద్ధాంతిక ఏకీభావం లేక పోవడంవల్ల కొంత, పదవీ వ్యామోహం వెర్రితలలు వేసినందువల్ల మరి కొంత కాంగ్రెసేతర పక్షాలు ఈ విధి నిర్వహణలో విఫలమయ్యాయి. ప్రజల ముందు నేరస్థులుగా

నిలబడ్డాయి. అందుచేత రేపటి ఎన్నికలలోనైనా ప్రజల విశ్వాసాన్ని నరిపూర్ణంగా చూరగొనగలిగే రీతిలో ఏకాభిప్రాయశక్తుల పునరేకీకరణ జరగవలసిన తరుణమిది. వ్యక్తి ఆరాధన బానిసతత్వంతో కృంగిపోతున్న మన ప్రస్తుత జాతీయ రాజకీయ వ్యవస్థ ఇందుకు అనువుగా రూపించడం లేదు. ఈ దశలో ఇంకొక ఎన్నిక కూడా సుస్థిరత్వాన్ని ప్రసాదిస్తుందనే ఆశలు కలగడం లేదు. పదవులకోసం, అధికార అందలాలకోసం పీటికి మాటికి చీలిపోయి, కలిసిపోయి ప్రభుత్వాలను పతనమొందించి ప్రజా భీష్టాన్ని కాలరాస్తున్న రాజకీయ నాయకులకు పారం నేర్పే చైతన్యం ప్రజలలో కలగాలి. లేదా, ఐదేళ్లపాటూ సుస్థిరపాలనను పొందగలిగే విధంగా అధ్యక్ష తరహా పాలకవ్యవస్థనైనా నెలకొల్పుకోవాలి.

పాఠశాలల అధ్యాపకులపై చిన్నచూపు

మన రాష్ట్ర విద్యారంగంలో సెకండరీ పాఠ శాలల అధ్యాపకులు ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగ ణింపబడుతున్న విషయం నానాటికి మరింత స్పష్ట మవుతున్నది. ముఖ్యమంత్రులకు రాష్ట్ర పాలనా వ్యవహారాలలో పొదుపు పాటించాలన్న ఆలోచన మనసులో మెదిలినదే తడువుగా, సెకండరీ విద్యా బోర్డు ఆ ఆలోచనను మునుముందుగానే పసిగట్టే వారిని ఆచరణలో పెట్టబానికి అతృత పడుతున్నది.

గడచిన రెండు సంత్సరముల నుండి పదవ తరగతి పరీక్షల నిర్వహణ విధానంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేసినది. దీని ఫలితంగా సాధ్య మయినంత మేరకు టి.ఏ., డి.ఎ.లు యిచ్చే ప్రసక్తే రాకుండా పరీక్షా కేంద్రాలను 8 కి.మీ. లోపునే ఉన్న పాఠశాలల అధ్యాపకులకు పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ ఎంపిక చేస్తున్నది.

అంతేకాక పరీక్షా కేంద్రాలకు వెళ్లి రావటానికి కన్వీయన్స్ అలవెన్స్ కూడా యివ్వడం లేదు. దీనివలన ఇన్విజిలేషన్ అలవెన్స్‌లో అధికభాగం రాను పోను ఖర్చులకే సరిపోతున్నది. రెండు సంవత్సర ముల ముందు వరకు అదనంగా చేతి డబ్బు కూడా ఒక్కొక్కసారి పెట్టుకొనవలసి వచ్చేది. ఇన్విజిలేషన్ అలవెన్స్ అంత భారీగా ఉండేదన్న మాట. చివరకు మిగులుతున్నది శ్రమ మాత్రమే.

ఇంటర్మీడియెట్ లేదా డిగ్రీ పరీక్షల సంద ర్భంగా తాము సంస్థలోనే డ్యూటీకి హాజరగు లెక్చ రర్లకు రోజుకు రు. 10లు అలవెన్సు లభిస్తుండగా, పొరుగూళ్లలోని కేంద్రాలకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు హాజరగు పాఠశాలల అధ్యాపకులకు రెండు దశాబ్దాల పాటు, అనగా 1969 నుండి 89 వరకు, లభించినది కేవలం 3 రు.లు మాత్రమే. అధ్యాపకుల పోరుపడలేక దానిని ఆ తర్వాత సంవత్సరం నుంచి 6 రు.లకు పెంచడం జరిగినది.

చివరకు ఈ పరీక్షల సందర్భంగా పొరుగూరికి బందోబస్తు డ్యూటీకి హాజరగుతున్న పోలీసు సిబ్బం దికి అదే కాలానికి రోజుకు 30 నుంచి 40 రు. లు భత్యం లభిస్తున్న విషయం గమనార్హం.

ఇక స్పాట్ వాల్యుయేషన్ విషయానికొస్తే, ప్రతి చీఫ్ ఎగ్జామినర్ క్రిందా 8 నుంచి 10మంది అసి స్టెంట్ ఎగ్జామినర్‌లు, ఒక స్పెషల్ అసిస్టెంట్ ఉంటారు. డిగ్రీ మరియు ఇంటర్మీడియెట్ పరీక్షల విషయంలో పరీక్షా పత్రాలను దిద్దుటకు అర్హతగల లెక్చరర్లనే స్పెషల్ అసిస్టెంట్‌లుగా నియమించటం జరుగుతుంది.

కాని పదవ తరగతి పరీక్షల వాల్యుయేషన్ విషయంలో ఇందుకు పూర్తిగా భిన్నమైన విధా నాన్ని అమలు జరుపుతున్నారు. ఇక్కడ ఆ పరీక్ష తాలూకు పత్రాలను దిద్దుటకు అర్హులు కాని సెకం డరీ గ్రేడ్ అధ్యాపకులను, లేక డ్రాయింగ్, క్రాఫ్ట్, వ్యాయామ, మరియు సంగీతం విభాగాలకు చెందిన వారిని మాత్రమే స్పెషల్ అసిస్టెంట్‌లుగా నియమి స్తున్నారు.

హైస్కూలు తరగతులకు చెందినట్టి అధ్యా పకులు ఎంతో నష్టపోతున్నారు. అంతేకాక విద్యార్థు లకు కూడా ఈ విధానం నష్టదాయకమే, అసిస్టెంట్ ఎగ్జామినర్ దిద్దిన పత్రాలను స్క్రూటినీ చేసే సంద ర్భంలో, హైస్కూలు తరగతులకు బోధించు అధ్యాప కులే స్పెషల్ అసిస్టెంట్‌లుగా ఉన్నప్పుడు వాల్యు యేషన్‌లో ఏమైన పొరపాట్లు దొర్లినప్పుడు దానిని వెంటనే పసిగట్టి, సవరింప చేయగలడు కాని ఇతర విభాగాలకు చెందిన అధ్యాపకులకు అట్టి సామర్థ్యం ఉండదు. అందుచేత ఏమైన పొరపాట్లు దొర్లితే, వానిని సవరింప చేయలేక పోవటంలో అట్టి అధ్యా పకులు బాధ్యులు కారు. ఈ దుష్ట విధానాన్ని అధ్యాపక సంఘాలు కూడా యింతవరకు ప్రశ్నిం చినట్లు కనపడదు. ఎందువల్లనంటే ఇది కేవలం గ్రేడ్-1, గ్రేడ్-2 అధ్యాపకులకు సంబంధించినట్టి సమస్య మాత్రమే. కాని వారి కంటూ ప్రత్యేక సంఘము లేదు. జూనియర్ లెక్చరర్లకు ఒక సంఘ మంటూ ఉండగా, వారిలో డాక్టరేట్ డిగ్రీలు పొందియున్నవారు మరొక సంఘాన్ని పెట్టుకున్నారు.

కాని కేవలం బియిడి టీచర్లకు గాని, తిరిగి అందులో కూడా అదనంగా ఎం.ఏ. డిగ్రీలున్న వారికి గాని, లేక ఎం.ఇడి. డిగ్రీలున్న వారికి గాని ప్రత్యేక సంఘాలు లేకపోవటంతో, ఈ సమస్య యింతవరకు ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడలేదు.

ఇక డిగ్రీ మరియు ఇంటర్మీడియెట్ పరీక్షల సందర్భంగా ఎవరైనా ఒక లెక్చరర్ ఒక సంవత్సరం సంబంధిత కోర్సును బోధించనప్పటికీ బోధించుటకు తగిన అర్హత ఉన్నంత మాత్రాననే వారిని వాల్యు యేషన్‌కు అసిస్టెంట్ లేక చీఫ్ ఎగ్జామినేర్‌గా ఎంపిక చేస్తున్నారు. కాని పదవ తరగతి విషయంలో అట్లా గాదు. ఒక ఎగ్జామినర్ ఆ సంవత్సరపు పరీక్షా పత్రాలు దిద్దుటకు ఎంపిక కావాలంటే అతడు ఆ సంవత్సరం పాటు, అంతక్రితం సంవత్సరం కూడా ఆ తరగతికి ఆ సబ్జక్టులో బోధించవలసి యున్నది. ఆ విధంగా ప్రధానోపాధ్యాయుడు ధృవీకరించవలసి యున్నది. ఇది ఎంతటి హాస్యాస్పదమైన విధానమో ఆలోచించండి.

ఇంటర్మీడియేట్ మొదటి ఎం.ఏ తరగతుల వరకు తమ విద్యార్థులకే లెక్చరర్‌లు పరీక్షలు సంద ర్భంగా ఇన్విజిలేటర్‌లుగా ఉంటారు. ఈ మధ్య దీని విషయంలో కూడా కొంత శాఖాచంక్రమణం ఋజరుగుతున్నప్పటికీ, కనీసం గ్రామ స్థాయిలోనైనా ఒక సంస్థ ఉన్న పక్షంలో, తమ విద్యార్థులకు వారే ఇన్విజిలేటర్‌లుగా వ్యవహరిస్తున్నారు.

కాని పదవతరగతి లేక అంతకు ముందు వరకు గల ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షల విషయంలో అట్టి విధానం లేదు. ఈ పరీక్షలకు అటు అధ్యాపకులను గాని, లేక ఇటు విద్యార్థులకు గాని మార్పుటం జరుగుతున్నది. అనగా తాము విద్యార్థులకు తామే ఇన్ విజిలేటర్లుగా పనిచేసే అవకాశం ఇంతవరకు పాఠశాలల అధ్యపకులకు లభించలేదు. బహుశా ఇక ముందు కూడా అట్టి అవకాశం రాకపోవచ్చు. ఇది వారి విజాయితీని, చిత్తశుద్ధిని శంకించటమే కదా! ఇక జీతభత్యాల విషయంలో కూడా ఎయి డెట్ పాఠశాలల అధ్యాపకులకు తీవ్రమైన అన్యాయమే జరుగుతున్నది. సాధారణంగా ఎయిడెట్ కళాశాలలు మరియు పాఠశాలల అధ్యాపకులకు ప్రతి సంవత్సరము మార్చి, ఏప్రిల్ నెలల జీతాలు సకాలంలో అందవు. అనగా ఇతర నెలలకు రంధమగా అందుతున్నాయని అర్థంకాదు. బడ్జెట్ సమావేశాలు ముగిసి, గ్రాంటుల విడుదలయిన తరువాత మే లేక జూన్ నెలలలో మాత్రమే వారికి పై రెండు నెలల జీతభత్యాలు లభించగలవు.

కాని ఇటీవల ఎయిడెడ్ కళాశాలల అధ్యాప కుల అదృష్టమేమోమరి, వారికి బడ్జెట్‌తో నిమిత్తం లేకుండా సకాలంలో మార్చి, ఏప్రిల్ నెలల జీతాలు చెల్లించాలని ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు ఆ డైరెక్టరును అభినందిం చవలసియున్నది. కాని పాఠశాలల విద్యా డైరెక్టర్ అట్టి చర్యల తీసుకోననందున ఎయిడెడ్ సెకండరీ పాఠశా లల అధ్యాపకుల యథాప్రకారం జీతాలు నిమిత్తం నిరీక్షించక తప్పడం లేదు.

సాధారణంగా పాఠశాలలను వేసవి సెలవుల నిమిత్తం ఏప్రిల్ 23న మూసివేస్తారు. ఆనాటికి అధ్యాపకులకు ఏప్రిల్ నెల జీతాలు కూడా చెల్లించా లని ప్రభుత్వం జి.ఓ. నిర్దేశిస్తున్నది. ఈ ఉత్తర్వు ఒక దశాబ్దం క్రితమే జారీ చేయబడి యున్నప్పటికీ, ఒక్కో డైరెక్టరైనా దానిని అమలు జరిపిన పాపానికి పోలేదు.

ఇటీవల వరకు డైరెక్టరేట్‌లు రెండును ఒకే మంత్రిత్వశాఖ క్రిందపనిచేస్తున్నప్పటికీ వ్యవహారంలో యిరువురికి మధ్య యింతటి వ్యత్యాసం ఎందుకు కనిపిస్తున్నదో బోధపడదు. చెన్నారెడ్డి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే విద్యాశా కను సెకండరీ మరియు ఉన్నత విద్యాశాఖలుగా విభజించబడి వేర్వేరు మంత్రిత్వశాఖల క్రింద పని చేస్తున్నాయి. కనీసం ఈ సంవత్సరమైనా నాటి ప్రభుత్వ జి.ఓ.కు దుమ్ము దులిపి, ఏప్రిల్ 23 నాటికి ఏప్రిల్ నెల జీతాలను కొత్త డైరెక్టరుగారు యిప్పించగలరని ఆశిస్తాను.

ఇంటర్ మరియు డిగ్రీ ఇన్విజిలేషన్‌కు సంబం ధించి ఏ లెక్చరరయినా ఒక రోజు డ్యూటీచేసి, ఇక ఆ డ్యూటీ నుంచి తప్పుకున్నట్లయితే ఆనాటికి రావలసిన భత్యాన్ని అతనికి అప్పటికప్పుడే కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ చెల్లించి వేస్తారు. కాని పదవ తరగతి విషయంలో మాత్రం అలా కాదు. పదకొండు రోజులపాటు ఏకధాటిగా పరీక్షలు జరిగి, తిరిగి అధ్యాపకులు ఈ ప్రత్యేక డ్యూటీ అనంతరం తమ తమ నెలవులకు మరలిపెట్టున్న నాటికి కూడా ఆ భత్యాన్ని చెల్లించరు. సకాలంలో జిల్లా విద్యా శాఖాధికారులు చీఫ్ సూపరింటెండెంట్‌కు నిధులు సమర్పకపోవటమే దీనికి ప్రధాన కారణం. చీఫ్ సూప రింటెండెంట్ అలసత్వం కూడా కొంత లేకపోలేదు. ఎక్కడో అక్కడ కూడా ఒకరెండు చోట్ల దీనికి మిన హాయింపు ఉన్నప్పటికీ, మొత్తం మీద పరిస్థితి యిలానే ఉన్నది.

ఆర్థిక పరమైన సమస్యలకంటే అవమానకర మైన, నిరంకుశ విధానాలను సత్వరమే తొలగించ వలసియున్నది. పరీక్షల నిర్వహణ విషయంలో అన్ని స్థాయిలలోను, అన్ని అంశాలలోను ఒకే విధమైన విధానాన్ని రాష్ట్ర విద్యాశాఖ తప్పక అమలుపరచాలి.

ఈ విద్యాసంవత్సరపు వార్షిక పరీక్షలు మార్చి 28న ప్రారంభం కానున్నాయి. కాబట్టి అధ్యాపక సంఘాలు ఈసైన ప్రస్తావించినట్టి అంశాలకు ప్రాధా న్యత నిచ్చి, కనీసం రాబోవు పరీక్షల నాటికయినా ఈ

లోపాలు సరిదిద్దబడి, పాఠశాలల అధ్యాపకులకు తగిన గౌరవ మర్యాదలు లభించునట్లు కృషి చేయగలరని ఆశిద్దాం.

-జొన్నలగడ్డ వెంకటరత్నం

జనఘోష

హాస్టలు వ్యవస్థను రద్దు చేయాలి

మన రాష్ట్రంలో 4 వేల హాస్టల్స్ ఉన్నవి. వీటికి ఏటా రూ. 150 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇందులో సగం సాంఘిక సంక్షేమశాఖకే ప్రత్య క్షంగా, పరోక్షంగా సరిపోతున్నది. అవి నీతి వర్తిస్తున్నది.

తప్పనుడు ఆదాయ సర్టిఫికేట్‌తో చాలా మంది హాస్టల్స్‌లో చేరుతున్నారు. ప్రతి హాస్టల్‌లోను విద్యార్థినీ విద్యార్థు లకు కనీస వసతులు లేవు. ప్రభుత్వం మంజూరు చేసిన స్కాలర్ షిప్పులు కూడా విద్యార్థులకు ముట్టలేదు. పోష కాహారం లేక హాస్టల్ విద్యార్థులు చదువు మీద శ్రద్ధ వహించక కనీసం 10వ తరగతి కూడా ఉత్తీర్ణులు కాలేకపోవుచున్నారు. హాస్టళ్లకు మంజూరు చేసిన డబ్బును ఉద్యోగులు సగానికి పైగా స్వాహా చేస్తు న్నారు. నూటికి 50 మందైనా 10వ తరగతి పాసు కాకపోతే హాస్టల్స్ నిర్వ హించడం అనవసం. హాస్టల్స్‌లో చెనుక బడిన తరగతుల విద్యార్థినీ విద్యార్థులను చదివించే బదులు తల్లిదండ్రుల ఆదా యాన్ని బట్టి నెలకు రూ. 150 లు ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చి వారి పిల్లలను చదివించుకోమని చెప్పాలి. అలా చేస్తే హాస్టల్స్ నిర్వహణా సిబ్బంది, హాస్టల్స్ అనవసరం. కాబట్టి హాస్టల్ వ్యవ స్థను రద్దు చేసి ఆయా చెనుకబడిన తరగతుల విద్యార్థులకు నేరుగా డబ్బు ప్రతినెలా పంపించి ఆయా తల్లిదండ్రు లకు ప్రభుత్వం పంపిన డబ్బు అందుతు న్నదో లేదో నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయాలి. గెజిటెడ్ అధికారులకు ప్రతి నెలా రూ. 200 లు, ఎకౌండరు అల వెన్సు, డ్రైవర్లకు నెలకు రూ. 100 స్పెషల్ పేయి, డాక్టర్లకు నాన్ ప్రాక్టీసు పేటు ప్రాక్టీసింగు అలవెన్సులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం ప్రతి చెనుకబడిన తర గతి విద్యార్థికి నెలకు రు. 150 లు మంజూరు చేసి, వారు విద్యాభ్యాసం పూర్తి చేసేటట్లు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

-పి. గంగునాయుడు
బలగ, శ్రీకాకుళం జిల్లా

'ర్యాలి' బస్సు నడపాలి

రాజమండ్రి - ర్యాలి బస్సు నడ పాలని కోరుచున్నాము. ఆగస్టులో అఖండ గోదావరి పుష్కరాలు ప్రారంభం కావున గౌతమి వశిష్ఠ గోదావరుల మధ్య నున్న పుణ్యక్షేత్రము అగు ర్యాలి శ్రీ జగన్మోహినీ కేశవస్వామి ఆలయంనకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం రాజమండ్రి నుండి నవకేశ్వరం కాటన్ బ్యారేజి మీదుగా బొబ్బర్లంక, పేరవరం, పుల దిండి వద్ద మెయిన్ కాలువ బ్రిడ్జి దాటి తాడిపూడి కట్టుంగ నారెడిమిల్లి, అంకం పాలెం మీదుగ ర్యాలి గుడికి బస్సునడ పమని ఆర్.టి.సి, రాజమండ్రి వారిని కోరుచున్నాము.

కండిపూడి వెంకట్రావు
అంకంపాలెం,తూ.గో.జిల్లా

సౌకర్యాలు మృగ్యమైన బెజవాడ రైల్వేస్టేషన్

భారతదేశంలోని అతి పెద్ద రైల్వే కూడలులలో ఒకటైన విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ప్రయాణించే ప్రయాణి కులకు కూర్చునేందుకు కనీసం కుర్చీలు గాని, సిమెంటు బెంచీలుగాని లేక నావా అవస్థలు పడవలసి వస్తోంది. ట్రైను లేటు యితే వారు వేచియుండేందుకు అసలు ఏ సౌకర్యము లేదు. టిక్కెట్టు తీసు కొన్న వాళ్లు ప్లాట్ ఫారమ్‌పైకి వెళ్లి కూర్చుందామనుకున్నా అక్కడున్న సౌక ర్యాలు 10 శాతం మందికి కూడా సరిపోవు. రైల్వేవారు ఛార్జీలను పెంచ గానే సరిగాదు. ఇటువంటి విష యాలను గమనించి, సకాలంలో ఆయా సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజల విశ్వాసం చూరగొనేది. అధికారులు ఈ విషయమై వెంటనే చర్య తీసికోవాలి.

-ఎన్.వి.సుబ్రహ్మణ్యం
కైకలూరు, కృష్ణాజిల్లా

మునిసిపాలిటీలకు మనుగడ లేదా?

పంచాయితీలు మునిసిపాలిటీలు స్థానిక పాలనా రథానికి రెండూ రెండు చక్రాలు. దేనిని అలక్ష్యం చేయగూ డదు. రాష్ట్రంలోని పంచాయితీ వ్యవ స్థలతోబాటు మునిసిపాలిటీల సిబ్బంది పాలనా వ్యయాన్ని, కూడా ప్రభుత్వమే భరించాలి. ఈ పని ఏడు సంవత్స రాలుగా 'దేశం' ప్రభుత్వం చేయలేదని నిందవేయబడింది. నేడు పాలక పార్టీ మారినా ఫలితం శూన్యం. పట్టణాలలో నివశించే వారందరూ కుబేరులు కారు. పల్లె ప్రాంతాల నుండి వలస వచ్చినవారే అధికం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వన రుల సేకరణ కేంద్రాలుగా మాత్రమే వాటిని పరిగణించడం శోచనీయం. దుర దృష్టకరం, ఇపానైనా పట్టు విడుపుల లౌక్యం ప్రదర్శిస్తూ మునిసిపల్, కార్పొ రేషన్ల సిబ్బంది పాలనా వ్యయాన్ని మొత్తాన్ని బేషరతుగా ప్రభుత్వమే భరిం చాలి. మునిసిపాలిటీలను పంచాయితీ లుగా మార్చడం ప్రారంభిస్తే రాష్ట్రంలో అన్నీ పంచాయితీలే ఉంటాయి. మునిసిపల్ వ్యవస్థకే మనుగడ ఉండదు.

-టి. మోహన్, ఏలూరు

'చేనేతను జాతీయ పరిశ్రమ చేయాలి'

దేశంలో 38 లక్షల చేమగ్గాలు, ఒకటిన్నర కోటి చేనేత పారిశ్రామికులున్నారని, ఇటీవల బెంగు ళూరులో ఒక పదన్సులో కేంద్ర జవుళి శాఖమంత్రి అన్నారు. కాని ఈ చేనేతవారేగక, ఈ చేనేత వృత్తికి సంబంధించి మగ్గంలు, నాడులు, ఉడతలు మొదలగునవి తయారుచేయువారు, పడుగులు తోడు వారు, నరి చేయువారు, యింకా ఇతరత్రా పనులు చేయువారితో మొత్తం 2 కోట్లకు పైగా యున్నారు. వీరందరూ జీవించటానికి చేనేత పరిశ్రమ సలక్ష ణంగా బ్రతికియుండాలి. దేశంలో పదువుకొని ఏ ఉద్యోగాలు దొరకక బాధపడుతున్నవారు మూడున్నర కోట్లమందియున్నారు. నానాటికి నిరుద్యోగ సమస్య పెరుగుతున్నది. మన రాజ్యాంగంలో అందరికి ఉపాధి లభించే విధంగా, మన దేశానికి అవసరమైన పరిశ్రమ లను పోషించవలెననియున్నది. గాంధీమహాత్ముడు మన దేశంలో సుభిక్షంగా యుండాలంటే యంత్రాలు వద్దు. వ్యవసాయము, పరిశ్రమలు వర్ధిల్లాలని చెప్పారు.

ఆనాడు గాంధీ మనకెవుడు కవ్వము, రాట్నం ఆడిన కరువులేదని అన్నారు. ఈరోజున మన నాయకులు, రాట్నం, చేమగ్గంతో పనిలేదని, 15 లక్షల మరమగ్గాలను పెంచారు. తత్ఫలితంగ చేనేత వారికి పనిలేకుండా పోతున్నది. గాంధీ మన అవస రాలకు మించినపుడే ఏదైనా ఎగుమతులు చేయాలి' అని అంటే ఈనాటి ప్రభుత్వాలు, మాలు, ధరలు పెరిగిపోతున్నప్పటికీ ఏడాదికి 5 లక్షలు ప్రతి, మాలు బేళ్లు ఎగుమతి చేస్తున్నది.

క్రీ.శ. 1756 నుండి మన దేశపాలన ఈస్టిం డియా కంపెనీవారు, చేయనారంభించినప్పటి నుండి 1853 వరకు అంటె ఒక శతాబ్దం వరకు తమ దేశంలో మాంచెస్టరులో తయారైన మిల్లుబట్టను, మన దేశంనకు తీసుకొని వచ్చి అధిక లాభాలతో అమ్ముకొనుచు, ఇచట చేనేత పరిశ్రమ అడ్డురాకుండా యిచట చేనేత వారిని ఎలాంటి కఠిన బాధలు పెట్టినారో తెలుసా? ఆనాటి బ్రిటిష్ గవర్నరు జన రల్ 'బెంటింగ్' గార్ యిలాంటి కిరాతక చర్యలు మరొకటి యుండబోవని అన్నారు. అలాగే యిప్పుడు మనం కోరి తెచ్చుకొన్న స్వతంత్ర భారతదేశంలో చేనేత వృత్తి లేక, కూలి చాలక, గత ఏడాది ఆంధ్ర ప్రదేశ్‌లో యాభైమంది దాకా ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురి అయినారంటే, యింత కంటే సిగ్గుచేటు అయిన విషయం ఇంకేమి వుంటుంది. మన దేశ అవసరానికి మించి, చేమగ్గాలు, బట్టల మిల్లులతో పనిలేకుండా, రెట్టింపు బట్ట, ఒక్క పవరు టామ్సుయే తయారుచేస్తూ యుంటే, రెండు కోట్ల చేనేత వారి గతి ఏమి కావాలి? ప్రభుత్వం ఇది ఏమైనా కొంచెం ఆలోచించిందా? లేదు కేంద్రం 1941లో థామస్ 1950లో సర్.ఎ. రామస్వామి, 1952లో కనుంగో కమిటి, 1955లో కార్యేకమిటి, 1963 అశోకమెహతా ఈ మాదిరిగా ఎన్నో కమిటీలను చేనేత పరిశ్రమాభివృద్ధికి తగు సూచనలివ్వమని వేస్తే ఇవి చెప్పిందేమిటంటే దేశం, ప్రపంచం నానాటికి అభివృద్ధి చెందుతున్న దానినిబట్టి చేతితో నేయటం బాధపడటం పనికి రాదు. క్రమేణా చేమగ్గంలను రూపుమాపి వాటిస్థానే మరమగ్గాలను పెంపొందిం చాలని సిఫార్సు చేసింది. ఆలోచనలేని ప్రభుత్వం దానికి వత్తాసు పలికి మరమగ్గాల స్థాపనకు తాను పెట్టిన రూల్సు రెగ్యులేషన్సు కూడా అవతలకు నెట్టి, వీటిని ప్రోత్సహించిన ఫలితంగ, నేడు లక్షలాది చేనేత పారిశ్రామికులు అల్లాడిపోతున్నారు. యిలా అలమటించిపోతున్నారని గోడవ పెడుతూయుంటె, 1954 నుండి వీరి కన్నీరు తుడువటానికి కొన్ని కోట్లు ఏటా ఖర్చు పెడుతూనేయున్నది. కాని ఏమి ప్రయోజనం? చేనేత వానికందుతున్నదా? లేదు. ఏమవుతున్నది. దీని కభివృద్ధికని ఎన్నో స్కీములు పెట్టి ప్రభుత్వ సిబ్బందిని పెంచి వారి జీతభత్యంలకే సరిపోతున్నది. అలాంటి స్కీంలు కోకొల్లలు. ఉదా హరణకు చేనేత సర్వీసు సెంటర్‌లు, చేనేత శాఖలో అనేక అవసరాల పదవులు ఇలా గత 40 సం.ల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు ఖర్చు పెట్టిన వేల కోట్ల రూ.లను దేశంలో సరైన చేనేత వృత్తిమీద

గ్రామీణాభివృద్ధిఅవసరం

యలమంచిలి, మార్చి 7: (నవవార్త) : గ్రామీణ విద్య, గ్రామీణ వికాసం లేనప్పుడు దేశాభివృద్ధి సాధించడం కష్ట సాధ్యమని, గ్రామీణులు స్వచ్ఛంద సంస్థల సహాయాలతో విద్యా వ్యాప్తితో గ్రామీణాభివృద్ధి అలవరచుకోవాలని ఆర్.డి. ఆర్.సి. ఎక్జిక్యూటివ్ డైరక్టర్ ఎం. చంద్రశేఖర్ అన్నారు.

ఇటీవల జరిగిన గ్రామీణ కార్మిక చైతన్య శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.

యలమంచిలిమండలం, పెదపల్లి పంచాయితీపరిధి మంత్రిపాలెం గ్రామంలో జరిగిన రెండు రోజుల శిక్షణాశిబిరం సందర్భంగా మంత్రిపాలెం ప్రియభారతి మండలి నూతనంగా నిర్మాణం చేసుకున్న కుటీరానికి యలమంచిలి ఎస్.ఐ. పై. తులసీరాంప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్య అవశ్యకత అత్యవసరమన్నారు.

ఆర్.డి. ఆర్.సి. పి.ఆర్.ఓ. స్వామి రామకృష్ణ సభకు అధ్యక్షత వహిస్తూ, "గ్రామాల్లో సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాలు, విడనాడాలని త్రాగుడు జూదం మాన్పించేందుకు మహిళా కర్తవ్యం అత్యవసరమని" చెప్పారు.

మహిళా అభివృద్ధికి ప్రభుత్వంచేస్తున్న కృషిని, జవాబా సమన్య, విద్యపై తలితండ్రుల బాధ్యత, విషయాలపై మాజీ మునసబు బొడ్డపు శ్రీరాములు, వి.డి.ఓ., శ్రీ కె. హనుమంతరావు, కార్మిక విద్యా సంస్థ విద్యాధికారిణి శ్రీమతి టి. కళ్యాణి, కార్మిక విద్యాసంస్థ ఆర్గనైజర్ శ్రీ ఎన్.బి. రామారావు, ఆర్.డి.ఆర్.సి. యువజన మహిళా సంఘ ఆర్గనైజర్ శ్రీ సి.హెచ్. నాగేశ్వరరావు ప్రసంగించారు.

ముగింపు సమావేశంలో ప్రియభారత మహిళామండలికి,ఎన్.ఐ. పై. తులసీరాం ప్రసాద్ బ్లాక్‌బోర్డ్, లాంతర్ సహకరించారు.

వలకలు నిమిత్తం వి.డి.ఓ. కె. హనుమంతరావు మహిళా మండలికి రుణసహాయం అందించారు.

టేబుల్, కుర్చీల నిమిత్తం మహిళా మండలికి తనవంతు కర్తవ్యం నిర్వహిస్తూరవి బొడ్డపు శ్రీరాములు హామీ ఇచ్చారు.

శిక్షణ పొందిన వల్లురి మహిళలకు 30 రూ.లు చొ.న పారితోషికం అందించారు.

ఆర్.డి.ఆర్.సి. ఎడ్మినిస్ట్రేటర్ ఏ.ఎస్.ఆర్. వాయకులు వందన సమర్పణతో సభ ముగిసింది.

సహాయం అందించని అధికారుల మస్కా

విశాఖ జిల్లా రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామం గత సంవత్సరంలో సంభవించిన తుఫాన్‌కు అపార నష్టాలకు ఆ గ్రామస్థులను గురి చేసింది.

చెరువుచేపలకు కురుపులవ్యాధి

ఆముదాలవలస, మార్చి 7 (నవవార్త) : ఆముదాలవలస మండల పరిధిలోని తిమ్మాపురం, రేణుగుల వలస, పొన్నాం, బట్టిరు, వంజంగి కుద్దిరాం మొదలగు గ్రామాలలో ఉన్న చెరువు చేపలకు కురుపుల వ్యాధి సోకి చేపలు మృతి చెందడంతో చనిపోయిన ఈ చేపలు ఆముదాలవలస మార్కెట్‌లో విక్రయ అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ చేపలు ఒంటిమీద తెల్లటి మచ్చలు ఏర్పడి, వాటి నుండి రక్తస్రావం కావటంతో చేపలు మృతి చెందుతున్నాయని మత్స్య శాఖ అధికార్లు కొందరు తెలిపారు.

ఈ మండలం పరిధిలోని పలు

దర్యాప్తు చేయించాలి

టెక్కలి, మార్చి 7(నవవార్త) : టెక్కలి మండలం కంబ్రగడా గ్రామానికి చెందిన చెరువు మరమ్మతు పనులను తామే గత సంవత్సరం జూన్ నెలలో పూర్తి చేశామని కాంట్రాక్టు పెట్టినట్లు, కంట్రాక్టులు అక్రమంగా అగ్రిమెంటు రాసినట్లు తెలిసికొని ఆశ్చర్యపోయామని ఆ చెరువు ఆయకట్టుదారులు వాపోయారు. యీ విషయం పరిశీలించినచో అసలు విషయం బయటపడగలదని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరచిన అధికార్లపై తగు చర్యలు తీసుకొనవలెనని వారు అధికారులను కోరుతున్నారు. యిలాగే ఆ మండలంలో గత సంవత్సరం అనేక పనులకు అక్రమంగా డబ్బు దుర్వినియోగం చేసినట్లు రూఢిగా తెలిసింది. అవినీతి నిరోధక శాఖ వారిచే దర్యాప్తు చేయించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

త్వరలో మీరాభజన్ క్యాసెట్ విడుదల

విజయవాడ, మార్చి 7 (నవవార్త) : ఇప్పటివరకు రాష్ట్రంలో అనేక కచేరీలు చేసిన ప్రముఖ గాయకురాలు ఇ.ఆర్. రత్నకుమారి పాడిన 'మీరాభజన్' క్యాసెట్ (హిందీలో) విడుదల కాబోతుంది. ఈమె రాజమండ్రి కళాదర్బార్‌లోనూ కాకినాడ టౌన్ హాల్ ఆవరణలో అనేకమందికాంగ్రెస్ ప్రముఖుల సమక్షంలోనూ గత సోమవారం, అమలాపురం ఎన్.కె.బి.ఆర్. కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోనూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లోను ఇంకా అనేకచోట్ల రత్నకుమారి లలితగాన కచేరీలు చేశారు.

9న కొత్తపాలెం కాలనీ ప్రారంభం

యలమంచిలి, మార్చి 7 : గత సంవత్సరం తుఫాన్‌కు యలమంచిలి మండలం కొత్తపాలెం గ్రామం పూర్తి ముంపునకు గురయింది. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారు.

వరద బాధితుల సహాయార్థం రామకృష్ణా మిషన్ కొత్తపాలెం గ్రామవాసులకు పక్కా యిళ్లు నిర్మాణం చేపట్టింది. 85 గృహాలను వరద బాధితులకు అందజేసింది.

బడుగువర్గ కాలనీగా చెలసిన కొత్తపాలెం గ్రామంలో 85 గృహాలను ప్రారంభోత్సవానికి ఈనెల 9న, రాష్ట్ర ప్రభుత్వ సాధాన కార్యదర్శి శ్రీ పి.వి. రామారావు విచ్చేస్తున్నారు. ఆయన వెంట విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఐ. వెంకటేశ్వర్లు, అధికార, అనధికారులు పాల్గొంటారని ఎం. ఆర్.ఓ. శ్రీ కె. ప్రకాశరావు తెలిపారు.

భూమిలేనివ్యవసాయకూలీలకు స్వయంఉపాధి పథకం

విజయనగరం, మార్చి 7 (భవవార్త) :చెట్టుపట్టా పథకం క్రింద భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆర్థికసహాయం అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ సాంబశివరాజు అన్నారు. ఇది వారి స్వయం ఉపాధికోసం ప్రవేశపెట్టిన పథకమని ఆయన తెలిపారు. ఇక్కడ ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ కాల్వల ఒడ్డున, చెరువుల ప్రక్కన గల బంజరు భూములను ఆర్.డి.ఓ.,ఇ.ఇ.,ఎం. డి.ఓ., ఎం.ఆర్.ఓ

సాంబశివరాజు

లతో కూడిన కమిటీ గుర్తిస్తుందన్నారు. ఈవిధంగా గుర్తించబడిన భూమిని లబ్దిదారులకు ఒక్కొక్కరికి 1.25 ఎకరాల చొప్పున కేటాయించి, చెట్టుపట్టా ఇవ్వటం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ చెట్టు పట్టాను ముప్పై సంవత్సరాలవరకు కౌలు పద్ధతిపై ఇస్తారు.

ఈ పట్టాలను సాధ్యమైనంతవరకు కుటుంబంలోని మహిళల పేరునే ఇవ్వటం జరుగుతుందని చెప్పారు.

లబ్దిదారులకు ఆరుసంవత్సరాలపాటు వాయిదా పద్ధతిపై ఆర్థికసాయం అందజేస్తారు.

ఎకరాకొబ్బరితోటకురు.6900, మామిడితోటలకు రు.6500, జిమ్మితోటకు రు.5500 చొప్పున ఆర్థికసాయం అందజేస్తారని శ్రీ రాజు వివరించారు. షెడ్యూల్డు కులాలవారికి ఈ మొత్తం ఆర్థికసాయంలో యాభైశాతం సబ్సిడీగాను, ఇరవైశాతం మార్జిన్‌మనీగాను, మరో ముప్పైశాతం బ్యాంకు రుణరూపేణా అందజేస్తారు. ఈ సహాయాన్ని బ్యాంకులలో వ్యక్తిగత సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్లు తెరచి, వాటి ద్వారా అందజేస్తామని శ్రీ రాజు తెలియజేశారు. ఈ చెట్లు కావుకు వచ్చిన అనంతరం ప్రతిచెట్టుకు రు.5 లు టాక్సుగా వసూలుచేసి ఈ వచ్చిన ఆదాయంలో మూడోవంతు గ్రామపంచాయితీలకు ఇవ్వటం జరుగుతుందన్నారు.

ఈ పథకం సక్రమంగా అమలు జరిగేందుకు, గ్రామాలలో లబ్దిదారులతో కమిటీలు ఏర్పాటవుతాయన్నారు.

తోటల పెంపకానికి సంబంధించిన శాస్త్రవేత్తలు వీరికి అవసరమైనప్పుడల్లా సహాయపడగలరని మంత్రి చెప్పారు. ఈ పథకం ఎన్.సి.కుటుంబాలకు మంచి సహాయకారిగా ఉండగలదని శ్రీ సాంబశివరాజు అన్నారు.

థియేటర్ల దుస్థితి

పలాస, మార్చి 7 : పలాస-కాశీబుగ్గ జంట నగరాల్లో నాలుగు సినీ థియేటర్లు ఉన్నాయి. వాటిలో షోలు టైమ్‌కు వేయక వారికి ఇష్టం వచ్చిన టైమ్‌ల్లో వేస్తున్నారు. ఎక్కువ రేటుగల టిక్కెట్లే అన్ని క్లాసులకు అమ్ముతున్నారు. లోక్లాస్ టిక్కెట్లు సినిమా ప్రారంభం అయిన తర్వాత అమ్ముతున్నారు. పావుగంట ముందు లైట్లు వేసి, ఫాన్లు ఆపి ఇబ్బందికి గురిచేస్తున్నారు. ఒకే క్యూలో అన్ని క్లాసుల వారు ఒకే మార్గంలో వెళ్లవచ్చుటవలన కష్టంగా ఉంటోంది.

థియేటర్లలో పారిశుద్ధ్యం విషయంలో నామమాత్రం శ్రద్ధ వహించుటలేదు. సీట్ల పరిమితికి మించి టిక్కెట్లు అమ్మి అదనపు కుర్చీలు వేసి, ఒక్కొక్కడు ఆ కుర్చీలుకూడ వేయక నిలబడి తింకించమని చెబుతున్నారు.

పైన చెప్పిన విషయాలను గూర్చి థియేటర్ల యాజమాన్యాన్ని అడిగినపుడు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. దీనికి సంబంధించిన అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి థియేటర్ల ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కొత్త రేషన్‌కార్డులు

యలమంచిలి, మార్చి 7 : యలమంచిలి మండలంలో పాత, కొత్త రేషన్‌కార్డులు 16 వేలు ఉన్నాయని ఎం.ఆర్.ఓ. శ్రీ కె. ప్రకాశరావు తెలిపారు.

ఇందులో కొత్త కార్డులు 1100 ఉన్నాయని, అందులో 900 అకుపచ్చ కార్డులు కాగా, 200 ఎల్లో కార్డులుంటాయని చెప్పారు.

రేషన్ కార్డులు, లబ్దిదారులకు ఇళ్ల వద్దే అందజేస్తారని చెప్పారు. లబ్దిదారులకు కార్డుల విషయమై ముందుగా తెలియపరుస్తారని, వారు ఫోటోలు, మండల కార్యాలయానికి అందించిన తదుపరి రేషన్‌కార్డులు యింటివద్దే అందిస్తారని ఆయన అన్నారు.

మన్యప్రాంతచైతన్యయాత్ర

యలమంచిలి, మార్చి 7 : పర్యావరణ పరిరక్షణకు, అడవులు అంతరించిపోకుండా ఉండేందుకు, పర్యావరణ సమతౌల్యానికి సంబంధించిన అనేక విషయాలను గిరిజన, గిరిజనేతరులతో ఆలోచనలు చేయుటకై మన్య ప్రాంత చైతన్యయాత్ర తలపెట్టినట్లు యలమంచిలి ఆర్క్ సంస్థ కార్యదర్శి, మన్య ప్రాంత చైతన్యయాత్ర జిల్లా నిర్వాహకులు శ్రీ డి. యస్. ప్రసాద్ తెలిపారు.

విశాఖ జిల్లాలో 3 ఫీడర్ రూట్స్‌లో పాదయాత్రలు జరుగుతాయని చెప్పారు. మార్చి 2 నుండి విశాఖ నుండి అరకు, పాడేరుకు వందమంది పాదయాత్రకు బయలుదేరారన్నారు. విశాఖ నుండి 2వ తేదీన ప్రారంభమయిన పాదయాత్రకు ముందుగా ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద బహిరంగ సభ ఏర్పాటులో ఆంధ్రా యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా. దీక్షిత్, సర్వోదయ నాయకులు శ్రీ కన్నం శ్రీనివాసరావు, సేవ్ ది చిల్డ్రన్ ఫండ్ సంస్థ నుండి డా. ప్రభాకరరావు, గ్రే వాల్వస్ సంస్థ నుండి శ్రీ డి. కొండలరావు, ఎన్.ఎస్.ఎస్. కార్యకర్తలు పాల్గొన్నారు. విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సంస్థ కార్యదర్శి శ్రీ జి.ఎస్.ఎస్. శర్మ, సర్వోదయ నాయకులు శ్రీ కె. శ్రీనివాసరావు నాయకత్వం వహించారు. వీరు పాడేరు పాదయాత్ర చేస్తారు.

అనకాపల్లి నుండి పాడేరు వరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో రెండు వందల మంది పాదయాత్రికులలో చోడవరం, వడ్డాది, ఘాట్‌రోడ్, మినుములూరు మీదుగా 9 నాటికి పాడేరు చేరుతారని ఇది ఫీడర్ రూట్ నెం. 2గా చెప్పారు.

మార్చి 9 నుండి 12 వరకు డౌనూరు, లంబసింగి, లోతుగెడ్డ మీదుగా 12నాటికి ఫీడర్ రూట్ 3 క్రింద పాదయాత్రికులను చింతపల్లిలో కలుస్తుంది.

12 నుండి 16 వరకు విశాఖ జిల్లా నుండి పోయే పాదయాత్ర ముగుస్తూ తూ.గో. జిల్లాలో 17వ తేదిన ప్రవేశిస్తుంది. మన్య ప్రాంత చైతన్యయాత్రకు ప్రజలు హాజరై స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం చూపగలరనే ఆశాభావాన్ని శ్రీ డి.ఎస్. ప్రసాద్ వ్యక్తపరిచారు.

బాగ్దాద్‌తో పారిస్ రహస్యచర్చలు

పారిస్, మార్చి 7 : గల్ఫ్ యుద్ధాన్ని నివారించేందుకు ఇరాక్‌తో ఫ్రాన్స్ రహస్యంగా చర్చలు జరిపింది.

కెనార్డ్ ఎన్‌చైన్ అనే పారిస్ పత్రిక ఈ విషయాన్ని వెల్లడించింది. దేశ, రాజకీయ రహస్యాలను బహిర్గతం చేయడంలో ఈ పత్రికకు మంచి పేరుంది.

ఫ్రాన్స్ అధ్యక్షుని సలహాదారు ఎడర్‌పిసానా జనవరి 15కు ముందు మూడు పర్యాయాలు సద్దాం హుస్సేన్ బంధువును స్విట్జర్లాండ్‌లో కలుసుకున్నారని ఆ పత్రిక పేర్కొన్నది. అంతేగాక కువైట్ నుండి ఇరాక్ సేనల ఉపసంహరణపై

గోదావరి పుష్కరాల కమిటి సమావేశం

రాజమండ్రి, మార్చి 7 (నవవార్త): వచ్చే ఆగస్టు నెలలో గోదావరి పుష్కరాల సందర్భంగా ఇరిగేషన్ రోడ్లు-భవనాల శాఖ, దేవాదాయ శాఖ, రాజమండ్రి మున్సిపాల్టీ, పబ్లిక్ హెల్త్ శాఖలు నిర్వహించే వివిధ పనులకు వర్క్స్ సబ్ కమిటి బుధవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్‌హాలులో అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ బి.ఆర్. మీనా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో శ్రీ మీనా మాట్లాడుతూ దేవాదాయశాఖవారు త్వరితగతిన దేవాలయాలకు మరమత్తులు, రంగులు వేయించుటవంటి కార్యక్రమాలని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ శ్రీ కె. వెంకటరెడ్డి మాట్లాడుతూ, యాత్రికుల సౌకర్యార్థం పుష్కర్‌నగర్ పార్కింగ్ ప్లేస్‌లో, తదితర స్థలాలలో నిరంతరం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటరావు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీ రాజేంద్రప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సుబ్బారావు, రాజమండ్రి రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ సి.పి. బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

కాశ్మీరును పాలస్తీనాతో ముడిపెట్టిన పాక్

ఐక్యరాజ్యసమితి, మార్చి 7 : పాలస్తీనా, కాశ్మీర్‌లలో అక్రమ పరిస్థితులు నెలకొన్నాయని, వీటిని పరిష్కరించవలసి వుందని పాక్ రాయబారి జమ్షీద్ మార్కర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో విశేషార్థ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కాశ్మీర్ సమస్యపై ఒక పరిష్కారాన్ని సాధించకలిగే అవకాశం వున్నప్పటికీ కనుచూపుమేరలో అటువంటిదేమీ సాధ్యమయ్యేలా లేదని ఆయన అన్నారు. ఉభయ ప్రభుత్వాలకు ఈ సమస్య పరిష్కారానికి గట్టి రాజకీయ దృక్పథం ఉండాలని ఆయన అన్నారు.

రియాద్‌లో కుదుర్చుకున్న ద్వైపాక్షిక ఒప్పందం కారణంగానే, పాక్ సైన్యాన్ని సంకీర్ణసేనలో భాగంగా సౌదీ అరేబియాకు పంపటం జరిగిందని శ్రీ మార్కర్ వివరించారు. సౌదీ అరేబియాకు పిట అవసరం వున్నంత వరకు ఈ సైన్యాలు అక్కడే వుంటాయని ఆయన పేర్కొన్నారు.

మధ్యప్రాచ్య సమస్యపై అమెరికా, దాని మిత్రదేశాలు విధించబోయే పరిష్కారమార్గం, తాత్కాలికంగా విజయం సాధించినప్పటికీ, భవిష్యత్తులో అది విజయవంతం కాదని శ్రీ మార్కర్ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులు, ఈ పరిష్కారాన్ని అమలపరించేలా చేసినప్పటికీ, భవిష్యత్తులో అది ఒక అక్రమంగా నిలిచిపోతుందని అన్నారు.

రాజకీయ సమస్యలు పరిష్కారం కానంత వరకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఆయుధ నియంత్రణ కార్యక్రమం సంశయాత్మకంగానే మిగిలిపోతుందన్నారు. వివిధ దేశాల భద్రతకు సంబంధించి హేతుబద్ధంగా పరిశీలించవలసి వుంటుందని ఆయన అన్నారు.

మహిళల అక్షరాస్యతవల్ల జననాలరేటు తగ్గుదల

వాషింగ్టన్, మార్చి 7 : భారతీయ మహిళలలో అక్షరాస్యత పెరుగుదల జననాలను తగ్గించటంలో ప్రముఖ పాత్రవహిస్తుందని హోనోలులోని ఈస్ట్-వెస్ట్ సెంటర్ అధ్యయనంలో తేలింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అక్షరాస్యత పెరిగితే అది జననాలను అదుపు చేయటంలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చటానికి దోహదం చేయగలదని ఈస్ట్-వెస్ట్ సెంటర్ జనాభా సంస్థలో పరిశోధకునిగా వ్యవహరిస్తున్న శ్రీ రాబర్ట్ రూదర్‌ఫర్డ్ పేర్కొన్నారు. ఇటీవల ప్రచురింపబడిన 'ఎఫెక్ట్ ఆఫ్ ఫీ మేల్ లిటరసీ ఆన్ ఫెర్టిలిటీ' అనే పుస్తకాన్ని శ్రీ ఓ.పి. శర్మతో కలసి ఆయన రచించారు. ఈస్ట్-వెస్ట్ కేంద్రం రిజిస్ట్రార్ జనరల్ ఆఫీస్‌ల మధ్య ఐదు సంవత్సరాల సహకార కార్యక్రమంలో భాగంగా భారతీయ అధ్యయనాలు జనాభా పెరుగుదలను అరికట్టటంలో భారతదేశానికి ఉపకరించగలవని శ్రీ రూథర్‌ఫర్డ్ తెలిపారు.

ప్రస్తుతం చైనా 100 కోట్ల జనాభాతో ప్రపంచంలో ఎక్కువ జనాభా గల దేశంగా నిల్చింది. భారతదేశపు జనాభా పెరుగుదల రేటు ఇప్పుడు 2.1 శాతం వుంది. ఈ సేవత్సరంలో వచ్చే శతాబ్దంలో భారతదేశ జనాభా చైనాను మించే అవకాశాలున్నాయి. ఈస్ట్-వెస్ట్ సెంటర్‌కు చెందిన పరిశోధనలు ఇటీవల భారత్‌లోని 14 రాష్ట్రాలకు చెందిన 326 జిల్లాలను అంటే దాదాపు దేశంలోని 90 శాతం జనాభాను పరిశీలించారు. చదువును, వ్రాయను తెలిసిన మహిళల సంఖ్య ఎక్కువగా గల జిల్లాలలో ఒక్కొక్క మహిళకు గల పిల్లల సంఖ్య చాలా తక్కువగా వున్నట్లు ఈ పరిశీలనలో తేలింది. అదే అక్షరాస్యత తక్కువగా వున్న జిల్లాల్లో మహిళలు అధిక సంతానంతో బాధపడుతున్నారు. భారత దేశంలో 1901లో ఎదుశాతం మాత్రమే వున్న అక్షరాస్యత రేటు 1981 నాటికి 36 శాతానికి పెరిగింది.

మిగిలినవి నాల్గు సవాళ్ళు

వాషింగ్‌టన్, మార్చి 7 : సింధు శాఖ యుద్ధం విజయవంతంగా ముగిసిందని ప్రెసిడెంట్ జార్జి బుష్ అమెరికన్ కాంగ్రెస్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో పేర్కొని, పశ్చిమ ఆసియాలో, మన కర్తవ్యం మాత్రం కువయిట్ విమోచనంతో ముగిసిపోలేదు" అని పేర్కొన్నారు.

దురాక్రమణ దాడి పరాభూతం చేయబడింది అన్నారు. ఆయన ప్రసంగంలో భాగాలను ముందుగానే విడుదల చేసారు. "అరబ్-ఇజ్రేలీ సంఘర్షణ అంతంచేసే తరుణం వచ్చిం"దని ఆయన ప్రకటించారు.

గల్ఫ్‌లో అమెరికా దళాలు శౌర్య పరాక్రమాలలో హుందాగా పోరాడాయి. యుద్ధం ముగియటంలో నాల్గు ప్రశ్నలు సవాళ్లుగా నిల్చాయి అని శ్రీ బుష్ ఇట్లా వివరించారు.

"పశ్చిమ ఆసియాకు భాగస్వామ్యయుతమైన భద్రతా ఏర్పాట్లు చేయటం అనేది, ఒకటి. సద్దాం హుస్సేన్‌ను, వ్యతిరేకించిన అమెరికా దానితోపాటు సంకీర్ణ దళాలు ఆ ప్రాంతంలో శాంతి, భద్రతలకు దోహదం చేసే శక్తిగా పని చేస్తాయి" అని ఆయన అన్నారు.

రెండవ సవాలు సామాజిక విధ్వంసాన్ని కల్గించే ఆయుధాలను వాటిని ప్రయోగించే మిస్సైలలను వ్యాప్తి చెందకుండా నిరోధించటం, మూడవ సవాలు పశ్చిమ ఆసియాలో శాంతికి, సుస్థిరతకు దౌత్యపరమైన ప్రయత్నం అన్వేషణ ఈ విషయంలో చాల కంటకప్రాయమైన సున్నిత సమస్య ఆరబ్ - ఇజ్రేలీ సంఘర్షణ అంతం చేయటం అని ఆయన వివరించారు. నాల్గవ సవాలు. ఆ ప్రాంతాలలో శాంతి, అభ్యుదయం పెంపొందించగల ఆర్థిక అభివృద్ధి సాధన అని శ్రీ బుష్ అన్నారు.

యుద్ధం గెల్చామన్న బుష్ వివరణ

జబర్దస్తీ: రాజీవ్

(1వ పేజి తరువాయి)

ప్పారు.

అసద్దర్మప్రధానిగా బాధ్యతలు స్వీకరించడానికి అవకాశం యివ్వాలని మీరు రాష్ట్రపతిని కోరారా అని విలేఖరులు ప్రశ్నించగా, 'లేదు' అని శ్రీ రాజీవ్ చెప్పారు.

ముఖ్యమైన బిల్లులు, ఓట్‌ఆన్ అకౌంట్ ఆమోదం పొందడానికి తమ పూర్తి మద్దతు ప్రకటించామని ఆయన తెలిపారు. నేడు పార్లమెంటు సమావేశాలను వాయిదా వేయాలని కాంగ్రెస్ కోరిందా అన్న ప్రశ్నించగా, ప్రతిపక్షాలు ముఖ్యంగా ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎల్.కె. అద్వాని కోర్కెపై పార్లమెంటు నేడు వాయిదా పడిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్(ఐ) ఎన్నికలకు సిద్ధంగా వుందా అని ప్రశ్నించగా, ఎన్నికలకు ఎప్పుడైనా పార్టీ సిద్ధమేనని శ్రీ రాజీవ్ అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామాపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేస్తారని తాము ఊహించలేదని, అది ఆయన ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయమని, అది తమకు ఆశ్చర్యం కలిగించిందని శ్రీ రాజీవ్ చెప్పారు.

తమ ఇంటిపై నిఘాకు జనతాదళ్(ఎస్)ప్రధాన కార్యదర్శి శ్రీ ఓమ్ ప్రకాష్‌చౌతాలా బాధ్యుడని, ప్రాథమిక దర్యాప్తులో ఈ విషయం బైటపడినప్పటికీ శ్రీ చౌతాలాపై చంద్రశేఖర్ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదని ఆయన అన్నారు. నిఘాచర్యకు బాధ్యులపై చర్య తీసుకోవాలని తమ పార్టీ కోరిందని, బాధ్యులైనవారిపై చర్య తీసుకుంటామని పార్లమెంటులో ప్రధాని హామీ యిచ్చారని, అయినా చర్య తీసుకోలేదని శ్రీ రాజీవ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్(ఐ) డిమాండ్‌ను త్రోసిపుచ్చిన 'చంద్ర'

న్యూఢిల్లీ, మార్చి 7 : శ్రీ రాజీవ్‌గాంధీ నివాసం ముందు పార్యానా గూడాచారులు నిఘా వేసిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయటంగాని లేదా ముఖ్యమంత్రిని తొలగించటంగాని చేయాలని కాంగ్రెస్ (ఐ) చేసిన డిమాండ్‌ను ప్రధాని శ్రీ చంద్రశేఖర్ మంగళవారం రాత్రి తిరస్కరించారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. సి. మాలవ్య బుధవారం పేర్కొన్నారు. మంగళవారం రాత్రి శ్రీ చంద్రశేఖర్ మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారనీ, కాంగ్రెస్(ఐ) చేస్తున్న సహేతుకం కాని డిమాండ్లను తమ ప్రభుత్వం అంగీకరించదనీ, అవసరమైతే రాజీనామా సమర్పిస్తానని ఆ సమావేశంలో శ్రీ చంద్రశేఖర్ స్పష్టం చేశారని శ్రీ మాలవ్య విలేఖరులకు తెలిపారు.

శ్రీ చంద్రశేఖర్ బుధవారం ఉదయం శ్రీ రాజీవ్‌గాంధీతో టెలిఫోన్లో సంభాషించారనీ, గూడాచారుల నిఘా విషయమై దర్యాప్తు జరుగుతున్న విషయాన్ని స్పష్టం చేశారనీ, పార్యానా ముఖ్యమంత్రిపై ప్రస్తుతం తానే చర్య తీసుకోజాలననే విషయాన్ని కూడా పేర్కొన్నారని శ్రీ మాలవ్య తెలిపారు.

ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ కూడా మంగళవారం మంత్రివర్గ సమావేశం ముందు ప్రధానిని కలుసుకుని గూఢచారుల నిఘా విషయమై చర్చలు జరిపారు.

మాయగాడు మాయం బాలికలు...భద్రం

నెల్లూరు, మార్చి 7. (నవవార్త) : మాయమాటలతో ఇద్దరు చిన్నారుల్ని మాయపుచ్చి కిడ్నాప్ చేయ్యడానికి యత్నించిన ఓ మాయగాడు వస్తిన వలలో చిక్కకుండా ఇద్దరు చిన్నారుల కిడ్నాప్ పర్వం సుఖాంతంగా ముగిసింది.

నెల్లూరు పట్టణంలోని రంగనాయకుల స్వామి దేవస్థానం వద్ద జరిగిన తిరనాళ్ళు చూడటానికి వెళ్ళిన నాగలక్ష్మి (8), బి. పూర్ణిమ (6) అనే ఇద్దరి బాలికల్ని ఒక అగంతకుడు కిడ్నాప్ చెయ్యడానికి ప్రయత్నించాడు. ఆ అగంతకుడు తన చేతిలో వున్న చాక్‌లెట్లను పిల్లలకిచ్చి, తన మోసపూరితమైన మాటలతో ఆ ఇద్దరి బాలికల్ని మద్రాసు-హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎక్కించాడు. ఆ ఇద్దరు బాలికల్ని మోసిన గూడూరు నీటిపారుదల శాఖలో పని చేసే వెంకయ్యకు అనుమానం వచ్చి ఆ పిల్లల్ని మీరు ఎవరు? ఎక్కడికి వెళుతున్నారు?? అంటూ ఆరా తియ్యడానికి ప్రయత్నించడంతో ఆ చిన్నారులు పెద్దగా ఏడుపు మొదలుపెట్టారట. ఇదంతా గమనిస్తున్న అగంతకుడు అదృశ్యమైపోయాడు. ఆ బాలికలు ఇద్దరు ఆ మాయగాడి వైనాన్ని ఉద్యోగి వెంకయ్యకు వివరించడంతో వెంకయ్య ఆ ఇద్దరు బాలికల్ని బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో పోలీసులకు అప్పగించి జరిగిన విషయం వివరించాడు. ఈ బాలికల తండ్రి గోపాలకృష్ణని (హోంగార్డు) తెలుసుకొన్న రైల్వే పోలీసులు ఆ బాలికల్ని నెల్లూరు తీసుకొనివచ్చి వాళ్ళి తల్లిదండ్రులకు అప్పగించి కిడ్నాప్ కథ సుఖాంతం చేసారు. మాయగాడి మోసాన్ని తెలుసుకొని బాలికల్ని కాపాడిన ఉద్యోగి వెంకయ్యను అటు ప్రయాణీకులు, ఇటు బాలికల తల్లిదండ్రులు అభినందించారు.

అనిశ్చిత భవిష్యత్తుకు సంకేతం

బొంబాయి, మార్చి 7 : శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వ పతనం భవిష్యత్తులో చోటు చేసుకోనున్న ఊహించని అనిశ్చిత, గందరగోళ, పరిస్థితులకు ప్రారంభ సంకేతమని ప్రముఖ న్యాయశాస్త్రవేత్త శ్రీ నానిపాల్కివాలా అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామాపై ఆయన వ్యాఖ్యానిస్తూ "చంద్ర" ప్రభుత్వ ప్రారంభంతోనే ప్రజాస్వామ్యానికి నూకలు చెల్లాయని అన్నారు.

ప్రస్తుత సంక్షోభం స్వార్థపర రాజకీయవాదుల సృష్టేనని ఆయన అన్నారు. ఆకలిని తీర్చుకునేందుకు మిడుతల దండు వ్యవహరించినమాదిరిగా, వీరు తమ స్వప్రయోజనాలకోసం దేశ ప్రయోజనాలను తుంగలో తొక్కేందుకు కూడా వెనుకాడరని దీనినిబట్టి అర్థమవుతుందన్నారు. వీరు ఓటు బ్యాంకులపై తమ దృష్టిని కేంద్రీకరించి, జాతీయతా భావమన్నది లేకుండా చేశారన్నారు.

సంక్షోభ పరిష్కారానికి ఎన్నికల్తో క్కటే పరిష్కారాన్ని సూచించవచ్చు.

ఎందుకంటే నూతన లోక్‌సభ ప్రారంభమయ్యేందుకు అదొక్కటే మార

చంద్రపాలనలోని సంఘటనలు

న్యూఢిల్లీ, మార్చి 7: : చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పాటుకు దారి తీసినప్పటి సంఘటనలు, చంద్రశేఖర్ పాలనలో జరిగిన సంఘటనల వివరాలు:

1990, నవంబరు 5 : జనతాదళ్‌లో చీలిక, అసమ్మతివాదులు శ్రీ చంద్రశేఖర్‌ను నాయకుడిగా ఎన్నుకోవడం.

నవంబరు 6 :వెలువలి నుండి శ్రీ చంద్రశేఖర్‌కు మద్దతు ఇవ్వడానికి కాంగ్రెస్ నిర్ణయం.

నవంబరు 7 : 346-142 ఓట్లతో శ్రీ వి. పి. సింగ్ విశ్వాసతీర్మానాన్ని ఓడిన తర్వాత రాజీనామా.

నవంబరు 9: ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీ చంద్రశేఖర్‌కు రాష్ట్రపతి నుండి ఆహ్వానం, నవంబరు 20 లేదా అంతకుముందు బలనిరూపణ చేసుకోవాలని గడువుపెట్టారు.

నవంబరు 10: ప్రధానిగా శ్రీ చంద్రశేఖర్ ప్రమాణస్వీకారం, ఉపప్రధానిగా శ్రీ దేవీలాల్.

నవంబరు 16: విశ్వాసతీర్మానం నెగ్గిన శ్రీ చంద్రశేఖర్ (280 ఓట్లు అనుకూలం, వ్యతిరేకంగా 214, 11 మంది గైర్హాజరు)

నవంబరు 21: మంత్రివర్గంలో 32 మందికి స్థానం, చర్చలకు పంజాబ్ ఉగ్రవాదులకు ప్రధాని ఆహ్వానం.

నవంబరు 28: అస్సాంలో రాష్ట్రపతి పాలన విధింపు, ఉల్పాపై నిషేధం.

డిసెంబరు 4: జనతాదళ్ (ఎస్)లో చేరిన 63 మంది ఎం.పి.ల జాబితా ప్రధానికి సమర్పణ.

డిసెంబరు 10: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి రాజీనామా, గోవాలో రాష్ట్రపతిపాలన.

డిసెంబరు 16: ఆంధ్రముఖ్యమంత్రిగా శ్రీ జనార్దనరెడ్డి ఎన్నిక.

డిసెంబరు 23: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా శ్రీ అద్వానీకి గుర్తింపు.

డిసెంబరు 27: పాండిచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ డి. రామచంద్రన్, ఆయన మంత్రివర్గం రాజీనామా.

డిసెంబరు 28: అకాలీదళ్ (ఎస్) నాయకుడు శ్రీ సిమ్రాంజిత్ సింగ్ మాన్‌ను కలుసుకున్న ప్రధాని.

1991, జనవరి 1: కువైట్ నుండి ఇరాకి సేనలు వైదొలగాలని, బహాళ దేశసేనలలో భారత్ దళాలు చేరవని ప్రధాని ప్రకటన.

జనవరి 30: తమిళనాడులోని డి.ఎం.కె. ప్రభుత్వం రద్దు. పంజాబ్ సమస్య ఎదుర్కొంటున్న తీరు, ఇంధన సౌకర్యం కల్పించడం, గల్ఫ్‌సంక్షోభంపై ప్రధానికి శ్రీ రాజీవ్ లేఖ. ఖషోగ్గి విందుకు హాజరైన ప్రధాని.

ఫిబ్రవరి 9: రాష్ట్రపతిని కలిసిన ప్రధాని, శ్రీ రాజీవ్‌గాంధీ.

ఫిబ్రవరి 13: ప్రధాని మూడు రోజుల పర్యటన ప్రారంభం.

ఫిబ్రవరి 16: ఫిబ్రవరి 21లోగా ఇంధన సౌకర్యం నిలిపివేయాలని లేదా పార్లమెంటులో ఓటమి చవిచూడాలని ప్రభుత్వానికి కాంగ్రెస్ అల్టిమేటం జారీ.

ఫిబ్రవరి 17: కాంగ్రెస్ నుండి అల్టిమేటమ్ జారీ అవ్వలేదన్న ప్రధాని.

ఫిబ్రవరి 18: ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టడానికి నిర్ణయం, ప్రధాని ప్రకటన.

ఫిబ్రవరి 20: స్పీకర్ అనర్హులుగా ప్రకటించిన అయిదుగురు మంత్రుల రాజీనామా.

ఫిబ్రవరి 25: ఫోన్ ట్యాపింగ్‌పై సి.బి.ఐ. నివేదికను పార్లమెంటులో సమర్పణకు ప్రధాని నిరాకరణ.

ఫిబ్రవరి 26: శ్రీ చంద్రశేఖర్ ఆరోపించినట్లు ఆయన టెలిఫోన్లు టాప్ చేయడం జరగలేదని సి.బి.ఐ. నివేదిక తెలిపింది.

ఫిబ్రవరి 27: తమిళనాడులో మేలో ఎన్నికలు జరుగుతాయని ప్రధాని ప్రకటన. నేషనల్ కాన్ఫరెన్స్ ఎం.పి. శ్రీ సైఫుద్దీన్‌సోజ్ కుమార్తె అపహరణ, జమ్ము, కాశ్మీర్‌లో కేంద్రపాలన పొడిగింపు.

ఫిబ్రవరి 28: జర్మన్ అధ్యక్షుడు రిచర్డ్ వాన్ వైజ్‌సేకర్ భారత్ రాక, గల్ఫ్ యుద్ధంలో కాల్పుల విరమణ ప్రకటన పట్ల భారత్ హర్షం.

మార్చి 4: తాత్కాలిక బడ్జెట్ సమర్పణ, శ్రీ రాజీవ్‌గాంధీ నివాసగృహం వెలువల గూఢచారులను ఎక్కువున్నట్లు ప్రధాని లోక్‌సభకు తెలపడం, నిఘాపై విచారణ జరుగుతుందని ప్రకటన. పాండిచ్చేరి అసెంబ్లీ రద్దు.

మార్చి 5: నిఘాపై దర్యాప్తుకు ప్రధాని హామీ. ఈ వ్యవహారంపై తగిన చర్య తీసుకునేంతవరకు పార్లమెంటు బహిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రకటన.

మార్చి 6: ప్రధాని రాజీనామా ప్రకటన, రాష్ట్రపతి ఆమోదం, అప్పర్డర్మ ప్రధానిగా శ్రీ చంద్రశేఖర్‌ను కొనసాగమని రాష్ట్రపతి అడిగారు.

అఖిలపక్ష ఫ్లోరి నాయకుడు, స్టాండింగ్‌కమిటి చైర్మన్, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటి మేయర్ సోమవారం ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డిని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు.

రాష్ట్రపతి ఏంచేస్తారు?

న్యూఢిల్లీ, మార్చి 7 : లోక్‌సభను రద్దుచేసి తాజాగా ఎన్నికలను నిర్వహించాలని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చేసిన సిఫార్సుపై రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ విధిగా వ్యవహరిస్తారు? ఈ విషయంపై రాజ్యాంగ నిపుణులు, న్యాయశాస్త్రకోవిదులు, రాజకీయపార్టీల నాయకుల అభిప్రాయాలు భిన్నంగా వున్నాయి.

అది మైనారిటీ ప్రభుత్వమైనా, ప్రభుత్వ సిఫార్సును రాష్ట్రపతి అమలు జరపవలసి ఉంటుందని జనతాదళ్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది శ్రీ రాంజెత్మలానీ పేర్కొనగా, శ్రీ కె. కె. వేణుగోపాల్, శ్రీ శాంతిభూషణ్, డాక్టర్ సై. ఎస్. ఛితులే వంటి రాజ్యాంగ నిపుణులు ఇందుకు భిన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి మైనారిటీ ప్రభుత్వం చేసిన సిఫార్సును విధిగా పాటించవలసిన అవసరం లేదని వారు వ్యాఖ్యానించారు.

ప్రధాని చేసిన సిఫార్సును రాష్ట్రపతి నేరుగా ఆమోదించే అవకాశం లేదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రపతి తొలుత ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన అన్ని అవకాశాలను పరిశీలిస్తారని యిది విఫలమైతేనే చివరి మార్గంగా లోక్‌సభను రద్దుచేయగలరని వారంటున్నారు.

రాష్ట్రపతి లోక్‌సభలో గుర్తింపబడిన ప్రతిపక్ష నాయకుడైన శ్రీ ఎల్. కె. అద్వానీని ప్రభుత్వం ఏర్పాటుచేయవలసిందిగా ఆహ్వానించగలరని వారు పేర్కొన్నారు. శ్రీ అద్వానీ ఈ ఆహ్వానాన్ని తిరస్కరించగలరని, అప్పుడు రాష్ట్రపతి సభలో పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ రాజీవ్‌గాంధీకి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం కల్పించవలసి ఉంటుందని వారు అన్నారు.

ఏమైనా ప్రస్తుతం బంతి రాష్ట్రపతి కోర్టులో ఉందని, ఏమి చేయాలనేది రాష్ట్రపతి విజ్ఞతపై ఆధారపడి వుండగలదని వారు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులు ఎన్నికల నిర్వహణకు అనుకూలంగా లేవని రాష్ట్రపతి భావించవచ్చునని వారు అభిప్రాయపడ్డారు.

తాజాగా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్న నేషనల్ ఫ్రంట్, భారతీయ జనతాపార్టీలు ఈ విషయమై రాష్ట్రపతిని వత్తిడి చేసే అవకాశం ఉంది. చంద్రశేఖర్ ప్రభుత్వం లోక్‌సభలో ఓటమిని ఎదుర్కొనందున కాంగ్రెస్ (ఐ) వారి భావంగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోనందున ప్రభుత్వం సభా విశ్వాసాన్ని కోల్పోలేదని శ్రీ ఫెర్నాండెజ్, శ్రీ దినేష్ గోస్వామి అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రధాని సిఫార్సును రాష్ట్రపతి విధిగా పాటించవలసి వుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌ను బలపరచం: చంద్ర

న్యూఢిల్లీ, మార్చి 7: : తాజాగా ఎన్నికలను నిర్వహించడమే ప్రస్తుతం శరణ్యమని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. అయితే లోక్‌సభను రద్దుచేసి ఎన్నికలను నిర్వహించాలని తాను చేసిన సిఫార్సుపై తగిన నిర్ణయం తీసుకోవలసింది రాష్ట్రపతి మాత్రమేనని ఆయన అన్నారు.

రాష్ట్రపతికి తమ మంత్రివర్గ రాజీనామాను సమర్పించిన అనంతరం తన నివాస గృహం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ చంద్రశేఖర్ పై విధంగా అన్నారు. తాను మంత్రివర్గం ఏర్పాటు చేస్తానని కాంగ్రెస్ (ఐ) ముందుకు వస్తే తమ పార్టీ దానికి మద్దతు ఇచ్చే ప్రశ్న లేదని ఆయన స్పష్టం చేశారు. "వారు మా మద్దతును ఎలా కోరగలరు?" అని శ్రీ చంద్రశేఖర్ ప్రశ్నించారు. మాకు మద్దతు ఇచ్చేందుకు నిరాకరించిన పార్టీ మా నుండి మద్దతు పొందగలమని ఆశించలేదని ఆయన అన్నారు.

తమ ప్రభుత్వాన్ని కూల్చివేసింది కాంగ్రెస్(ఐ) పార్టీయేనని ఆయన ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన సభ్యులు పార్లమెంటుకు హాజరు కావటంలేదని ప్రధాని అన్నారు.

మాకు మెజారిటీ సభ్యుల మద్దతు లేనందున సభలో ఓడిపోవడం ఇష్టం లేకనే రాజీనామా చేసినట్లు ఆయన అన్నారు.

తాను ఏమి చేయదలుచుకున్నది నిర్ణయించుకునే హక్కు రాష్ట్రపతికి ఉందని, దానిగురించి తాను ఏవిధమైన ఊహాగానాలు చేయబోనని ఆయన అన్నారు.

ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం మన దేశానికి కావాలని ఆయన అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయి? ఆ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండగలవు? అనే విషయాలపై ఊహాగానాలు చేసేందుకు శ్రీ చంద్రశేఖర్ నిరాకరించారు. ఎన్నికల ఫలితాలపై ఇప్పుడే ఊహాగానాలు చేయడం అసాధ్యం అని ఆయన అన్నారు.

అతి చిన్న అంశంపై తమ ప్రభుత్వం పతనం చెందటానికి కాంగ్రెస్(ఐ) పార్టీ వైఖరే కారణమని ఆయన అన్నారు. నిఘా వ్యవహారంపై కాంగ్రెస్ (ఐ) ఎటువంటి కనికరం, వద్దతి, విధానం లేకుండా ప్రవర్తించిందని ఆయన అన్నారు. ఇంత చిన్న అంశంపై కాంగ్రెస్ (ఐ) అంత రాద్ధాంతం చేయడం సమంజసంగా లేదని ఆయన అన్నారు.

నిఘా వ్యవహారంపై దర్యాప్తు జరిపించేందుకు తాను అంగీకరించానని, అవసరమైతే సంయుక్త పార్లమెంటరీ బృందం దర్యాప్తుకు కూడా సంసిద్ధతను తాను వ్యక్తంచేశానని ఆయన అంటూ కాంగ్రెస్(ఐ) వైఖరిని తాను అర్థం చేసుకోలేకపోతున్నానని వ్యాఖ్యానించారు.

ఎన్నికల నిర్వహణకు ప్రస్తుతం దేశంలో అనుకూల వాతావరణం లేదని, అయితే కాంగ్రెస్ (ఐ) ఎన్నికలు అని వార్యం అయ్యే పరిస్థితి కల్పించిందని ఆయన అన్నారు.

మాజీ ప్రధాని శ్రీ వి. పి. సింగ్ మీతో చేయి కలుపుతున్నారా అని విలేఖరులు ప్రశ్నించగా ఈ ప్రశ్నను ఆయననే అడగండి అని శ్రీ చంద్రశేఖర్ సూచించారు.

'చంద్ర'గ్రహణం సహజపరిణామమే

న్యూఢిల్లీ,మార్చి 7: ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడం సహజమైన పరిణామమేనని అనేక రాజకీయ పార్టీలు వ్యాఖ్యానించాయి. ప్రస్తుత రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తాజాగా ఎన్నికలు నిర్వహించడమే ఏకైక మార్గమని అవి పేర్కొన్నాయి.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడంతో దేశ రాజధాని నగరంలో రాజకీయ కార్యకలాపాలు ముమ్మరమైయాయి. వివిధ రాజకీయ పార్టీలు పరిస్థితి గురించి చర్చించి, తాము అనుసరించవలసిన వ్యూహాన్ని నిర్ధారించుకునేందుకు అత్యవసర సమావేశాలను ఏర్పాటుచేస్తున్నాయి.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడం దురదృష్టకరమని, ఇది ఏకపక్షంగా ఉందని ప్రభుత్వానికి మద్దతు యిస్తున్న కాంగ్రెస్ (ఐ) వ్యాఖ్యానించింది. తమ పార్టీ చంద్రశేఖర్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకోలేదని, చర్చలకు ద్వారాలను మూసివేయలేదని కాంగ్రెస్ (ఐ)అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు. శ్రీచంద్రశేఖర్ రాజీనామాను లోక్‌సభలో ప్రకటించిన కొద్ది సేపటి అనంతరం శ్రీ గాంధీ విలేఖర్లతో మాట్లాడారు.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామా ఊహించినదేనని, ప్రస్తుత పరిస్థితులలో అనివార్యమైనదని శ్రీ వి. పి. సింగ్ బొంబాయిలో వ్యాఖ్యానించారు.

భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీ నేతృత్వంలోని 17 మంది సభ్యుల ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకొని ప్రస్తుత రాజకీయ అనిశ్చిత పరిస్థితిని నివారించేందుకు ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు.

హుందాగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హుందాగానే తప్పుకున్న శ్రీ చంద్రశేఖర్‌ను చూసి దేశం యావత్తు గర్వపడుతోందని జనతాదళ్ (ఎస్) ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. శ్రీ గాంధీ ఒత్తిళ్లకు శ్రీ చంద్రశేఖర్ తలవొగ్గలేదని ఆ పత్రికా ప్రకటన పేర్కొంది.

ప్రధాని కాంగ్రెస్ (ఐ) చేతిలో కీలుబొమ్మ కాదని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ వ్యాఖ్యానించారు. పూర్తిగా విమోచనమైన పరిస్థితి ఏర్పడిందని, రాజ్యాంగ సంక్షోభం ఏవిధంగా పరిష్కారమౌతుందో చేచిచూడాల్సిందేనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామా ప్రతిష్టంభనను సృష్టించిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఆయనను సత్వరం న్యూఢిల్లీ రావలసిందిగా కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గం ఆదేశించింది.

చంద్రశేఖర్ ప్రభుత్వ రాజీనామా ఉత్తరప్రదేశ్‌లో తమ ప్రభుత్వంపై యిప్పుడే ఎటువంటి ప్రభావం కలుగచేయదని ముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్‌యాదవ్ అన్నారు.

ప్రతిపక్షాలకు ముందే తెలుసు

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ బుధవారంనాడు రాజీనామా చేయనున్నారనే విషయం ప్రతిపక్షాలకు ముందే తెలుసని జనతాదళ్ సీనియర్ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీ మంగళవారం రాత్రి ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌తో సంభాషణలు జరిపారని కాంగ్రెస్ (ఐ)తో రాజీకుదిరే అవకాశం వుందా అని శ్రీ అద్వానీ ప్రశ్నించగా 'లేదని' శ్రీ శేఖర్ చెప్పారని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

గుజరాత్‌లో శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వానికి తమ మద్దతు కొనసాగించాలా, అక్కరలేదా అనే విషయంపై పార్టీ అధిష్టానవర్గం ఆదేశాలకై ఎదురుచూస్తున్నట్లు రాష్ట్ర పి.సి.సి.(ఐ) అధ్యక్షుడు శ్రీ నట్వర్‌లాల్‌షా పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడం దురదృష్టకరమని నాలుగు నెలల క్రితం చంద్రశేఖర్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలకపాత్ర నిర్వహించిన శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ వ్యాఖ్యానించారు. ఇంతకుమించి వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు.

మధ్యంతర ఎన్నికలకు ఖచ్చితమైన కాలప్రణాళిక నిర్దేశించకుండా అధికారంలోకి వచ్చే ఏ ప్రభుత్వానికి తమ పార్టీ మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, సి.పి.ఎం. పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ జ్యోతిబాసు పేర్కొన్నారు. చంద్రశేఖర్ ప్రభుత్వం వైదొలగాలని తాము కోరుకున్నప్పటికి ప్రస్తుతం ఏర్పడిన రాజ్యాంగ సంక్షోభం ముందెన్నడూ ఎరుగనిది అయిన అన్నారు.

లోక్‌సభను రద్దుచేయాలని శ్రీ చంద్రశేఖర్ చేసిన సిఫార్సు గురించి ఆయన ప్రస్తావిస్తూ మైనారిటీ ప్రభుత్వ సిఫార్సును రాష్ట్రపతి ఆమోదిస్తారని తాను భావించడంలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ (ఐ) జనతాదళ్ (ఎస్) మంత్రివర్గానికి తమ మద్దతును ఉపసంహరించగలదని తాము భావించామని, అయితే మరి రెండు, మూడు నెలల పాటు మద్దతు యివ్వగలదని తాము ఊహించామని ఆయన అన్నారు.

చంద్రరాజీనామాలో బయటపడ్డ రాజీవ్ రాజకీయం

నరసరావుపేట, మార్చి 7 (నవవార్త): రాజీవ్‌గాంధీ ఇన్నాళ్లు తెరచెనుక నుండి నడుపుతున్న రాజకీయానికి ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడంతో తెరపడిందని ఎం.ఎల్.ఎ. డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు అన్నారు. 4 సంవత్సరాల వరకు మధ్యంతర ఎన్నికలు జరగవంటూ ప్రజలను మభ్యపెట్టి, గల్ఫ్ సంక్షోభంనుండి ప్రజలు తేరుకొనేందుకు ప్రధాని రాజీనామా చేయడంలో వున్న నిజమైన అంతర్యం ప్రతిఒక్కరు గ్రహించాలని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో రాబోయే మధ్యంతర ఎన్నికల్లో ఇలాంటి నాయకులకు ప్రజలే సరైన గుణపాఠం చెపుతారని ఆయన అన్నారు.

ప్రయోగాలు వద్దు: ప్రతిపక్షాల వినతి

న్యూఢిల్లీ, మార్చి 7 : తొమ్మిదవ లోక్‌సభను తక్షణం రద్దు పరిచి ప్రజలు తమ తీర్పును వ్యక్తపరిచేందుకు ఎన్నికలు జరిపించాలని రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు ప్రధాన ప్రతిపక్షాలు విజ్ఞప్తి చేశాయి. నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలు, వామపక్ష సంఘటన పార్టీలు, బి.జె.పి., శివసేన తదితర పక్షాల నాయకుల ప్రతినిధి వర్గం రాష్ట్రపతిని కలుసుకొని తమ అభిప్రాయాలను తెలిపే విజ్ఞాపన పత్రాలను సమర్పించాయి.

తదనంతరం లోక్‌సభలో జనతాదళ్ పక్ష నాయకుడు శ్రీ మధు దండావతే విశేకరులతో మాట్లాడుతూ ప్రజల తీర్పునకు విరుద్ధంగా చంద్రశేఖర్ ప్రభుత్వ ఏర్పాటునకు గత నవంబర్‌లో అనుమతించటంతో రాజకీయాలు కలుషితమయ్యాయని అన్నారు. గత నాలుగు నెలల కాలంలో చంద్రశేఖర్‌పై కాంగ్రెస్(ఐ) వత్తిడి తీసుకువచ్చి అన్ని చెడ్డపనులను చేయించిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు మెమోరాండం సమర్పించాయి.

ప్రతిపక్ష నాయకులు శ్రీ యల్.కె. అద్వానీ మాట్లాడుతూ ఎన్నికలు జరిపించాలని రాజీనామాను సమర్పించే సమయంలో చంద్రశేఖర్ ప్రభుత్వం చేసిన సిఫార్సును రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. జనతాదళ్ (యస్) మంత్రివర్గానికి కాంగ్రెస్(ఐ) తోడ్పాటును ఉపసంహరించుకోనందున లోక్‌సభలో ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నట్లేనని, అందువల్ల లోక్‌సభ రద్దుకు సిఫార్సు చేసే అధికారం ప్రధానికి వుంటుందని శ్రీ అద్వానీ అన్నారు.

రాష్ట్రపతిని కలుసుకున్న ప్రతిపక్ష నాయకులలో శ్రీయుతులు వాజ్‌పాయ్, జె.పి.మాదుర్, సికిందర్ భక్త్ (అందరూ బి.జె.పి.), యం.యస్. గురుపాదస్వామి, రామ్‌విలాస్ పాస్వాన్, మధుదండావతే (జనతాదళ్), సోమనాథ్ ఛటర్జీ (సి.పి.ఎం.), ఇంద్రజిత్ గుప్తా (సి.పి.ఐ), కె.పి. ఉన్నికృష్ణన్ (కాంగ్రెస్-ఎస్), దినేష్ గోస్వామి (ఎ.జి.పి.), త్రిదిబ్ చౌదరి (ఆర్.యస్.పి.), చిత్తబాసు (ఫార్వర్డ్ బ్లాక్), పి. ఉపేంద్ర (తెలుగుదేశం) తదితరులు ఉన్నారు.

స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల స్థితిలో వున్నారా అని తెలుసుకునేందుకు వివిధ రాజకీయ పక్షాలను అహ్వానించే ప్రయోగాలు చేయవద్దని రాష్ట్రపతికి ప్రతిపక్ష నాయకులు స్పష్టంగా చెప్పారని శ్రీ అద్వానీ అన్నారు. ఈ రకమైన కూడికలు, తీసివేతలు, కలయికలు పొందికలను నివారించాలని అన్నారు. ఒక అధ్యాయం ముగిసింది. బేరసారాలు, ఫిరాయింపుల నిరోధానికి ఎన్నికలు జరిపించటమే పరిష్కార మార్గమని శ్రీ అద్వానీ అన్నారు.

తమిళనాడు, అస్సాం ఎన్నికలు ఆలస్యం అయ్యే అవకాశాలు

న్యూఢిల్లీ, మార్చి 7: : లోక్‌సభకు తాజాగా ఎన్నికలు జరపాలని కాంగ్రెస్(ఐ) మినహా మిగిలిన ప్రధాన రాజకీయ పార్టీలు చేస్తున్న డిమాండ్‌ను రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆమోదిస్తే అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల శాసనసభలకు జరగవలసిన ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందని అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

మే నెలలో రంజాన్ పండుగ అనంతరం తమిళనాడు శాసనసభకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ టి.ఎన్.శేషన్ ఇటీవల రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో ఎన్నికలు నిర్వహించే విషయం గురించి చర్చించారు.

చంద్రశేఖర్ ప్రభుత్వం సిఫార్సు చేసినట్లుగా రాష్ట్రపతి 9వ లోక్‌సభను రద్దుచేసి ఎన్నికలకు ఆదేశాలిస్తే లోక్‌సభ ఎన్నికలతోపాటే పై రాష్ట్రాల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నాయి.

కేరళ మినహా మిగిలిన రాష్ట్రాలలో ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమం పూర్తయింది. కేరళలో ఇటీవల జిల్లా మండలులకు ఎన్నికలు జరగడంతో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆలస్యంగా ప్రారంభించారు. ఏప్రిల్ మాసాంతానికి ఈ కార్యక్రమం పూర్తి కాగలదని భావిస్తున్నారు.

1991 జనవరి 1వ తేదికి అర్హులైన వారందరినీ ఓటర్ల జాబితాలో చేర్చారు. దేశంలో ఓటర్ల సంఖ్య ఏడాదిలో 2కోట్లు పెరిగింది. ప్రస్తుత ఓటర్ల జాబితా ప్రాతిపదికగా 31రోజుల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించేందుకు చట్టరీత్యా అవకాశం వుంది. వివిధ రాజకీయ పక్షాలు చేస్తున్న డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని రాష్ట్రపతి ఏమి నిర్ణయం తీసుకుంటారోనని దేశ ప్రజలు యావత్తు ఎదురుచూస్తున్నారు. రాజ్యాంగ నిపుణులు ఎటువంటి ఊహాగానాలు చేసేందుకు వెనుకాడుతున్నారు.

కవల పిల్లలను హతమార్చిన మాతృమూర్తి

గుంటూరు, మార్చి 7(నవవార్త) : నవ్యసమాజం సిగ్గుతో తలవంచుకునే స్థితిలో అన్నెం, పున్నెం ఎరుగని ఇరువురు మగ పసికందులను తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకునేందుకు బుధవారం నాడు దారుణంగా చంపిన ఓ గుర్తుతెలియని తల్లి ఉదంతం తెలిసింది. ప్రసవించిన వెంటనే ఆ తల్లి ఈ ఘాతుకానికి పూనుకున్నట్లుగా కనబడుతోంది.

స్థానిక క్రొత్త ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన గల ఎర్రచెరువు వద్దగల మురుగు కాల్వలో ఇద్దరు కవల పిల్లలను గ్లూకోజ్ సీసాల అట్టపెట్టెలో పార్సిల్ చేసి మురుగు వంతెన క్రింద పడివుండగా ఆ ప్రదేశంలో నిత్యం తిరిగే పందులు, కుక్కలు వాసనను పసిగట్టి బుధవారం ఉదయం అట్టపెట్టెను చెల్లాచెదురు చేయగా ఇద్దరు మగపిల్లలు చనిపోయి వున్నారని ప్రత్యక్ష సాక్షులు 'ఆంధ్ర పత్రిక'కు తెలిపారు.

పిల్లల పొట్టలకు కట్లు కట్టివున్నాయని, పందులు తినేందుకు సిద్ధమవుతున్న సమయంలో రోడ్డుపైన ప్రయాణించే ఇరువు పౌరుగువారు ఈ దృశ్యాన్ని చూసి ఇరువురి పసిబాలుర శవాలను కాలువగట్టు ప్రక్కనగల ఊక బూడిదలో పాతిపెట్టారు. ఈ సంఘటనను వందల సంఖ్యలో జనం చూసిపోతున్నా సేటి సాయంత్రం వరకు ఒక్క పోలీసు కూడా సంఘటన ప్రదేశానికి రాకపోవటం విశేషమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రోడ్డు ప్రమాదం

స్థానిక ఆటోనగర్ బైపాస్ వద్ద బుధవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి వంతెనకు ఢీకొనడంతో ఒకరు స్వల్ప గాయాలకు లోనయ్యారు. అతన్ని చికిత్సకై ఆసుపత్రికి తరలించారు.

బాలిక మృతి

గుంటూరు నుమీపంలోని పొడవరం వద్ద జరిగిన లారీ ప్రమాదంలో 10 ఏళ్ల బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. పొడవరం గ్రామానికి చెందిన కుమారి వి. శాంతకుమారి జాతీయ రహదారి దాటుతున్న సమయంలో గుంటూరు నుండి చిలకలూరిపేట వెడుతున్న లారీ ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది.

మైనారిటీప్రభుత్వాలు ఇకవద్దు: ఎన్టీఆర్

వరంగల్, మార్చి 7: దేశరాజధానిలో వెలకొన్న రాజకీయ పరిణామాల దృష్ట్యా లోక్‌సభకు సత్వరం ఎన్నికలు నిర్వహించాలని నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు డిమాండ్ చేసారు.

వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తాజాగా ఎన్నికలను నిర్వహించడంవల్లే ప్రస్తుత సంక్షోభం పరిష్కారం కాగలదని, అంతే కాక కేంద్రంలో సుస్థిరత ఏర్పడగలదని అన్నారు.

మైనారిటీ ప్రభుత్వాలకు ప్రోత్సాహం ఇవ్వకుండా ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఎన్నికలకు ఆదేశాలు ఇవ్వాలని శ్రీ రామారావు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు విజ్ఞప్తి చేసారు.

దేశంలో ప్రస్తుత పరిస్థితులకు కాంగ్రెస్ (ఐ), దాని అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీలదే బాధ్యత అని శ్రీ రామారావు ఆరోపించారు. మైనారిటీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ (ఐ) ఉచితానుచితాలను మరచి ప్రవర్తించిందని, శ్రీ చంద్రశేఖర్‌ను తన కీలు బొమ్మగా మలచిందని ఆయన విమర్శించారు.

చంద్ర రాజీనామాతో అన్నిపక్షాలలో సందిగ్ధం

గుంటూరు, మార్చి 6 (నవవార్త) : భారత ప్రధానిగా చంద్రశేఖర్ రాజీనామా చేయడంతో రాజకీయపక్షాలలో సందిగ్ధ అవస్థ చోటుచేసుకున్నది. ముందేం జరుగనున్నదోనన్న ఆలోచనలో పడ్డారు.

ఏది ఏమైనా గుంటూరుజిల్లా కేంద్రంలోనున్న తె.దే., కాంగ్రెస్, యితర పక్షాల నాయకులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. అప్పుడే ఎన్నికల వాతావరణం చోటుచేసుకున్నది. చంద్రశేఖర్ రాజీనామాతో తె.దే., జనతాదళ్ నాయకులు సంతోషాన్ని ప

ప్రాణాలకే ముప్పు తెచ్చిన సరదాఅల్లరి

ఆటకాయితనం కొన్నికొన్ని పర్యాయాలు ప్రాణానికే ముప్పు తెచ్చిపెడుతుంది. సరదాసరదాగా చేసే కొంటెచేష్టలుకూడా విపరీత పరిణామాలను సృష్టిస్తాయి. తమిళనాడులోని రామనాథపురంలో గురువారంనాడు ఒక సంఘటన జరిగింది. రామనాథపురంలో యిప్పటికీ ఒక సంస్థానం వుంది. ఆ సంస్థానానికి చెందిన ఒక ఏనుగు రోజూ డుంబిబయటకువచ్చి కొంతసేపు చెరువులో ఈదులాడి నెమ్మదిగా సంస్థానానికి చేరుకుంటుంది. మావటివాడు వెంబడి వుండి దానిని జాగ్రత్తగా కాపాడుతుంటాడు.

గ్రామంలోని ఒక పన్నెండేళ్ళ బాలుడు ఏనుగు నడుస్తుండగా దాని వెనుకబడి తన ఈడు కుర్రవాళ్ళను ప్రోగుచేసి అల్లరిచేయడం ప్రారంభించాడు. చిన్నచిన్న గులకరాళ్ళు విసరడం, దానిని ఎగతాళి మాటలు మాట్లాడటం చేస్తూ కాలక్షేపం చేస్తున్నాడు. మావటి ఒకటి రెండుసార్లు వారించి, ఏనుగు కళ్లు నిర్లిప్తతగా పూరుకుంటున్నారు. దీనితో ఈ కుర్రవాడు - పేరు గణేశన్ మరింతగా రెచ్చిపోయాడు. ఇలా కొద్దికాలం జరిగింది.

గురువారంనాడు ఏనుగు యథాప్రకారంగా సంస్థానానికి తిరిగివెళ్తుండగా గణేశన్ కూడా యథాప్రకారంగా దానివెంబడివెడి అల్లరిచేయడం ప్రారంభించాడు. అంతే - ఎంతోకాలంనుండి ఓర్పువహించిందేమో - ఆ ఏనుగు కోపంతో శివాలెత్తింది, రోషం పెల్లుబికింది. ఒక్కసారిగా వెక్కకు తిరిగి గణేశన్‌ను తన తొండంతో చుట్టివేసింది. ఒక్కసారిగా అక్కడి వాతావరణం భయానకంగా మారిపోయింది. మావటివాడు వెంటనే స్పృహలోకివచ్చి ఏనుగు అదాచకానికి అడ్డువడబోయాడు. అట్టే లాభంలేకపోయింది. తనవశం నుంచి ఏనుగు తప్పుకున్నట్లు అర్థంచేసుకున్నాడు. బిగ్గరగా కేకలువేయడం మొదలుపెట్టి అంకుశంతో దానితలమాద మోదడం ప్రారంభించాడు. అయినా ప్రయోజనం కన్పడలేదు.

అదే సమయంలో ఆ రోడ్డునే వెళుతున్న స్థానిక న్యాయవాది రాజా హాన్సేవ్‌గారు పరిస్థితి గమనించి సమయస్ఫూర్తితో తటాలున ఏనుగు తొండంతో బంధింపబడియున్న బాలుడిని లాగివేయడానికి తన శక్తినంతా వుపయోగించారు. బాలుడు అల్లంతదూరంలో పడ్డాడు. ఏవో కొద్ది గాయాలు మినహాయించి చావుదెబ్బలు తగలలేదు. చాలాకాలంనుండి ఓపికపట్టిన ఏనుగుకు కోపంవచ్చిన ఫలితంగా ఆ బాలుడికి చావుతప్పి కన్ను లొట్టబోయినట్టు శాస్తి జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన నీతివాక్యం వేరే చెప్పేదేముంది?

రెండవ ప్రపంచయుద్ధం నీలినీడలు

ప్రపంచయుద్ధం జరిగింది - అంటే దాని నీలినీడలు కొన్ని దశాబ్దాలు, శతాబ్దాలవరకు మానవాళిని వెంటాడుతూనే వుంటాయి. చరిత్ర పాఠాలలోకి ప్రవేశించడంతోనే అవి వంత్తప్తిపడవు. తన భౌతిక గుర్తులతో అప్పుడప్పుడు తమను తాము ప్రజలకు జ్ఞప్తిచేస్తుంటాయి. యుద్ధాలు మానవాళికి ఎంత వినాశకరమో తిరిగితిరిగి జ్ఞాపకంచేస్తుంటాయి. అయితే మానవజాతి వివేక, విచక్షణలతో తన మనుగడను పరిరక్షించుకోగలుగుతుందో లేదో - అది వేరే విషయం!

మొన్న మంగళవారంనాడు శ్రీలంకలో ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానికి సంబంధించిన 100 - పికంగా వంద బాంబులు బయటపడి మరీ వెక్కిరించాయి. జోహోర్ బహారు రాష్ట్రంలో కౌలాలంపూర్‌వద్ద ఈ బాంబులు నైటపడినాయి.

ఒక భారీ నిర్మాణసంస్థ తాలూకు కార్మికులు పనిచేస్తుండగా 60 బాంబులు త్రవ్వకాలలో నుంచి బైటపడినాయి. ఈ వార్త చెవినపడగానే పోలీసులు హుటాహుటిన బయలుదేరి ఆ ప్రదేశానికి వెళ్ళి తమ పరిశోధనలు ప్రారంభించారు. అంతే - మరో 40 బాంబులు - మేమూ వున్నామంటూ దర్శనమిచ్చాయి. ఇవన్నీ రెండవ ప్రపంచ మహాసంగ్రామానికి చెందినవని రూఢి అయినాయి.

మహాత్మాగాంధీ పేరు పెట్టుకోవాలని ఆరాటం

జోహాన్స్‌బర్గ్, మార్చి 7 : దుర్బాన్‌కు చెందిన 33 సంవత్సరాల వ్యక్తి తన పేరును "మహాత్ముని"గా మార్చుకునేందుకు తహతహపడుతున్నాడు. తన పేరు మార్పు అధికారంగా జరగాలని కోరుతూ, ఆయన ప్రిటోరియా ప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. జీవ అర్నాగిరి అనే పేరుగల ఈయన దుర్బాన్‌లోని ఫోనిక్స్‌కు చెందినవారు.

దేశంలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితుల దృష్ట్యా శాంతికోసం తన వంతు కృషిలో భాగమే ఈ పేరు మార్పు అని ఆయన అన్నారు. తన పేరును మహాత్మగాంధిగా మార్చుకోవడానికి గత ఏడాది క్రితమే యత్నాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మహాత్ముడు తనకు దూరపు బంధువుగా ఆయన పేర్కొంటున్నాడు.

"నేను గాంధీమహాత్ముని అనుయాయుడినని ఎల్లప్పుడూ అనుకొంటూ వుంటాను, నా ముగ్గురు కుమార్తెలైన సరహ్, డినైవ్, క్రిస్టల్‌లు కూడా ఈ మహాత్ముని పేరును తమ పేర్లతో జత చేసుకుంటారు" అని ఆయన అన్నారు.

హోంమంత్రిత్వ శాఖ నుండి అనుమతి రాగానే తన జీవిత చరిత్ర గురించి రాసుకొన్న పుస్తకంలో, మహాత్మాగాంధీ అర్నాగిరి అని మాత్రమే వుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

తన కుమార్తెలకు సంబంధించిన ధృవపత్రాలలో కూడా వారి ఇంటిపేరు, వారి పేరు మధ్య 'మహాత్మ' పేరు చేరుతుందని ఆయన అన్నారు.

కుక్క మొఱుగులకు లెక్కేమిటి?

బాగ్దాద్, మార్చి 7 : తన తండ్రిని పదవీచ్యుతుని గావించాలని పోరాడుతున్న తిరుగుబాటుదారులనే దక్షిణ ఇరాక్‌లో తాము హతమార్చబడినట్లు వచ్చిన వార్తలను ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దాం హుస్సేన్ కుమారుడు శ్రీ ఉదయ్ "కుక్కల మొఱుగులు" అని తీవ్రంగా ఖండించారు.

ఇరాక్‌లో రెండు పెద్ద నగరం

తననుచంపారన్నవార్తలపై సద్దాం కుమారుని ఆగ్రహం

బస్రాలో తాను చంపివేయబడినట్లు కాకుల కూతలు, కుక్కల మొఱుగులు అని శ్రీ ఉదయ్ కొత్త పత్రిక అల్-బాల్‌లో తన సంతకంతో రాసిన సంపాదకీయంలో ప్రాస్తూ నిశితంగా విమర్శించారు. ఈపత్రిక ప్రథమ సంచిక బుధవారమే వెలువడింది. ఆ పత్రిక బోర్డు ఛైర్మన్‌గా వున్న శ్రీ ఉదయ్ దక్షిణ ఇరాక్‌లో అశాంతి గుఱించి నిర్లిప్తంగా ఏమీ తన సంపాదకీయంలో పేర్కొనలేదు. ఆ పత్రికకు సద్దాం అధికార పార్టీ పేరు పెట్టారు.

అమెరికాపైనా, సంకీర్ణ దళాలకు వ్యతిరేకంగా తాను యుద్ధాలన్నిటికీ మాతృ యుద్ధం అయిన సంగ్రామంలో పాల్గొన్నట్లు శ్రీ ఉదయ్ సంపాదకీయంలో పేర్కొన్నారు.

సద్దాం కుటుంబం అంతా ఇరాక్

హర్యానా ప్రభుత్వం రద్దుకై సుధీర్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 7 : శ్రీ రాజీవ్‌గాంధిఇంటిపై నిఘా వుంచినందుకు హర్యానా ప్రభుత్వాన్ని రద్దు చేయాలని యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు, శాసనసభ్యులు శ్రీ పి. సుధీర్ కుమార్ డిమాండ్ చేసారు.

ఈ నిఘా వెనుక ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ హస్తం కూడా వుందని నేడు విలేకర్లతో మాట్లాడుతూ ఆయన అన్నారు. కాంగ్రెస్ (ఐ) మద్దతుతో ప్రభుత్వాన్ని నడుపుతున్న మైనారిటీ పార్టీ తమ పార్టీ అధ్యక్షుడు ఇంటిపై నిఘా పెట్టడం శోచనీయమని ఆయన అన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తా!

హైదరాబాద్, మార్చి 7 : పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించగలనని కార్మిక, ఉపాధికల్పనా శాఖల మంత్రి శ్రీ పి. జనార్దనరెడ్డి బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి నాయకులకు హామీ యిచ్చారు.

మూడు రోజులుగా చేస్తున్న నిరవధిక నిరాహారదీక్షను విరమించేందుకు మంత్రి వారిని అంగీకరింపచేశారు. ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. నిరాహారదీక్ష ప్రారంభించక మునుపు విద్యార్థులు తనను సంప్రదించి వుంటే బాగుండేదని, అప్పుడు పరిస్థితి ఇంతదూరం వచ్చేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తాను కూడా గతంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినైనందున విద్యార్థుల సమస్యలు తనకు బాగుగా తెలుసునన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి త్వరలో వివిధ శాఖాధిపతుల సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి సంఘం నాయకుడు శ్రీ పి. దేవేందర్ మంత్రికి విద్యార్థుల తరపున ఒక వినతిపత్రం సమర్పించారు. శ్రీ చంద్రశేఖర్ (ఉపాధ్యక్షుడు), సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీ సురేందర్ యాదవ్ తదితరులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

కార్మికమంత్రిహామీ

నిఘావిభాగాన్ని పటిష్ఠపరచాలి

హైదరాబాద్, మార్చి 7 : సాంఘిక సంక్షేమం, నీటిపారుదల, రోడ్లు- భవనాలు, వ్యవసాయం మొదలైన రంగాలలో నిఘా విభాగం, అదుపు యంత్రాంగాలను మరింత పటిష్టం చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఈ మేరకు ఒక అధికార ప్రకటన వెలువడింది.ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. సత్వర ఫలితాలు సాధించేందుకుగాను వివిధ శాఖల పనితీరును నిరంతరం మదింపు చేయాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావు, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సంతానం, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ కె. మాధవరావులతోపాటుగా ఇతర ప్రభుత్వ కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరైనారు.

తమ ప్రభుత్వ విధానాల అమలుకు వివిధ ప్రభుత్వ కార్యదర్శులు సహకారం అందిస్తున్నందుకుగాను ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను వివిధ జిల్లాలలో పర్యటించినప్పుడు చేసిన ప్రకటనలకు తదుపరి చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావటానికి ముందే ప్రజా ప్రతినిధులు చేసిన అన్ని అభ్యర్థనలను పరిశీలించవలసిందిగా కార్యదర్శులను శ్రీ జనార్దనరెడ్డి కోరారు.

వ్యవసాయ రంగం పథకాలు రైతులకు దిగుబడిని పెంచేవిగా వుండాలనీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, నోట్సు పుస్తకాలను సకాలంలో పంపిణీ చేసే విషయమై విద్యారంగం శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ విధమైన జాగును తాను సహించలేననీ, సమాజంలోని ఏ వర్గం నుండి ఫిర్యాదులు వచ్చేందుకు ఆస్కారమివ్వకూడదని ఆయన స్పష్టం చేశారు. పనివాళ్లయం, జిల్లా స్థాయిల్లో గల ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం ఆ ఫిర్యాదులను దిగువ స్థాయిలోనే పరిష్కరించాలనీ, ఆ ఫిర్యాదులు ఉన్నత స్థాయికి అందేందుకు అనుమతించరాదనీ ముఖ్యమంత్రి కోరారు.

మెట్టపంటలకు నీరు

హైదరాబాద్, మార్చి 7 : నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోగల ఆయకట్టు ప్రాంతంలో 1990-91 సంవత్సరానికిగాను రెండవ మెట్ట పంటకు నీరు విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఒక అధికార ప్రకటన వెలువడింది.

కేరళపై గల్ఫ్ యుద్ధ ప్రభావం

తిరువనంతపురం, మార్చి 7: గల్ఫ్‌యుద్ధ సమయంలో ఆ ప్రాంతం నుండి 95 వేలమంది మళయాళీయులు కాపాడం కేరళ రాష్ట్ర ఆర్థికస్థితిపై నేరుగాగాని, ప్రత్యక్షంగాగాని ప్రభావం

మాపినట్లు ఆ రాష్ట్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ టి. కె. హమ్జా రాష్ట్ర విధానసభకు తెలియజేశారు.

గల్ఫ్ ప్రాంతంనుండి వీరిని యిక్కడకు చేరవేసేందుకు రాష్ట్రప్రభుత్వం పైరు. 210 కోట్ల మేరకు భారంపడిందని ఆయన సి.పి.ఎం. సభ్యుడు శ్రీ కె. పి.

మామూ మాస్టర్‌కు యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. అంతేకాకుండా కువైట్, ఇరాక్‌లకు ఎగుమతులు పడిపోవటంతో రాష్ట్రం రు. 15కోట్ల లోటులో కూరుకుపోయిందని ఆయన వివరించారు.

దినఫలం

శుక్రవారం

8-3-1991

గంటల పంచాంగము

శ్రీ ప్రమోదనామ సం.ఫాల్గుణ మాసం, బ. అష్టమి : శుక్రవారం

1991వ సంవత్సరము, మార్చి 8, శుక్రవారం, శుక్ర: బ. అష్టమి: తె. 5-20, జ్యేష్ఠ : తె.5-0, వర్జ్యం. ప: 8-17 మొదలు 10-05 వరకు.

1991వ సంవత్సరము, మార్చి 9, శనివారం, శని: బ. నవమి: పూర్తి, మూల : పూర్తి, వర్జ్యం. ప: 2-01 మొదలు 3-49 వరకు. తె. వర్జ్యం: 6-16 మొదలు.

మేషం : పత్రికారంగాన ప్రగతి లాభప్రదాయకం, ఆదాయవృద్ధి, సుఖశాంతులు, పంపిణీదారులకు పాత్రికేయులకు మేలు.

వృషభం : విద్యావ్యాసాంగాన మేలున్నది. సభా మర్యాదయున్నది. ఆదాయలోపం రాదు. స్థితియందు పెంపు, నూతనాంశాలు గ్రహిస్తారు.

మిథునం : నూతన వ్యక్తుల పరిచయమున్నది. ఆదాయమున్నది. అప్పులుంటే వసూలవుతాయి. సాహితీరంగాన అనుకూలత యున్నది, గ్రహించాలి.

కర్కాటకం : కళలందు ప్రావీణ్యమున్న వారికి అనుకూలం, వ్యవహార విజయం, ధనలోపం లేకపోవటం, యిత్యాదులు.

సింహం : కళాసాహితీరంగానుకూలత. అప్పులు వసూలు, ఆదాయవృద్ధి, మిత్రానుకూలత, ధనలోపం లేకపోవటం, యిత్యాదులుంటాయి.

కన్య : సభా మర్యాద, ఆదాయవృద్ధి, కళా రంగాభివృద్ధి, కార్యసిద్ధి, నూతన వ్యాపారానుకూలత, గ్రహించాలి.

తుల : రాజకీయవాదులకు అనుకూలం. సభలో మీకు పెద్ద పీట అమరుతుంది. విద్యావేత్తల సహాయమున్నది. స్థితియందు పెంపు.

వృశ్చికం: నూతన మిత్రులు చేరమన్నారు. ధనలోపం లేదు. కథలందు, రచనలందు ప్రావీణ్యతగల వారికి మేలు. స్థితియందు పెంపు గలదు. వస్తువాహన సేకరణ యున్నది.

ధనుస్సు : ఆదాయమున్నది. ఇష్ట బంధువులు చేరుతారు. స్థితియందు పెంపు. విద్యావేత్తల సహాయమున్నది. గ్రహించండి.

మకరం : రాజకీయాలందు అనుకూలం. స్థితియందు పెంపు, నూతన మిత్ర సమాగమం. రాజకీయాలందు మీ మాటకు గౌరవం.

కుంభం : సుఖశాంతులుంటాయి. శ్రీ మూలకానందం. అపూర్వ వస్తు సేకరణకు ఆస్కారం. విద్యా వేత్తల సహాయం, స్థితియందు పెంపు.

మీనం : విద్యావేత్తల సహాయం. కృషిలోపం లేకుంటే అన్ని విధాలా మేలు. ధనలోపం లేదు. కార్యసిద్ధి, ఆదాయమున్నది, గ్రహించాలి.

- విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

30% వరకు తగ్గింపు!

మైసూర్ సిల్క్, కళాక్షేత్ర వెంకటగిరి అన్నిరకాల చీరలు మరియు సల్వార్‌సూట్స్‌పై.

అంకుర్ సారీస్

ఫ్యాన్సీసారీస్ (ఎసి) షోరూమ్

మేడపైన, జె.డి.హాస్పిటల్ రోడ్, బీసెంట్ రోడ్‌క్రాస్. విజయవాడ-2

ఆకాశవాణి

8-3-91

శుక్రవారం

ఉదయం:

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
7-15: వేదన-నివేదన
8-30: వి. వరప్రసాదిగాత్రం
9-00: సమాచారవేదిక
11-40: ఉన్నత పాఠశాల విద్యార్థులకు

మధ్యాహ్నం:

12-05: నాదస్వరం
12-40: కార్మికుల కార్యక్రమం
1-30: తరుణీమండలి

సాయంత్రం:

5-30: యువవాణి
6-26: పల్లెసీమలు
7-15: పంటసీమలు
7-45: కాంతిరేఖలు
8-00: లలితసంగీతం

శుక్రవారం 8-3-91

ఉదయం:

7-00: ఉదయం ప్రసారాలు
9-00: టెలిస్కూల్

మధ్యాహ్నం:

1-00: యు.జి.సి.కార్యక్రమం
2-00: హిందీవార్తలు
3-00: ఇంగ్లీషు వార్తలు
4-00: యు.జి.సి.కార్యక్రమం

సాయంత్రం:

5-30: భక్తి సంగీతం
6-00: క్రీడారంగం
6-30: ఉద్యోగవార్తలు
6-45: వ్యవసాయదారుల కార్యక్రమం
7-00: ప్రాయోజిత కార్యక్రమం
7-30: వార్తలు
7-45: చిత్రంవారి
8-40: సమాచార్
9-00: ఇకాయి దకోయి సింకార్
9-30: ఇంగ్లీషు వార్తలు
9-50: పంసద్ సమాచార్
11-00: వరల్డ్ దిస్ వీక్
11-30: పార్లమెంటు వార్తలు
11-40: అర్ధరాత్రి చలనచిత్రం

జరుపుకోండి ఉత్సాహంగా రిటైర్‌మెంటును!

ఎల్ ఐసి వారి జీవన్ అక్షయ్

రిటైర్‌మెంట్ సమయంలో మీ పొదుపు మొత్తాలన్నింటినీ మీ జీవితకాలమంతా నెలసరి ఆదాయంగా మార్చుతుంది

జీవన్ అక్షయ్ అనేది ఒక అద్వితీయమైన నాలంబరీ పెన్షన్ పథకమై, 50 మరి అంతకు మించిన వయస్సుగల వారెవరికైనా ఇది వర్తిస్తుంది. ఇదెలాగంటే, జీవితంలో సంపాదించిన మొత్తం రిటైర్డ్ అయిన తర్వాత జీవితాంతం తనకు సహాయపడేలా చేస్తుంది. రిటైర్‌మెంట్ తర్వాత పొందే లాభాలైన ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ మొదలగునవి జీవన్ అక్షయ్‌లో పెట్టుబడి పెడ్తే అవి ఇతర ఖర్చు వొత్తిడులనుండి తప్పించి, నెలసరి ఆదాయం అందించేలా తోడ్పడుతుంది.

జీవన్ అక్షయ్‌వల్ల పొందే లాభాలనొకసారి చూడండి:

- మీ పెట్టుబడిపై ప్రతి సంవత్సరం పొందే 12.7% మ మీ జీవితాంతం, నెలకొకటి చొప్పున సంవత్సరం అంతటికీ ముందుగనే తరువాతి తేదీ వేసిన (పోస్ట్ డేటెడ్) 12 చెక్కులు మీకు పంపబడతాయి.
- ఒక సంవత్సరానికి చెల్లించబడిన రూ. 40,000/- ప్రీమియం, మీరు పన్ను చెల్లించవలసిన ఆదాయంలో, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 CCA క్రింద 100% పూర్తి మినహాయింపు అభిస్తుంది.
- పాలసీదారుడు మరణించిన తదుపరి అసలు సొమ్ముతోపాటు బోనస్ అదనంగా తన చట్టబద్ధమైన వారసునికి చెల్లించబడుతుంది.
- మీ పెట్టుబడి ప్రారంభించిన ఏడు సంవత్సరాల తర్వాత అసలు సొమ్ములో 30% కావాలంటే తిరిగి తీసుకొనే సౌలభ్యం కూడా కలదు. (మీ నెలసరి ఆదాయంలో స్వల్ప తేడా వుంటుంది)

ఎలాంటి సమస్యలు మరియు సందేహాలకైనా దయచేసి మీకు సమీపాన వున్న ఎల్ ఐ సి సెంటర్ లేదా బ్రాంచ్ ఆఫీసులో సంప్రదించండి. వివరాలతో ఏజెంట్ కలుస్తాడు.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

CLARION-CLUC-12.TEL

శ్రీరస్తు-శ్రీ త్రిపురసుందరీ పరశివాధ్యానమః

ఆంధ్రపత్రిక

త్వరలో వెలువడుతుంది!

శ్రీప్రజాపతినామ సంవత్సర పూర్ణశాస్త్రీయ పంచాంగమ్

పుష్కరానుబంధంలో స్నాన సంకల్పము, పుష్కరపూజ, గోదావరి పూజ బృహస్పతి పూజ, తీర్థవిధానము వ్రాయబడినది.

పుష్కర నిర్ణయం అనేక సిద్ధాంతముల నుండి పుష్కరము ఎట్లు వచ్చినది నిరూపించబడినది.

గోచారము: స్థితి గోచారము, వేదగోచారము, సంవత్సర సమిష్టి ఫలము, మాసవారీ ఫలములతో పక్షఫలములతో నిండియున్నది.

దైవజ్ఞ చింతామణి: శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి

భాషాప్రవీణ: శ్రీ సుబ్రమణ్యశాస్త్రి సిద్ధాంతి

సోదరులచే గుణించబడినది.

విడిప్రతి వెల:రు.10-00

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధినగర్ - విజయవాడ-3 ★ దోమల్‌గుడా, హైదరాబాద్-29

Printed and Published for Nageswararao Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520 003, Editor, G. Sreerama Murthy, (Vijayawada), Phones: Business: 61247, 61248; Editorial : 75667.